ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

పశ్చిమగోదావరి

16


గురువారం 17 ఆగస్టు 2017



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నిట్ ఇన్‌చార్జ్ డైరెక్టర్ జీఆర్‌సీ రెడ్డి - 8లో

నిధుల కోసం ప్రధానిని కలుస్తా


- పర్మినెంట్ క్యాంపస్‌లోనే నిట్ మొదటి బ్యాచ్‌కు సర్టిఫికెట్లు : మంత్రి మాణిక్యాలరావు వెల్లడి
- గూడెం నిట్‌కు దేశంలోనే మంచి స్థానం : ఇన్‌చార్జి డైరెక్టర్ జీఆర్‌సీ రెడ్డి
- విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.. రేపటి నుంచి తరగతులు ప్రారంభం




బుస్ బుసలు

'ఇంతకు ముందు అడపాదడపా పాము కాటుకు గురైనా ప్రాణాపాయం ఉండేది కాదు. ఈ మధ్యన ఎందుకనో విషపూరిత సర్పజాతి ఈ ప్రాంతానికి వచ్చినట్టు కనిపిస్తోంది. పొలం నుంచి ఆసుపత్రికి తీసుకువెళ్లేలోపే ప్రాణాలు దక్కడం లేదు. దీనికితోడు వైద్యం చేయించుకున్నా నెల రోజుల వరకు గ్యారెంటీ ఉండడం లేదు. అసలేం జరుగుతుందో తెలియడం లేదు..'

- ఇదీ ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర్లు అనుమానం.



పల్లెలు.. పట్టణాలు అనే తేడా లేదు. ఇప్పుడు ఎక్కడబడితే అక్కడ పాములు బుసకొడుతూ జనాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఎక్కడ పాము కనిపించినా.. జనం కొట్టి చంపేస్తున్నారు. విష పూరితం కాకున్నా వదిలి పెట్టడం లేదు. ఇది ఆందోళన కలిగించే అంశం.



- విజృంభిస్తున్న విషపూరిత పాములు
- మూడు నెలల్లోనే 17 మంది మృతి
- మరికొందరికి కొనసాగుతున్న చికిత్స
- అటవీ ప్రాంతం తగ్గి ఊళ్లలోకి వస్తున్న సర్పజాతి
- బుట్టాయిగూడెంలో మళ్లీ కనిపించిన గిరినాగు
- జనం దెబ్బకు హరిస్తున్న కొండ చిలువలు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి):

- పోలవరం దిశగా ఉన్న అటవీ ప్రాంతం పలుచబడడంతో ఒక్కసారిగా పాములు జనవాసాల దారిపట్టాయా ?
- ఇప్పుడు ఎక్కడ చూసినా ఏజెన్సీ దగ్గర నుంచి దిగువ వరకు పంట పొలాల్లో నిత్యం బుసబుసలు వినపడడానికి కారణం ఇదేనా ?
- పాము కాట్లు పెరగడానికి మరేదైనా కారణమా..? అసలేం జరుగుతోంది.

ఇంతకు ముందెన్నడూ లేని విధంగా పాము కాటుకు మూడు నెలల్లో 17 మంది నేలకొరిగారు. మరో ఏడుగురు చికిత్స పొందుతున్నారు. తెల్లవారుజామున లేచి పొలంబాట పట్టే రైతులు ఇప్పుడు ప్రాణాలు అరచేత పట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారు. వేకువజాము వ్యవసాయం వదిలేసి మధ్యాహ్నం వేళ చేలల్లోకి వెళ్లినా పాములు వెన్నాడుతూనే ఉన్నాయి. రాను రాను పాము కాటుకు గురైన వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. ప్రకృతి సమతౌల్యానికి పాములు ఒక కారణం. కాని పామును చూస్తే అందరికీ భయమే. కాని ఇప్పుడు అన్ని ప్రాంతాల్లోనూ కలియ తిరుగుతున్న పాములను చూస్తేనే హడలిపోతున్నారు. ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న బెంగతో

- మిగతా 15లో..

ఒక్కరోజే.. ఇద్దరు బలి

- పొలంలో పనిచేస్తుండగా.. పొడ పాము కాటు వేయడంతో జీలుగుమిల్లికి చెందిన కౌలు రైతు కాకర్ల సోమరాజు(60) అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు.
- కొయ్యలగూడెం మండలం అచ్యుతాపురం చింతలచెరువులో మత్స్యకారుడు దళారి సత్యనారాయణ చేపలు పడుతుండగా.. పాము కాటుకు గురై మృతి చెందాడు.



నల్లజర్ల మండలం చీపురుగూడెంలో నాలుగు కేజీల బరువున్న అరుదైన రెండు తల పాము కనిపించింది.

ఎలుకను పట్టేద్దాం

- పంపిణీకి బ్రొమోడయోలిన్ మందు సిద్ధం
- రేపు ఎలుకల బొరియలు మూసివేత..
- 19న మందు పెట్టేందుకు ప్రణాళిక
- 33 మండలాలకు 1,548 కేజీల మందు
- లక్షా 99 వేల హెక్టార్లలో నిర్మూలనకు చర్యలు



మిగతా 15లో..

ఉల్లిని కొనేద్దాం

దిగివస్తున్న ఉల్లి ధరలు

కిలో రూ.15 నుంచి రూ.30 వరకూ

డిమాండ్ తగ్గడంతో కర్నూలు రకం పతనం

15లో..



ప్రమాదానికి గురైన వాహనాలు



7లో

ఢీ

కారు.. లారీ.. బస్సు.. బైక్

ఓ ఆర్టీసీ బస్సు ఆపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. ఇంతలో ఓ కారు స్పీడ్‌గా వచ్చి ఆగింది. దాని వెనుక అంతే వేగంతో వస్తున్న హెవీ గూడ్స్ లారీ కారును ఢీకొట్టింది. కారు పక్కకు వెళ్లిపోవడంతో లారీ బస్సును ఢీకొట్టింది. బస్సు రోడ్డుకు అడ్డంగా తిరిగిపోయింది. ఈ క్రమంలో అక్కడే వున్న ఓ బైక్ బస్సు చక్రాల కిందకు వెళ్లిపోయింది. ఈ మొత్తం ప్రమాదంలో ఏడుగురికి తీవ్ర గాయాలు.. పది మందికి స్వల్ప గాయాలు కాగా.. ఓ బాలుడి పరిస్థితి విషమంగా ఉంది. ఏలూరు ఆశ్రం ఆసుపత్రి వద్ద జరిగిన ఈ ప్రమాదంలో ఏం జరుగుతుందో అర్థంకాక వందల మంది హాహాకారాలు చేశారు.

- ఏలూరులో ఘోర రోడ్డు ప్రమాదం
- ఏడుగురికి తీవ్రంగా.. పది మందికి స్వల్పంగా గాయాలు
- బాలుడి పరిస్థితి విషమం

• మంచిమాట..



తల్లిదండ్రులను ఎప్పటికీ మరువకూడదు..

నేటి ఆధునిక జీవన విధానం వల్ల ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి.. ఈ కారణంగా వృద్ధులైన తల్లిదండ్రులు నిరాదరణకు గురవుతున్నారు. జాతీయ వయోవృద్ధుల కోర్కెల దినోత్సవం రోజునైనా వారి గోడుపై చర్చించుకోవాల్సిన అవసరం ఉంది.. మనం ఎంత బిజీగా ఉన్నా తల్లీదండ్రులను మరువకూడదు..

కార్పొరేషన్ బ్యాంకు జోనల్ చీఫ్ మేనేజర్ బాలాజీరావు

• క్లీన్ అండ్ గ్రీన్..

స్వచ్ఛంద సేవకులు..

చిన్నాయిగూడెం టాలెంట్ స్కూల్ విద్యార్థులు బుధవారం వినూత్నంగా శ్రమదానం చేపట్టారు. దేవరపల్లి మండలం సంగాయిగూడెం వద్ద పోలవరం కుడికాల్వపై ఉన్న వంతెన మట్టి, పిచ్చిమొక్కలతో అధ్వానంగా మారింది. వాహనచోదకులకు, రైతులకు ఇబ్బందిగా మారడంతో స్వచ్ఛంద సేవకు సిద్ధమయ్యారు. విద్యాలయ కరస్పాండెంట్ పరిమి రాంబాబుతో చెప్పి బుధవారం వంతెనపై ఉన్న బురద మట్టి, పిచ్చిమొక్కలను శుభ్రం చేశారు. దీంతో వంతెన పరిశుభ్రంగా మారింది. స్వచ్ఛ భారత్‌లో భాగంగా తాము ఈ పని చేసినట్టు విద్యార్థులు తెలిపారు.

\- దేవరపల్లి



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ interview

విద్యార్థుల్లో సామాజిక స్పృహకు

ఎన్‌ఎస్‌ఎస్ కృషి

బొమ్మదేవర ప్రభాకరరావు, ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా డీపీవో



ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ పరిధిలో ఈ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు జిల్లా వ్యాప్తంగా 130 ఉన్నాయి. ఒక్కొక్క యూనిట్‌లోను 100మంది వలంటీర్లు ఉంటారు. వీరంతా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు శ్రమదానం, వనం-మనం, రక్తదాన శిబిరాలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పుష్కరాల సేవల్లో కీలకమైన పాత్ర పోషిస్తున్నారంటున్న జిల్లా ఎన్‌ఎస్‌ఎస్ డీపీవో బొమ్మదేవర ప్రభాకరరావుతో చిట్‌చాట్...

ఎన్‌ఎస్‌ఎస్ అంటే ఏమిటి, అదెప్పుడు ప్రారంభించారు?

గాంధీజీ 100వ వర్ధంతి రోజు సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్‌ను అన్ని యూనివర్సిటీల్లోను 1969సెప్టెంబర్ 24న ప్రారంభించారు. దేశ అంతర్గత నిర్మాణం కోసం ఎన్‌ఎస్‌ఎస్ కృషి చేస్తుంది. ఎన్‌ఎస్‌ఎస్ అంటే జాతీయ సేవా పథకం. యువజన, క్రీడల శాఖ ద్వారా ఎన్‌ఎస్‌ఎస్ పని చేస్తుంది. విద్యార్థులకు చదువుతో పాటుగా సామాజిక స్పృహ కలిగించి సమాజంలో మమేకమై సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపడానికి, విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని కలిగించడానికి ఎన్‌ఎస్‌ఎస్ ఉపయోగపడుతుంది.

ఎన్‌ఎస్‌ఎస్ ఆశయం ఏమిటి?

నా కోసం కాదు.. మీ కోసం అనే నినాదంతో ఎన్‌ఎస్‌ఎస్ పని చేస్తుంది. యువతలో సేవాభావాన్ని పెంపొందిస్తుంది. మానవత్వం, నైతిక విలువలను యువతలో పెంపొందిస్తుంది. సమాజంలో ఉండే సమస్యలపై ప్రతిస్పందించే తత్వాన్ని యువతలో పెంపొందించడం ఎన్‌ఎస్‌ఎస్ ఆశయం.

ఎన్‌ఎస్‌ఎస్ నిర్వహించే కార్యక్రమాలు?

ఎన్‌ఎస్‌ఎస్ ముఖ్యంగా రెండు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఒకటి ప్రత్యేక సేవా శిబిరం. రెండు రెగ్యులర్ సేవా శిబిరం. ప్రత్యేక సేవా శిబిరంలో వారం రోజుల పాటు పట్టణంలో గాని, గ్రామీణ ప్రాంతంలో గాని మురికివాడలను దత్తత తీసుకుని వారం రోజుల పాటు ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు మురికివాడల్లో శ్రమదానం, స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. రెగ్యులర్ సేవా శిబిరంలో ఏడాది పొడవునా ముఖ్యమైన రోజుల్లో వాటి ప్రాముఖ్యతను తెలియజేయడం, ఉదాహరణకు వరల్డ్ ఎయిడ్స్‌డే, రక్తదాన శిబిరాలు, ప్రపంచ మహిళా దినోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల్లో వలంటీర్లు పాల్గొంటారు.

ఎన్‌ఎస్‌ఎస్ వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనం ఏమిటి?

కళాశాలల్లో చదివే విద్యార్థినీ, విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్‌గా విధిగా రెండు ప్రత్యేక శిబిరాల్లో పాల్గొంటే రెండు సర్టిఫికెట్‌లు వస్తాయి. వాటి వల్ల ఐసెట్, విశ్వవిద్యాలయాల్లో నిర్వహించే పీజీ ప్రవేశ పరీక్షల్లో ఐదు మార్కులు కలుపుతారు. క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో కూడా అవకాశాలుంటాయి. ఎన్‌ఎస్‌ఎస్ నిర్వహిస్తున్న కళాశాలలకు కూడా ఎంఏఏసీ కింద ప్రత్యేక మార్కులుంటాయి. ఇందిరాగాంధీ ఐజీ అవార్డులు గెలుపొందిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్‌కు రూ.లక్ష పారితోషికంతో పాటు రాష్ట్రపతి, ప్రధానితో విందు కూడా ఉంటుంది.

ప్రభుత్వ పరంగా వలంటీర్లకు కలిగే ప్రయోజనాలేమిటి?

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పని చేస్తున్న విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తారు. మంచి వలంటీర్‌గా గుర్తింపు వచ్చిన విద్యార్థులకు విదేశాలకు తీసుకెళ్లడంతో పాటు సాహస యాత్రలకు కూడా వెళ్తారు. ఎన్‌ఎస్‌ఎస్‌లో బాగా గుర్తింపు పొందిన కళాశాలలకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తారు.

\- భీమవరం అర్బన్



ఉద్యోగి

అంగన్‌వాడీలా!

జీతాల్లేవ్.. అద్దెల్లేవ్.. - సమస్యల మధ్య అంగన్‘లేడీ’లు

చిన్నారులకు అక్షరాభ్యాసం నేర్పించే అంగన్‌వాడీ కార్యకర్తల జీవితాలు దయనీయ స్థితిలో ఉన్నాయి. ఆడుతూ పాడుతూ ఆటలు ఆడే చిన్నారులతో అక్షరాలు దిద్దించడం అంటే అంత సులువేం కాదు. అత్యున్నత శిఖరాలను అందుకున్న విద్యార్థులు సైతం ప్రాథమిక స్థాయిలోనే అక్షరాలను పలుకుతారు. ఏమిటో తెలియదు గాని ప్రభుత్వాలకు అంగన్‌వాడీలంటే మొదటి నుంచి సీతకన్నే. చాలీచాలని జీతాలతో జీవితాలు నత్తనడకన సాగుతున్నాయని పలువురు అంగన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే జిల్లాలో సుమారు 60 శాతం అంగన్ వాడీ సెంటర్లకు 15 నెలలుగా అద్దెలు కూడా ఇవ్వడం లేదని కార్యకర్తలు వాపోతున్నారు. అంతేకాకుండా నూతన ప్రతిపాదికన 3 అంగన్‌వాడీ సెంటర్లను ఒక చోట క్లబ్‌గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వ యోచనతో కార్యకర్తలపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఏడాదికిపైగా అద్దెలు చెల్లించకపోవడంతో ఇంటి యజమానులు ఖాళీ చేసేందుకు ససేమిరా అంటున్నారు. పాత అద్దెలు చెల్లించి ఖాళీ చేయాలని కార్యకర్తలపై ఒత్తిడి తెస్తున్నారు. మరో పక్క ప్రభుత్వ ప్రతిపాదనను అమలు చేయాలని అంగన్‌వాడీ ఉన్నత ఉద్యోగులు కిందిస్థాయి ఉద్యోగులపై చిర్రుబుర్రులాడుతున్నారు. ఏం చేయాలో పాలు పోక అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళనకు గురవుతున్నారు.

\- జంగారెడ్డిగూడెం టౌన్



ఆందోళన చేస్తేగాని జీతాలందవు..

ఓ పక్క పూర్తి స్థాయిలో అన్ని వసతులు కలిగిన అంగన్‌వాడీలు కరువు. మరో పక్క పౌష్టికాహారం ఒకటి ఉంటే మరొకటి సరఫరా చేయలేని పౌష్టికాహార లోపం. సరిపడా చిన్నారులు లేకపోతే అంగన్‌వాడీ కేంద్రాలు మూసివేస్తారేమోనని అంగన్‌వాడీ కార్యకర్తల భయం. ఆట స్థలం కూడా లేదు పిల్లలను పంపడం కుదరదని తెగేసి చెప్పే తల్లిదండ్రులు.. ఉద్యోగాలు కాపాడుకునేందుకు ఇంటింటికీ తిరిగి ఓ గంట మీ పిల్లలను కేంద్రాలకు పంపించమని వేడుకునే అంగన్‌వాడీ కార్యకర్తల అవస్థలు అన్నీఇన్నీ కావు.. ఇలా అంగన్‌వాడీలను కదిలిస్తే వారి వ్యథలను కథలు కథలుగా చెబుతున్నారు. గుర్తింపు లేని ఉద్యోగాలతో అట్టడుగు స్థాయి జీవితాలను అనుభవిస్తున్నామని గగ్గోలు వ్యక్తం చేస్తున్నారు. పోరాటాలు చేస్తేగాని జీతాలకు కూడా నోచుకోలేని స్థితిలో కార్యకర్తలు ఉన్నారు. ఐదు నెలలుగా జీతాలివ్వకపోతే గత నెల 24న కలెక్టరేట్ ముట్టడి చేసి జీతాలను సాధించుకున్నారు. అయితే ఇటీవల అంగన్‌వాడీ వ్యవస్థలో సవరణలు చేయాలంటూ పలు డిమాండ్లను కార్యకర్తలు సిద్ధం చేశారు.

అంగన్‌వాడీల డిమాండ్‌లు

- పదవి విరమణ అనంతరం పెన్షన్ సౌకర్యం కల్పించాలి.
- కనీస వేతనం రూ.18 వేలకు పెంచాలి(ప్రస్తుతం రూ.7 వేలు)
- రూ.50 వేలు ఉన్నా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను రూ.2 లక్షలకు పెంచాలి.
- నెలవారి సక్రమంగా జీతాలిచ్చేలా ప్రభుత్వాధికారులు చర్యలు తీసుకోవాలి.
- అంగన్‌వాడీ కేంద్రాల అద్దెలు, గ్యాస్ బిల్లులను పెండింగ్ పెట్టకుండా ప్రతి నెలా చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.
- రేషన్ దుకాణాల నుంచి సరుకులను అంగన్‌వాడీ కేంద్రానికి తరలించేందుకు చేసేందుకు రవాణా చార్జీలు ఇప్పించాలి.
- బయో మెట్రిక్‌విదానాన్ని తక్ష ణమే రద్దు చేయాలి.
- మధ్యాహ్న భోజనం తరువాత 4 గంటల వరకు ఉండే పిల్లలకు చిరు ఆహారం సరఫరా చేయాలి.
- అనుభవం, విద్యార్హత ఉన్న అంగన్‌వాడీలకు పదోన్నతి కల్పించాలి.

రిటైర్డ్ ఉద్యోగుల డీఆర్ ఉత్తర్వులు జారీ

ఏలూరు అర్బన్ : రిటైర్డ్ ఉద్యోగులకు డియర్నెస్ రిలీఫ్(డీఆర్)ను ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 141 ఉత్తర్వులను బుధవారం జారీ చేసిందని ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు, కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ ఆర్.ఎస్.హరనాథ్, కార్యదర్శి సి.హెచ్.శ్రీనివాసరావు తెలిపారు. ప్రస్తుతం డీఆర్ 18.34 శాతం ఉండగా దీనిని 22.008శాతానికి పెంచారని వివరించారు. పెరిగిన డీఆర్ 2016 జూలై ఒకటి నుంచి అమలులోకి వచ్చినట్టుగా పరిగణిస్తారని వివరించారు.

రేపు జిల్లా ఉపాధి కార్యాలయంలో ఇంటర్వ్యూలు

ఏలూరు అర్బన్ : ప్రముఖ సాఫ్ట్ డ్రింక్స్ తయారీ సంస్థలో అసిస్టెంట్ ఆపరేటర్లుగా పనిచేసేందుకు అర్హత, ఆసక్తి ఉన్న పురుష అభ్యర్థులకు ఈనెల 18న ఉదయం 10 గంటలకు ఏలూరు జిల్లా ఉపాధి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి అధికారి ఆర్.రవికుమార్ తెలిపారు. అభ్యర్థులు పి.కన్నాపురం, గోపాలపురం, ద్వారకా తిరుమల మండలాల్లో పనిచేయాల్సి ఉంటుందన్నారు.ఐటీఐ ఫిట్టర్ ట్రేడ్‌లో ఉత్తీర్ణులై, 20-35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 08812-230031, 9603940044లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

‘పారా మెడికల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా’

ఏలూరు అర్బన్ : పారా మెడికల్ ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని డీఎంహెచ్‌వో కె.కోటేశ్వరి హామీ ఇచ్చారు. పారా మెడికల్ సిబ్బంది సమస్యలపై ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితి(జేఏసీ) జిల్లా చైర్మన్ ఆర్.ఎస్.హరనాథ్, కార్యదర్శి సి.హెచ్.శ్రీనివాసరావు, వైద్య ఉద్యోగ సంఘాల నాయకులు శామ్యేల్ రాజ్ బుధవారం డీఎంహెచ్‌వోను కలిసి చర్చించారు. జేఏసీ నాయకులు చెప్పిన విషయాలన్నింటిని పరిగణనలోకి తీసుకుని మరో దఫా సమీక్షిస్తానని డీఎంహెచ్‌వో హామీ ఇచ్చారు. పారామెడికల్ సిబ్బందికి కోత విధించిన ఇంటి అద్దె భత్యం(హెచ్‌ఆర్‌ఎ)ను ఉపసంహరించుకునేందుకు పరిశీలిస్తానన్నారు. బయోమెట్రిక్ హాజరు విషయం కలెక్టర్ నిర్ణయమన్నారు. ఆర్.ఎస్.హరనాథ్ మాట్లాడుతూ అన్ని శాఖల్లో ఉన్నట్టుగానే వైద్య ఆరోగ్యశాఖలో కూడా ఉద్యోగులు కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని, రెండు రోజుల్లో అన్నీ సర్దుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ‘ఆంధ్రజ్యోతి’లో బుధవారం ‘ఇదేంన్యాయం’ అనే శీర్షికన ఉద్యోగుల కష్టాలపై ప్రచురితమైన విషయం విదితమే..

పరిశ్రమలను ప్రోత్సహించండి

ఏలూరు అర్బన్: జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం బుధవారం కలెక్టరేట్‌లో జరిగింది. కలెక్టర్ కె.భాస్కర్ మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ మండలిలో పెండింగ్‌లో ఉన్న ఆరు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఇరిగేషన్ శాఖలో పెండింగ్‌లో ఉన్న ఒక దరఖాస్తును తక్షణమే పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. వివిధ కారణాలతో మూతపడిన పరిశ్రమలను తిరిగి తెరిపించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ త్రిమూర్తులు, డిప్యూటీ డైరెక్టర్ ఆదిశేషు, వాణిజ్యపన్నుల శాఖ సీటీవో కేదారేశ్వరరావు, ఏపీఎస్ఎఫ్‌సీ బ్రాంచ్ మేనేజర్ సుబ్బారెడ్డి, కర్మాగారాల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌రావు, పీసీబీ ఈఈ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు మునిసిపల్ టీచర్ల ధర్నా

ఏలూరు అర్బన్: మునిసిపల్ పాఠశాలల్లో టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో గురువారం అమరావతిలోని మునిసిపల్ డైరెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు యూటీఎఫ్ నాయకులు షేక్ సాబ్జీ, పి.జయకర్, వి.గోపిమూర్తి తెలిపారు. ధర్నాకు అధిక సంఖ్యలో టీచర్లు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

బాలల చట్టాలపై అవగాహన కల్పించాలి

◆ ఐసీడీఎస్ ప్రోగ్రాం అధికారుల పర్యటన ◆ 'స్నేహపూర్వక' గ్రామాల్లో సదస్సులు



బాలల సమావేశం మాట్లాడుతున్న ఐసీడీఎస్ ప్రోగ్రాం అధికారి మహంకాళి, ప్రతిజ్ఞ చేస్తున్న బాలికలు

ఏలూరు క్రైం: బాల బాలికలు చట్టాలు తెలుసుకున్నప్పుడే తమ హక్కులను కాపాడుకోగలరని రాష్ట్ర స్థాయి ఐసీడీఎస్ ప్రోగ్రాం అధికారులు కె.మహంకాళి, వి.సురేఖ అన్నారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సమగ్ర బాలల సంరక్షణ పథకంలో భాగంగా కొత్తూరు, శ్రీపర్రు, మాదేపల్లి, తంగెళ్ళమూడి అర్బన్ 50వ డివిజన్‌లో బాలల స్నేహపూర్వక గ్రామాలుగా ప్రకటించారు. ప్రోగ్రాం అధికారులు కె.మహంకాళి, వి.సురేఖ బుధవారం పర్యటించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్పొరేటర్లతో సమావేశమై అక్కడ బాలలతో కూడా ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. బాల బాలికల కోసం ప్రభుత్వం ఎన్నో చట్టాలు చేసిందని, వారి రక్షణ కోసం తమకు ఉన్న చట్టాలను తెలుసుకున్నప్పుడు వారి హక్కులను పొందగలుగుతారన్నారు. తమకు జరుగుతున్న అన్యాయాన్ని నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. బాలికలు ఆడపిల్ల అనే న్యూనతభావాన్ని విడనాడినప్పుడే ఏదైనా సాధించగలరని వారు సూచించారు. బాలల పంచాయతీలు, చైల్డ్ క్లబ్‌లు, బాలల రక్షణ కమిటీ సమావేశాల విధానాన్ని అధికారులు పరిశీలించారు. ప్రభుత్వం వారికి అందిస్తున్న పథకాలను పరిశీలించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సీహెచ్.సూర్యచక్రవేణి, సిబ్బంది ఆర్.రాజేష్, శంకర్, స్వచ్ఛంద సేవా సంస్థ క్రాఫ్ట్ సిబ్బంది అయిన శ్రీనివాస్, రంజిత, సునీత, బాలలు, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

23న వైద్య ఉద్యోగాలకు ఇంటర్వ్యూ

ఏలూరు రూరల్: గైనకాలజిస్ట్, చిన్న పిల్లల వైద్యుల ఉద్యోగాల భర్తీ కోసం ఈ నెల 23న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్టు జిల్లా వైద్యాకారి కె.కోటీశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. జంగారెడ్డిగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రం, చింతలపూడి ఆస్పత్రిలో గైనకాలజిస్ట్ రెండు పోస్టులు, చిన్న పిల్లల వైద్యులకు సంబంధించి ఏరియా ఆసుపత్రి జంగారెడ్డిగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రం చింతలపూడి, బుట్టాయిగూడెం, పోలవరం, నిడదవోలు, భీమవరంలలో ఏడు పోస్టులు భర్తీ చేయనున్నారు. బయోడేటాతోపాటు స్పెషలిస్ట్ సర్టిఫికెట్, ఇతర సర్టిఫికెట్లతో స్వయంగా హాజరుకావాలని ఆమె సూచించారు.

టెన్నికాయిట్ సబ్ జూనియర్ బాల బాలికల ఎంపిక

జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాలబాలికల ఎంపిక బుధవారం నిర్వహించినట్టు జిల్లా కార్యదరి ఎస్‌టీ.తిరుపతిరావు తెలిపారు. బాల బాలికల్లో జి.హేమమాధవి, పి.రమ్య, ఎన్.సుమకవిత, ఎ.రేవతి, ఎస్‌కె.సలీమాతస్నీర్, బాలుర విభాగంలో కె.లావణ్యకుమార్, కె.అర్జున్‌బాబు, కె.నాగేంద్రబాబు, ఎస్.కె.అబ్దుల్ రహీంలను ఎంపికచేసినట్టు తెలిపారు. వారిని ఈనెల 19 నుంచి 21 వరకు రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ స్టేట్ మీట్‌కు పంపిస్తామన్నారు.

బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్

బీఎస్ఎన్ఎల్ ప్రమోషనల్ ఆఫర్‌గా ప్రీపెయిడ్ సెల్ వినియోగదారుల కోసం ఫుల్‌టాక్‌టైం ఆఫర్ ప్రవేశపెట్టిందని ఆ శాఖ అధికారి కె.ఎస్.వరప్రసాద్ తెలిపారు. రూ.20, 40, 60, 80 టాప్‌అప్‌పై ఫుల్‌టాక్‌టైం, రూ. 120, 130, 160, 180, 220, 250పై అదనపు టాక్‌టైం అందిస్తుందన్నారు. డేటా ఎస్‌టీవీలపై రెట్టింపు డేటా అందిస్తుందన్నారు. ఈ ఆఫర్ ఈనెల 20 వరకు మాత్రమేనని, వినియోగదారులు వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

అంబేద్కర్ వర్సిటీలో సెమిస్టర్ విధానం

ఏలూరు అర్బన్: అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం ప్రస్తుత విద్యాసంవత్సరం (2017-18) నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తోందని సీఆర్ రెడ్డి కళాశాలలోని స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ జి.రాంబాబు తెలిపారు. అకడమిక్ కౌన్సిలర్లకు చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం(సీబీసీఎస్) వివరించేందుకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం, యూజీసీ ఉత్తర్వుల మేరకు సీబీసీఎస్ విధానానికి అంబేద్కర్ వర్సిటీ శ్రీకారం చుట్టిందన్నారు. సబ్జెక్టుల ఎంపికలో విద్యార్థికి సంపూర్ణ స్వేచ్ఛ ఉంటుందన్నారు. ఆరు నెలలకొకసారి పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు సిలబస్‌పూర్తి చేసుకునే వీలుంటుందన్నారు. డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 24 వరకు గడువు ఉందన్నారు.

ఇంటర్ హాజరు మినహాయింపునకు సూచన

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరు మినహాయింపు కోరే విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య ఆర్జేడీ ఎస్ఏ.ఖాదర్ సూచనలు ఇచ్చారు. అభ్యర్థులు రూ.వెయ్యి డీడీ రూపంలో సెక్రటరీ, బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, విజయవాడ పేరున బ్యాంకు రింగ్ రోడ్డు బ్రాంచ్‌లో చెల్లుబాటయ్యేలా చెల్లించాలి. దరఖాస్తుకు రూ. 10 చెల్లించాలన్నారు. అపరాధరుసుము లేకుండా ఈనెల 31, అపరాధ రుసుము రూ. 200 చెల్లించి సెప్టెంబర్ 11వ తేదీలో దరఖాస్తు చేయవచ్చన్నారు. మరిన్ని వివరాలకు సమీపంలోని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలన్నారు. www.bieap.gov.in వెబ్ సైట్ నుంచి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సమస్యలపై అలుపెరగని పోరాటం

ఏలూరు రూరల్: నేషనల్ మజ్దూర్ యూనియన్ నిరంతరం కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తుందని యూనియన్ ఏలూరు డిపో గౌరవ అధ్యక్షుడు ఎంఆర్‌డి బలరాం అన్నారు. ఎన్‌ఎంయు 50 వసంతాలు వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌ఎంయూ ఎప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సూర్యచంద్రరావు, కుటుంబరావు, ప్రసాద్, కె.ఎస్.రావు, బి.వి.రావు, కార్మికులు పాల్గొన్నారు.

ఇళ్లను సురక్షితంగా ఉంచుకోండి


శెనగపప్పు బజార్‌లో అవగాహన కల్పిస్తున్న వన్‌టౌన్ ఎస్‌ఐ

ఏలూరు క్రైం: ఇంటికి తాళం వేసి ఊరు వెళ్ళేటప్పుడు ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా ఒక్క రిక్వెస్ట్ పంస్తే తాము ఇళ్లకు భద్రత కల్పిస్తామని వన్‌టౌన్ ఎస్‌ఐ కె.రామారావు సూచించారు. శెనగపప్పుబజార్, బడేటి చౌక్, ఏడుగోరీల సెంటర్, ఎన్ఎస్ కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో ఎస్‌ఐ కె.రామారావు బుధవారం రాత్రి సిబ్బందితో కలిసి ఎల్‌హెచ్ఎంఎస్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీసుశాఖ నూతనంగా ప్రవేశపెట్టిన లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ద్వారా ఇళ్లకు పూర్తి భద్రత ఉంటుందని వివరించారు. ఇంటికి తాళం వేసి ఊరు వెళ్ళేవారు తమ ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా రిక్వెస్ట్ పంపాలని సూచించారు. ముందుగా ఆండ్రాయిడ్ ఫోన్‌లో ప్లేస్టోర్ ద్వారా ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రిజిష్టర్ కావాలన్నారు. ఒకసారి రిజిష్టర్ అయినవారు మిగిలిన సమయాల్లో ఇంటికి తాళం వేసి ఊరు వెళ్ళేటప్పుడు రిక్వెస్ట్ పెడితే వెంటనే సమీప పోలీసుస్టేషన్ సిబ్బంది వచ్చి రహస్య సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారన్నారు. దొంగలు ఆ ఇంటి చుట్టుపక్కల అనుమానాస్పదంగా తిరిగినా, తాళాలు పగుకొల్లడానికి ప్రయత్నించినా వెంటనే ఆ సమాచారం పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళిపోతుందని, అక్కడ సమాచారం అందుకున్న పోలీసులు కొద్ది క్షణాల్లోనే అక్కడకు చేరుకుంటారని వివరించారు. నగరంలో ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేసి ఊరు వెళ్ళేటప్పుడు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఎస్‌ఐ రామారావు సూచించారు.

చిన్నారులకు నివాళి


కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా సంఘాలు

ఏలూరు రూరల్: గోరఖ్‌పూర్ ఆస్పత్రిలో ఆక్సిజన్ అందక చనిపోయిన చిన్నారులకు నివాళిగా బాలల సంఘం, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో నగరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ జి.శివకుమార్ మాట్లాడుతూ ఆసుపత్రిలో పిల్లలకు ఆక్సిజన్ అందకపోవడంతో 75 మందికిపైగా చనిపోవడం సిగ్గుచేటన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఇటువంటి ఘటనలు జరగడం మామూలే అని తేలిగ్గా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే ఆ కుటుంబ సభ్యులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పశువులకు అంబులెన్సుల కొనుగోలు కోసం రూ.40 కోట్లు కేటాయించారని, ఆస్పత్రిలో ఆక్సిజన్ పరికరాలకు రూ.70 లక్షలు ఇవ్వలేకపోయారన్నారు. ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి అనిల్, నగర ప్రజల సంక్షేమ సంఘం కార్యదర్శి మావూరి శ్రీనివాస్ మాట్లాడారు. అనంతరం కొవ్వొత్తులను వెలిగించి చిన్నారులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీహెచ్.రాజ్యలక్ష్మి, కె.రాకేష్, డీవైఎఫ్ఐ నాయకులు భరత్, ఎ.శ్యామలారాణి, కె.సుధీర్, పి.ఆదిశేషు, పి.సాయిబాబు, ఎస్ఎఫ్ఐ నాయకులు శరత్ చంద్ర పాల్గొన్నారు.

మంత్రి ఆదినారాయణపై ఆగ్రహం



మంత్రి ఆదినారాయణ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నేతలు

ఏలూరు రూరల్: దళితులపై మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ దళిత సంఘాలు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో ఫైర్‌స్టేషన్‌సెంటర్‌లో బుధవారం మంత్రి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. దళితులను కించపరిచేవిధంగా మాట్లాడిన మంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు కూడా దళిత కుటుంబాలలో ఎవరూ పుట్టాలని కోరుకోరని అన్నారని గుర్తుచేశారు. ఆదినారాయణ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు కె.సుధీర్, ఎం.జ్యోతిబసు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జె.సత్యనారాయణ, డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ జి.శివకుమార్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు నేతల రమేష్‌బాబు, వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు జాన్‌బాబు, మేతర అజయ్‌బాబు, ప్రసాద్, మంచెల్ల ఇస్సాకు, భరత్, రాజీవ్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

◆ దళితులకు న్యాయం చేయాలి

ఏలూరు రూరల్: పాలకోడేరు మండలం గరగపర్రు దళితులందరికీ న్యాయం చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద గురువారం ధర్నా నిర్వహిస్తున్నట్టు సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ తెలిపారు. స్ఫూర్తి భవన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు మాసాలు గడుస్తున్నా గరగపర్రు దళితులపై వివక్ష కొనసాగుతుందన్నారు. గ్రామంలో దళితులను పనుల్లోకి పిలవకుండా సంఘ బహిష్కరణను కొనసాగిస్తున్నారన్నారు. బండి వెంకటేశ్వరరావు, నెక్కంటి జగదాంబ, గుళ్ళ శారద, పొటేలు పెంటయ్య పాల్గొన్నారు.

◆ 22న చలో విజయవాడ

మునిసిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 22న జరిగే చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని మునిసిపల్ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. జీవో 279 రద్దు చేయాలని, టెండర్లు ఉపసంహరించుకోవాలని, జీవో 151 ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బుధవారం గోడ పత్రికను విడుదల చేశారు. జేఏసీ నాయకులు బి.సోమయ్య, బండి వెంకటేశ్వరరావు, కె.కృష్ణమాచార్యులు, పి.కిషోర్, బి.జగన్నాధరావు, కె.నాగేంద్ర, అర్జి ప్రసాద్, పి.పోతురాజు పాల్గొన్నారు.

◆ మంత్రి వ్యాఖ్యలపై నిరసన

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు పూర్తయినా దళితులకు ఇంకా స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు రాలేదని ఏపీ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి పొలిమేర హరికృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. సంఘ కార్యాలయంలో బుధవారం జిజ్జువరపు ప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. హరికృష్ణ మాట్లాడుతూ మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎం.వెంకన్న, ఎం.మస్తాన్‌రావు, పి.వి.రమణ, వి.నాగేశ్వరరావు, డి.రాజాలాల్, ఎం.సురేష్, నారాయణస్వామి పాల్గొన్నారు.

◆ వెంకన్నకు వెండి కలశాలు

రామచంద్రరావుపేట వేంకటేశ్వరస్వామికి నగరానికి చెందిన వ్యాపారి ముప్పన వెంకటరాజా, వాణి దంపతులు 800 గ్రాముల వెండి కలశాలను బుధవారం బహుకరించారు. ఆలయ ఛైర్మన్ శలా రాజాబాబు, ధర్మకర్తలు గూండాల రేణుక, ఆలయ అర్చక స్వాములు కిళాంబి మారుతీశ్రీనివాస రామానుజాచార్యులు, శ్రీనివాసాచార్యులు, ఈవో కిషోర్‌కుమార్, భక్తబృందం పాల్గొన్నారు.

◆ జాన్ ములగడకు నివాళి

ఏలూరు కథోలిక పీఠం ప్రథమ పీఠాధిపతిగా పనిచేసిన బిషప్ జాన్ ములగడను ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలని ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు సూచించారు. జాన్ ములగడ ఎనిమిదవ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. గ్జేవియర్‌నగర్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫాదర్ బాల, మోజెస్, జార్జ్, చార్లెస్, డి.అబ్రహం పాల్గొన్నారు.

◆ రామ మందిరం పూర్తిచేస్తాం

పేరయ్యకోనేరు రామకోటి ప్రాంగణంలో నిర్మిస్తున్న శ్రీరామమందిరాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని నిర్మాణ కమిటీ అధ్యక్షుడు గాదంశెట్టి రమేష్ తెలిపారు. మందిర నిర్మాణ పనులను ఎమ్మెల్యేబడేటి బుజ్జి, మేయర్ షేక్ నూర్జహాన్, పెదబాబు బుధవారం పరిశీలించారు.

ఉద్యోగి స్వరం



కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

టి.రాము, ఈపీడీసీఎల్ ఉద్యోగుల నేత

“విద్యుత్ సంస్థలో కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేశారు. కార్మిక చట్టాల ప్రకారం జీతాలు చెల్లించడంలేదు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, లేకుంటే నెలకు సుమారు రూ. 18 వేలు జీతం చెల్లించాలి. సంస్థలో పనిచేస్తూ ప్రమాద వశాత్తు మరణిస్తే పది లక్షలు పరిహారం ఇచ్చి ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. సమస్యల పరిష్కారానికి అన్ని యూనియన్లతో సమావేశం నిర్వహించి జేఏసీగా ఏర్పడి కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం.”

● ఏలూరు రూరల్

29న మాతృభాషా దినోత్సవం

విద్యార్థులకు పోటీలు

ఏలూరు రూరల్: మాతృభాషా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 29న 'తెలుగు భాష వికాసం-ప్రాముఖ్యత పరిరక్షణ'పై జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్టు బి.వెంకటస్వామి తెలిపారు. వ్యాసం వంద పదాలకు మించకుండా ఉండాలన్నారు. ప్రతీ పాఠశాలలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు 21న వ్యాసరచన పోటీలు నిర్వహించి మూడు ఉత్తమ వ్యాసాలను ఎంపిక చేస్తామన్నారు. ఈనెల 20 లోపు వ్యాసాలను డాక్టర్ పంకజ్ హోమియో క్లినిక్, రంగూన్ మేడ వీధి, రామచంద్రరరావు పేట చిరునామాకు పంపించాలని కోరారు.

చిరు అభిమానుల వైద్య శిబిరం

ఏలూరు రూరల్: నేత్రదానం చేయండి.. మరోసారి జన్మించండి అని మెగా ఫ్యామిలీ అభిమానుల సంఘం నాయకుడు శానం రామకృష్ణ పిలుపునిచ్చారు. మెగాస్టార్ చిరంజీవి చిత్ర పరిశ్రమలోకి వచ్చి 40 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా, ఈనెల 22న చిరంజీవి పుట్టిన రోజును పురస్కరించుకుని బుధవారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి కళ్లజోడు 22న అందజేస్తామని రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కరణం లోకేష్, చిరంజీవి అభిమానుల సంఘం నగర అధ్యక్షుడు పి.సుబ్బరాజు, అభిమానులు నారా శేషు, పి.జగన్ పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆప్టోమెట్రిస్ట్ పంతాడి సతీష్, పలువురు వైద్యులు రోగులను పరీక్షించారు.

సత్యనారాయణకు అవార్డు

ఏలూరు రూరల్: జిల్లాలో హిందూ ధార్మిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్న ధర్మ ప్రచార మండలి అధ్యక్షుడు ఎంవీఎస్.సత్యనారాయణ అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రశంసాపత్రం, అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం పలువురు అభినందించారు. ధర్మ ప్రచార మండలి జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ఎస్.చక్రధర్, కార్యదర్శి తనికెళ్ళ రవికుమార్, సభ్యులు జి.వి.నాగేశ్వరరావు, మేనేజర్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ రాము సూర్యారావు

పేద విద్యార్థులను చదివిస్తా

ఎమ్మెల్సీ రాము సూర్యారావు

ఏలూరు రూరల్: పేద విద్యార్థులను చదివిస్తానని ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. జాలిపూడి ఎంపియుపి పాఠశాల, ఆర్‌సిఎం పాఠశాలల్లో వైద్యుడు మాగంటి ప్రసాద్ ఆర్థిక సాయంతో నోటు పుస్తకాలు, పది బెంచీలను బుధవారం ఆయన అందించారు. 5, 6, 7, 8, 9 తరగతుల విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించారు. రాము సూర్యారావు మాట్లాడుతూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిరుపేదల కుటుంబంలోని విద్యార్థులను చదివించి వారికి ఉద్యోగం వచ్చేంత వరకు కూడా తన దగ్గరే ఉంచుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో బుధవారం నాటి కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	50-00
వంగ	20-00
బెండ	18-00
మిర్చి	28-00
కాకర	20-00
బీర	14-00
క్యాబేజి	20-00
క్యారెట్	38-00
దొండ	20-00
బంగాళదుంపలు	13-00
ఉల్లిపాయలు	30-00
దోస	14-00
ఆనప	12-00
పొట్లకాయ	12-00
అరటి	4-00
చిక్కుడు	32-00
గోరుచిక్కుడు	24-00
చామదుంపలు	30-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	24-00
బీట్‌రూట్	36-00
కీరదోస	32-00
ఫ్రెంచ్‌బీన్స్	80-00
రైస్	34-00
కందిపప్పు	63-00
మినపప్పు	72-00
పెసరపప్పు	71-00
చింతపండు	100-00
ఆయిల్	59-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ : 99854 01668
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	నేనే రాజు.. నేనే మంత్రి
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్క్రీన్ 1	దర్శకుడు
అంబికా స్క్రీన్ 2	జయ జానకి నాయక
అంబికా స్క్రీన్ 3	టాయ్‌లెట్
మినీ సత్యనారాయణ	లై
సత్యనారాయణ	గౌతమ్‌నంద
సాయి బాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	లై
క్రాంతి	ఇదేం దెయ్యం





S.T.O.P

ఆగుము

రహదారిపై అక్రమార్కుల వ్యాపారాలు

ఏలూరు ఫైర్‌స్టేషన్: రహదారిపై ఎక్కువగా ప్రమాదాలు జరిగే చోట, దెబ్బతిన్న కల్వర్టులు, మరమ్మతు పనులు చేపట్టినపుడు వాహన రాకపోకలు నియంత్రించడానికి 'ఆగుము' హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం పరిపాటి. నగరంలో ఇందుకు విరుద్ధం.. రహదారి పక్కన వ్యాపారాలు నిర్వహించేవారు, ప్రైవేటు కట్టడాల నిర్మాణదారులు రహదారిపై వేసిన సామగ్రితో హెచ్చరిక బోర్డులు లేకుండా ఆగాల్సిందే. తంగెళ్ళమూడి వంతెన నుంచి జంగారెడ్డిగూడెం రోడ్డులో కొందరు వ్యాపారులు భవన నిర్మాణ సామగ్రిని రోడ్లపై నిల్వచేసి వ్యాపారాలు సాగిస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తి ప్రమాదాలకు ప్రజలు గురవుతున్నారు. రోడ్డుకు ఒకవైపు చిప్స్, ఐరన్, రెండో వైపు ఇటుకలు, ఇసుక గుట్టలుగా పోసి విక్రయాలు జరుపుతున్నారు. ప్రజా అవసరాలకు వినియోగించాల్సిన రోడ్లపై వ్యాపారాలు నిర్వహిస్తుంటే నగరపాలక సంస్థ సిబ్బంది ఏమి చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని రోడ్లపై భవన నిర్మాణ సామగ్రి తొలగించాలని కోరుతున్నారు. రోడ్లపక్కన లారీలు కూడా నిలపడంతో ట్రాఫిక్ ఇబ్బందులు పెరగడమే కాకుండా ప్రమాదాలకు కారణమవుతున్నాయి. లారీల కోసం ఆటోనగర్ ఏర్పాటు చేశారు. అక్కడ లారీలను నిలుపుకునేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి గౌతు లచ్చన్న



గౌతు లచ్చన్న జయంతి సభలో ప్రసంగిస్తున్న ఎంపీ మాగంటి

ఏలూరు రూరల్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రైతు బాంధవుడు సర్దార్ గౌతు లచ్చన్న అని ఎంపీ మాగంటి బాబు అన్నారు. బావిశెట్టివారిపేటలో బుధవారం శ్రీశయన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. ఎంపీ మాగంటి బాబు, ఎమ్మెల్సీ రాము సూర్యారావు, ఎమ్మెల్యే బుజ్జి, మేయర్ షేక్ నూర్జహాన్ పాల్గొన్నారు. ముందుగా గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాగంటి బాబు మాట్లాడుతూ గౌతు లచ్చన్న ఆదర్శ భావాలు నేటి తరం రాజకీయ నేతలకు అనుసరణీయమన్నారు. పది మందికి మంచి చేయడానికే సంఘాలు పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ స్వార్థ రహిత రాజకీయాలకు చిరునామాగా తన గురువు ఎన్‌జీ.రంగా కోసం శ్రీకాకుళం పార్లమెంటు స్థానాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఎమ్మెల్యే బుజ్జి మాట్లాడుతూ గౌతు లచ్చన్న బాటలో నడిచి ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ మహనీయుల అడుగుజాడల్లో నడిచి వారి ఆశయాలను ఆచరించినప్పుడే వారికి నిజమైన నివాళి అన్నారు. సంఘం అధ్యక్షుడు పట్నాల వెంకటేష్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ ఏడాది ఉగాది పురస్కారాన్ని అందుకున్న ఎల్.ఆర్.కృష్ణబాబును ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ గాడి నాగమణి, గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకా బాలయోగి, లావేటి రామాంజనేయులు, రుప్పా రాంబాబు, డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు, గాడి బాలాజీ, లొట్టేశ్వరరావు, కోలా మల్లేశ్వరరావు, జి.జగన్, పి.ప్రకాష్, పి.ఎల్.రవిప్రసాద్, కె.రంగబాబు, సురేష్, నూదిపిల్లి హరి, పి.శేఖర్‌బాబు పాల్గొన్నారు.

2,850 మందికి రూ.32 కోట్ల రుణం : మేయర్



దరఖాస్తుదారుల బయోమెట్రిక్ హాజరు తీసుకుంటున్న మేయర్

ఏలూరు రూరల్: ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో గత మూడేళ్లలో 2,850 మంది లబ్ధిదారులకు రూ.32 కోట్ల రుణాలు అందజేసినట్టు మేయర్ షేక్ నూర్జహాన్ చెప్పారు. మునిసిపల్ కార్పొరేషన్‌లో బుధవారం 2017-18 సంవత్సరానికి సంబంధించి స్వయం ఉపాధి సోపానం పథకంలో రుణాలు అందించేందుకు అభ్యర్థులతో బుధవారం బయోమెట్రిక్ హాజరు వేయించి ఇంటర్వ్యూలను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, కాపు, ఎస్టీ, ముస్లిం మైనార్టీ లబ్ధిదారులకు 870 యూనిట్లు నెలకొల్పేందుకు రూ.19 కోట్లు రుణాలు అందచేయనున్నామన్నారు. ఈనెల 31 వరకు నగరంలో ఉన్న 44 బ్యాంకులు అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హులకు రుణాలు మంజూరు చేస్తారన్నారు. పేద వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగానే వారికి రుణాలు అందచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ వై.సాయిశ్రీకాంత్, పిఓ భాస్కర్, డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు, చోడే వెంకటరత్నం, విప్ గూడవల్లి వాసు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

మూడు రోజులు విద్యుత్ సరఫరా నిలుపుదల

ఏలూరు రూరల్: శనివారపుపేట ప్రాంతంలో మూడు రోజులపాటు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. 33/11 కెవి ఉప కేంద్రం పరిధిలో రోడ్డు విస్తరణ పనులకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను పక్కకు జరుపనున్నారు. విద్యానగర్, శనివారపుపేట, శాతవాహననగర్, శ్రీరామ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ఈ నెల 19 వరకు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్టు డీఈ కె.నాగేశ్వరరావు తెలిపారు.



మరమ్మతుల అనంతరం జడ్పీ కార్యాలయ భవనం

జడ్పీ కార్యాలయ భవనం
రూ.1.5 కోట్లతో ఆధునికీకరణ

ఏలూరు సిటీ: జిల్లా పరిషత్ కార్యాలయ భవనాలు శిథిలావస్థకు చేరడంతో రూ.1.5 కోట్లతో ఆధునీకరించారు. ఆధునీకరించిన భవనాలను గురువారం జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు ప్రారంభిస్తారని సీఈవో డి.సత్యనారాయణ తెలిపారు. 1953లో రాతి కట్టడంతో భవనాన్ని నిర్మించారు. ప్రస్తుతం భవనం శిథిలావస్థకు చేరడంతో ఆధునీకరించారు.

స్వచ్ఛ భారత్



గ్రౌండ్‌ను శుభ్రం చేస్తున్న విద్యార్థినులు

విద్యార్థినుల శ్రమదానం

ఏలూరు అర్బన్: సెయింట్ థెరిసా మహిళా కళాశాల యూత్ రెడ్‌క్రాస్, రెడ్ రిబ్బన్ క్లబ్ విద్యార్థినులు బుధవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు. కట్టా సుబ్బారావుతోటలోని మైదానంలో పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో యూత్ రెడ్‌క్రాస్ సలహాదారు ఎ.ఉత్తమదుర్గాదేవి, కో-ఆర్డినేటర్ చిట్టెమ్మ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సరస్వతి పాల్గొన్నారు.

మినీ లోకం



అదేం సాహసం కాదు....
మందు ఎక్కువై డోర్‌తీసి దూకేశాడు!

సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	34	25
భీమవరం	34	25
తణుకు	34	25
తాడేపల్లిగూడెం	34	25
నరసాపురం	34	25
పాలకొల్లు	34	25
నిడదవోలు	34	25
కొవ్వూరు	35	24
జంగారెడ్డిగూడెం	35	24

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	ఖాళీలేవు
రాణి చిన్నయమ్మారావు సదనం	ఖాళీలేవు
మావులేటి సదనం	ఖాళీలేవు
ఆళ్వార్ సదనం	ఖాళీలేవు
బాలాజీ సదనం	ఖాళీలేవు
ఆండాళ్ సదనం	ఖాళీలేవు
పద్మావతి సదనం	ఖాళీలేవు
ధర్మ అప్పరాయ సదనం	ఖాళీలేవు
కాటేజీలు	ఖాళీలేవు

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	77.00
లైవ్ రిటైల్	91.00
విత్ స్కిన్	127.00
స్కిన్ లెస్	150.00

గుడ్డు ధర ఒక్కింటికి రూ. 3.59

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 29,450
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 27,097
వెండి (కేజీ)	: 39,406

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70

తీరంలో ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలు



ఆలయ నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి మాణిక్యాలరావు, ఎంపీ గంగరాజు, ఎమ్మెల్యే మాధవ

మొగల్తూరు: రాష్ట్రంలోని తీర ప్రాంతాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తెలిపారు. బుధవారం పేరుపాలెం సౌత్ పంచాయతీ మోళ్ళపర్రు దుర్గమ్మ బీచ్‌లో రూ.96లక్షలతో నిర్మించే దశావతార మత్స్యనారాయణస్వామి, అష్టలక్ష్మి ఆలయ నిర్మాణాలకు ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణానికి తమ శాఖ నిధులు మాత్రం మంజూరు చేస్తుందని, అయితే ఆలయ నిర్వహణమాత్రం స్థానికులదేనన్నారు.

జాతీయ రహదారి ఏర్పాటుకు ప్రతిపాదనలు
ఎంపీ గంరాజు

టూరిజం కేంద్రంగా పేరుపాలెం బీచ్‌ను అభివృద్ధి చేస్తు

మంత్రి పైడికొండల మాణిక్యాలరావు

న్నందున దుర్గమ్మ బీచ్ నుంచి తాడేపల్లిగూడెం వరకూ జాతీయ రహదారి ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు కేంద్ర మంత్రి నితిన్ గట్కారికి అందించాం. ఇక్కడ ఆహ్లాదకర వాతావరణం, ప్రకృతి రమణీయమైన అందాలు పేరుపాలెం తీరం సొంతం. అందుకే తాను ఇక్కడ రిసార్ట్స్ నిర్మాణానికి ఐదు ఎకరాలు భూమి కొనుగోలు చేశాం. స్థానికులు సహకరిస్తే జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా రిసార్ట్స్ నిర్మాణం చేసి ఈ ప్రాంత వాసులకు ఉపాధి కల్పిస్తాం.

టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేస్తాం
ఎమ్మెల్యే బండారు

నరసాపురం తీర ప్రాంతాన్ని టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేస్తాం. నియోజకవర్గంలోని నరసాపురం ఎంబేరు మన్నారు కోవెల, శివాలయం, ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఆలయం, పేరుపాలెంలోని దశావతార మత్స్యనారాయణస్వామి, అష్టలక్ష్మి ఆలయాలను దక్షిణ కాశీగా పేరుగాంచిన అంతర్వేది లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని కలుపుతూ టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేస్తాం.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ బన్ను, ఎంపీపీ కత్తిమండ ముత్యాలరావు, జడ్పీటీసీ గుబ్బల నాగరాజు, ఏఎంసీ చైర్మన్ రాయుడు శ్రీరాములు, డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ అంద్రాజు రామన్న, ఆలయ కమిటి చైర్మన్ నాగిడి రంగారావు తదితరులు పాల్గొన్నారు

పీజీ సెకండ్ సెమిస్టర్ ఫలితాలు విడుదల

రాజానగరం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో పాటు ఉభయగోదావరి జిల్లాల్లోని పీజీ సెంకడ్ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను నన్నయ వీసీ ముర్రు ముత్యాలునాయుడు బుధవారం విడుదల చేశారు. 4871 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకాగా వీరిలో 2828మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తీర్ణత శాతం 58.06గా నమోదైనట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన ఆయా విభాగాల వారీగా వీసీ వివరించారు. ఎంఏ ఎకనామిక్స్ పరీక్షకు 118మంది విద్యార్థులు హాజరుకాగా వీటిలో 117మంది ఉత్తీర్ణులు కాగా 99శాతం సాధించారన్నారు. అలాగే ఎంఏ ఇంగ్లీషు పరీక్షకు 156మంది రాయగా 49మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. ఎంఏ పొలిటికల్ సైన్స్ పరీక్షకు 37మంది విద్యార్థులు హాజరుకాగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంఏ సైకాలజీ 15మంది రాయగా 12మంది ఉత్తీర్ణత సాధించగా, ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్స్ పరీక్ష 21మంది రాయగా నూరుశాతం ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. ఎంఏ సోషల్ వర్క్ 66మంది విద్యార్థులు రాయగా 55మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఎంఏ తెలుగు 88మంది రాయగా 66మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. ఎంకాం సెకండ్ సెమిస్టర్ పరీక్షకు 245మంది విద్యార్థులు హాజరుకాగా వీరిలో 144మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. ఎంబీఏ పరీక్షలకు 1784మంది హాజరుకాగా 1129మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంబీఏ (టూరిజం అండ్ హాస్పిటాలిటీ)

58 శాతం ఉత్తీర్ణత

17మంది విద్యార్థులు రాయగా 16మంది ఉత్తీర్ణులయ్యారు. ఎమ్మెస్సీ అక్వాకల్చర్ 16మంది రాయగా ఐదుగురు ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. ఎమ్మెస్సీ ఎనలిటికల్ కెమిస్ట్రీ 224మంది రాయగా 81మంది ఉత్తీర్ణులయ్యారు. ఎమ్మెస్సీ అప్లైడ్ మ్యాథమెటిక్స్ 48మంది రాయగా 28మంది ఉత్తీర్ణులయ్యారు. ఎమ్మెస్సీ బోటనీ 67మంది రాయగా 41మంది ఉత్తీర్ణులయ్యారు. ఎమ్మెస్సీ బయోకెమిస్ట్రీ 72మంది రాయగా 33మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ 65మంది రాయగా 58మంది, ఎమ్మెస్సీ క్లినికల్ న్యూట్రీషన్ 20మంది రాయగా 20మంది ఉత్తీర్ణులయ్యారు. ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ 111మంది రాయగా 32మంది, ఎమ్మెస్సీ జియాలజీ 8మంది రాయగా ఏడుగురు ఉత్తీర్ణులయ్యారు. ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్ 171మంది రాయగా 92మంది, ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ 691మంది రాయగా 352మంది ఉత్తీర్ణులయ్యారు. ఎమ్మెస్సీ ఫిజిక్స్ 176మంది రాయగా 97మంది ఉత్తీర్ణులుకాగా, ఎమ్మెస్సీ ఫిజికల్ కెమిస్ట్రీ నలుగురు రాయగా ముగ్గురు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అలాగే ఎమ్మెస్సీ జియాలజీ 110మంది రాయగా వీరిలో 41మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే ఎమ్మెస్సీ సెకండ్ సెమిస్టర్ పరీక్షలకు 419మంది రాయగా 212మంది ఉత్తీర్ణత సాధించారు. 4871 మందికి గాను 2828మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

డీడీల చెల్లింపునకు గడువు పెంపు
(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

తాడేపల్లిగూడెం, భీమవరం, పాలకొల్లు పట్టణాల్లో నిర్మిస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన- ఎన్‌టీఆర్ నగర్ ఇళ్ళను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీటిడ్కో ఈఈ సిహెచ్‌వి రామకృష్ణ కోరారు. డిడిలు చెల్లించుకునే గడువు ప్రస్తుతానికి ఈనెల 19వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన వివరించారు.

20న జాతీయ స్థాయి ఏకపాత్రాభినయం పోటీలు

తాడేపల్లిగూడెం టౌన్: తాడేపల్లిగూడెం కళాపరిషత్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఏకపాత్రాభినయం పోటీలను బివిఆర్ కళా కేంద్రంలో ఈనెల 20న నిర్వహించనున్నట్లు పరిషత్ అధ్యక్షులు కోపల్లె శ్రీనివాస్ తెలిపారు. ఎంపిక చేయబడిన 18మంది కళాకారులు వివిధ ఏక పాత్రలను ప్రదర్శిస్తారని ఆయన పేర్కొన్నారు. కళాకారులకు పారితోషికంతో పాటు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇస్తామన్నారు.



కేజ్ కల్చర్‌పై అవగాహన కల్పిస్తున్న మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు ఎస్.అంజలి

ఎర్రకాల్వలో కేజ్ కల్చర్ పరిశీలన

జంగారెడ్డిగూడెం: వేగవరం ఎర్రకాలువ జలాశయంలో ఉన్న కేజ్ కల్చర్‌ను బుధవారం మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు ఎస్.అంజలి పరిశీలించారు. కేజ్ కల్చర్ నిర్మాణంపై పలు సూచనలు చేశారు. మత్స్యకారులతో మాట్లాడి కేజ్‌కల్చర్ చేపల పెంపకం, విత్తనాలు నిలువ చేసే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజ్‌కల్చర్ సరఫరాదారు అగర్వాల్, ఎఫ్‌డీవో మస్తాన్ రామ్‌ప్రసాద్, ఎంపీఈవోలు, సంఘ ప్రెసిడెంట్‌లు, సభ్యులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గోదారిలో దూకిన వ్యక్తి గల్లంతు


బ్రాహ్మణ రేవులో వదిలి వేసిన మోటారు సైకిల్, పాదరక్షలు

ఆరికిరేవుల (కొవ్వూరు) : కొవ్వూరు మండలం ఆరికిరేవుల బ్రాహ్మణ రేవులో ఒక వ్యక్తి గోదావరిలో దూకిన సంఘటన గ్రామస్థులను కలిచి వేసింది. బుధవారం ఉదయం 7.30 సమయంలో గుర్తు తెలియని వ్యక్తి బ్రాహ్మణరేవులో సిల్వర్‌కలర్ ప్యాషన్‌ప్రో బైక్‌పై వచ్చి రేవు వద్ద బైక్, పాదరక్షలు వదిలి ఒక్కసారిగా గోదావరిలోకి దూకేశాడు. స్థానికుల అందించిన సమాచారంతో గ్రామ సర్పంచ్ పాపారావు పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆ వ్యక్తి వదిలిన మోటారు సైకిల్‌ను పోలీసుస్టేషన్‌కు తరలించారు. మోటారుబైక్ నెంబర్‌ప్లేట్ ఆధారంగా వివరాలు సేకరించారు. ఆ బైక్ తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన నూనె సూర్యభాస్కరరావుగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గోదావరిలో గాలింపు చర్యలు చేపట్టారు.

గోదారిలో గల్లంతైన యువకుడు మృతి


ఉపేంద్ర మృతదేహం

ఆత్రేయపురం: కాటన్ బ్యారేజీ వద్ద స్నానం చేస్తుండగా గోదావరిలో పడి గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.తాడేపల్లిగూడెంకు చెందిన గుంజా ఉపేంద్ర (25) అనే యువకుడు హైదరాబాద్‌లో ఓ విద్యాసంస్థలో పనిచేస్తున్నాడు. సెలవులకు ఇంటికి వచ్చిన ఉపేంద్ర తన సన్నిహితుడు అచ్యుతకుమార్‌తో కలిసి కాటన్ బ్యారేజీ సందర్శించారు. మంగళవారం సాయంత్రం గోదావరిలో స్నానమాచరిస్తుండగా ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు. మత్స్యకారుల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం ఉదయం గోదావరిలో మృతదేహం లభ్యమైంది. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ జెమ్స్ రత్నప్రసాద్ తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

లింగపాలెం : చికిత్స పొందుతూ ఒక వ్యక్తి మృతి చెందాడని ధర్మాజీగూడెం పోలీసులు తెలిపారు. మండలంలోని ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన కందుల క్రిజన్‌సన్ (52)గ్రంథాలయంలో ఈ నెల 10వ తేదీన విధులు నిర్వహించి ఇంటికి వెళుతుండగా చింతలపూడి నుంచి ఏలూరు వైపు వెళుతున్న కారు ఢీకొట్టింది. దీంతో క్రిజన్‌సన్ గాయాలపాలైలవడంతో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈ నెల 15వ తేదీ రాత్రి మృతిచెందాడు. మృతుని బార్య దీవెనమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మాజీగూడెం ఎస్‌ఐ క్రాంతికుమార్ కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఏలూరుక్రైం : వేగంగా వెళ్తున్న రైలు నుంచి గుర్తు తెలియని వ్యక్తి జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని గన్నవరం రైల్వేస్టేషన్ సమీపంలో సుమారు 53 సంవత్సరాలు కలిగిన ఒక వ్యక్తి రైలు నుంచి ప్రమాద వశాత్తు జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న ఏలూరు రైల్వే ఎస్‌ఐ పి.సైమాన్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ ఎస్.వి.జాన్సన్ సంఘటనా స్థలానికి బుధవారం వెళ్ళి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వివరాలు తెలిసిన వారు ఏలూరు రైల్వే హెడ్ కానిస్టేబుల్ జాన్సన్, 9441963889 నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

ఏలూరుక్రైం : 16వ నెంబర్ జాతీయ రహదారిపై ఒక వృద్ధుడిని గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో మృతి చెందాడు. దెందులూరునకు చెందిన బొత్స సింహాచలం (60) 16వ నెంబరు జాతీయ రహదారిపై ఉన్న ఒక కాఫీ హోటల్‌లో వాచ్‌మేన్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత దెందులూరు చెక్‌పోస్టు వద్ద గుర్తు తెలియని వాహనం అతనిని ఢీకొని వెళ్ళిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన అతనిని హైవే పెట్రోలింగ్ పోలీసులు ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా కొద్దిసేపటికే మృతి చెందాడు. ఈ సంఘటనపై ఏలూరురూరల్ ఎస్‌ఐ ఎం.వి.సుభాష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ..కారు..బస్సు ఢీ

ఆశ్రం జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదం
ఏడుగురికి తీవ్రగాయాలు
10 మందికి స్వల్పగాయాలు
బాలుడి పరిస్థితి విషమం


బస్సును ఢీకొట్టిన లారీ


ధ్వంసమైన కారు


చికిత్స పొందుతున్న పుష్ప


కాలు విరిగిన లక్ష్మీనాయుడు


తీవ్రగాయాలైన అభి

ఏలూరుక్రైం : అతివేగం వల్ల పెను ప్రమాదం సంభవించింది.అయితే అదృష్టం కొద్దీ ఎవరూ ప్రాణాలు కోల్పోలేదు. గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఏలూరు ఆశ్రం ఆసుపత్రి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గణపవరం మండలం కాశిపాడుకు చెందిన అంజలి పుష్ప(30), ఆమె కుమారుడు అభి(9), కుమార్తె హారిక (11), ఆమె తల్లి మానుకొండ కేతరేణిలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ నలుగురు దెందులూరులో ఉన్న బంధువుల ఇంటికి వెళ్ళేందుకు ఆశ్రం ఆసుపత్రి వద్ద ఆటోకోసం ఎదురు చూస్తున్నారు. అకస్మాత్తుగా ఆగి ఉన్న బస్సు దూసుకురావడంతో వారు గాయాల పాలయ్యారు. వీరిలో అభి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంలో దెందులూరునకు చెందిన సిరిపురం లక్ష్మీనాయుడు (70) కాలు విరిగింది. పొలం పని చేసుకుని ఇంటి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. కాకినాడకు చెందిన ఉడతా వెంకటరమణ (70)కు తీవ్రగాయాలయ్యాయి. ఏలూరు పుష్పలీలా నగర్‌కు చెందిన తాడూరి ఈశ్వర సంజీవరావు కుడి కాలు విరిగిపోయింది. వీరితోపాటు బస్సులో ఉన్న మరికొంతమంది ప్రయాణికులు స్వల్పగాయాలకు గురయ్యారు. తణుకు డిపోకు చెందిన ఆ బస్సు ఏలూరు నుంచి తణుకు వెళ్తున్నది. ఆ బస్సులో 50 మంది ప్రయాణి కులు ఉన్నారు. కారులో ఉన్న నలుగురు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్, క్లీనర్ అక్కడి నుంచి పరారయ్యారు. ఆశ్రం జంక్షన్‌లో ప్రమాదం జరగడంతో ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. సమాచారం అందుకున్న ఏలూరు రూరల్ సీఐ అడపా నాగమురళీ, రూరల్ ఎస్‌ఐ ఎం.వి.సుభాష్, వీఆర్ ఎస్‌ఐ వెంకటేశ్వరరావు, హైవే పెట్రోలింగ్ పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని అంబులెన్సుల ద్వారా క్షతగాత్రులను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మోహన్, అత్యవసర విభాగపు వైద్యులు క్షతగాత్రులకు ప్రాథమిక వైద్యం అందించి ట్రామాకేర్‌లో చేర్పించారు. ప్రమాద సంఘటనపై ఏలూరు రూరల్ ఎస్‌ఐ ఎం.వి.సుభాష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదం ఎలా జరిగిందంటే..

విజయవాడకు చెందిన నలుగురు వ్యాపారులు శ్రీకాకుళంలో పెళ్ళికి వెళ్ళేందుకు కారులో బయలుదేరారు. దశరథ మహేష్ అలియాస్ చిన్న అనే యువకుడు కారుడు నడుపుతున్నాడు. అతివేగంగా నడుపుతూ ఏలూరు సమీపంలోని ఆశ్రం ఆసుపత్రి జంక్షన్ వద్ద ముందువెళ్తున్న పెద్ద హెవీ గూడ్స్ లారీని ఓవర్‌టేక్ చేశాడు. అదే సమయంలో అక్కడ రెండు బస్సులు ఆగి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నాయి. ఎదురుగా బస్సులు ఉండడంతో సడన్ బ్రేక్ వేశాడు. అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న లారీ కారును వేగంగా ఢీ కొట్టడంతో కారు ముందు ఉన్న బస్సును ఢీకొట్టి పక్కకు వెళ్ళిపోయింది. లారీ అదేవేగంతో వెళ్ళి బస్సును బలంగా ఢీకొనడంతో బస్సు రోడ్డుకు అడ్డం తిరిగిపోయింది.ఆ సమయంలో అక్కడే బస్సు కోసం ఎదురుచూస్తున్న వారికి తీవ్రగాయాలయ్యాయి.మరో మోటారు సైకిలిస్టు స్వల్ప గాయాలతో బయట పడగా మోటారు సైకిల్ బస్సు కింద పడి నుజ్జు అయ్యింది.

2.50 లక్షల విలువైన టేకు అక్రమ రవాణా

పోలీసుల స్వాధీనం : ముగ్గురి అరెస్టు


పోలీసులు అరెస్టు చేసిన నిందితులు

ద్వారకా తిరుమల : మండలంలో పలుచోట్ల టేకు దొంగలను దొంగిలించి అక్రమంగా రవాణా చేసి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసి కోర్టుకు పంపి నట్టు ఎస్‌ఐ ఐ.వీర్రాజు తెలిపారు. మండలంలోని దొరసానిపాడు గ్రామానికి చెందిన బంటు మిల్లి సూర్యచంద్రరావు, టి.నర్సాపురం మండలం బొర్రం పాలెం గ్రామానికు చెందిన కలపర్తి మల్లిబాబు, మైదా రవిలు మండలంలో పలు టేకు దుంగలను దొంగిలించి విక్రయించినట్టు తెలిపారు. మండలంలోని సి.హెచ్.పోతేపల్లి, దొరసానిపాడు, రాఘవాపురం గ్రామ పంచాయతీ పరిధిలోగల తూర్ల లక్ష్మీపురం గ్రామంలో రైతుల తోటల్లో ఉంచుకున్న టేకు దుంగలను రాత్రి సమయంలో అపహరించి బంటు మల్లి సూర్యచంద్రరావుకు చెందిన ట్రక్కు ఆటోలో వేసుకుని అక్రమ రవాణా చేస్తూ విక్రయిస్తున్నారు. 2 లక్షల 50 వేల రూపాయలు విలువగల 44 టేకు దుంగలను బుధవారం ట్రక్కు ఆటోలో వేసుకుని వెళ్తుండగా దొరసానిపాడు గ్రామానికి చెందిన వేపాలమ్మ దేవాలయం వద్ద ఆటోను అడ్డుకుని దుంగలను స్వాధీన పర్చుకున్నట్టు తెలిపారు. ఆ ముగ్గురిని అరెస్టు చేసి కోర్టుకు పంపినట్టు ఎస్‌ఐ తెలిపారు.

చెక్‌బౌన్స్ కేసులో ఒకరికి ఏడాది జైలు శిక్ష

ఏలూరుక్రైం : చెల్లని చెక్కు ఇచ్చారనే ఒక ప్రభుత్వ ఉద్యోగిపై నేరం రుజువుకావడంతో ఏడాది జైలు శిక్ష, ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ ఏలూరులోని మొబైల్‌కోర్టు మెజిస్ట్రేట్ ఆర్.వెంకటేశ్వరశర్మ బుధవారం తీర్పు చెప్పారు. కొమడవోలుకు చెందిన కె.జయరాజు వద్ద ఏలూరునకు చెందిన ఇరిగేషన్ శాఖలో లస్కర్‌గా పనిచేస్తున్న బజారు వెంకటేశ్వరావు లక్షన్నర రూపాయలను తన కుటుంబ అవసరాల నిమిత్తం అప్పుగా తీసుకున్నాడు. అప్పు చెల్లించే నిమిత్తం వెంకటేశ్వరరావు తనచెక్కును తీసు కువెళ్ళి జయరాజుకు ఇచ్చాడు.జయరాజు ఆ చెక్కు బ్యాంకులో వేయగా అది చెల్లలేదు. దీంతో ఏలూరునకు చెందిన మాంద్రు రాజేంద్ర అనే న్యాయవాది ద్వారా ఏలూరు మొబైల్ కోర్టులో కేసు వేశారు. ఈ కేసును మేజిస్ట్రేట్ వెంకటేశ్వర శర్మ విచారించారు. వెంకటేశ్వరరావుపై నేరం రుజువుకావడంతో అతనికి ఏడాది జైలు, ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో మూడు నెలలు అదనంగా జైలు శిక్ష అనుభవించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

భీమవరంక్రైం : మనస్తాపానికి గురైన మహిళ పురుగుల మందు సేవించి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడినట్టు వన్‌టౌన్ పోలీసులకు విజయ అనే మహిళ బుధవారం ఫిర్యాదు చేశారు. మాదుగుల విజయ తన భర్తతో కలిసి తెనాలిలో ఉంటున్నది. ఆమె తల్లి రౌతు మణి, ఆమె చెల్లెలు భీమవరంలో ఉంటున్నారు. ఇటీవల విజయ తన భర్తతో కలిసి తన అమ్మమ్మను చూడటానికి భీమవరం వచ్చారు. విజయ తల్లి మణి జేపీ రోడ్డులోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వీపర్‌గా పని చేస్తూ ఒకవ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నదని వద్దని చెప్పినప్పటికీ ఆమె వినడం లేదని విజయ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈనెల 6వ తేదీన తన చెల్లెలితో కలిసి విజయ తల్లి వద్దకు వెళ్ళేసరికి అతను కూడా ఇంటి వద్దే ఉండటంతో అది చూసి వారిద్దరూ అమ్మమ్మ వద్దకు వెళ్ళిపోయారు. కొంతసేపటికి విజయ తల్లి మణి తాను పురుగుల మందు సేవించానని చెప్పడంతో హుటాహుటిన వారు వెళ్ళి ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఈనెల 10వ తేదీన పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె అపస్మారకస్థితిలో ఉందని ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.


రైస్‌మిల్లులో తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

చింతలపూడిలో రైస్‌మిల్లుపై విజిలెన్స్ అధికారుల దాడి

చింతలపూడి : శెట్టివారిగూడెం రోడ్డులో ఉన్న వాసవీ కన్యకాపరమేశ్వరి రైస్‌మిల్లులో జిల్లా విజిలెన్స్ అధికారులు బుధవారం రాత్రి దాడులు జరిపారు. సుమారు 250 క్వింటాళ్ళ ప్రజా పంపిణీ బియ్యం ఉన్నట్టు కనుగొన్నారు. మిల్లు యజమాని ఎస్.ఈశ్వర గుప్తాపై కేసు నమోదు చేసినట్టు అధికారులు తెలిపారు. దాడుల్లో విజిలెన్స్ డీఎస్పీ కె.అనీల్, సీఐ ఎస్. వెంకటేశ్వరరావు, ఎస్‌ఐ కె.సీతారామ్, ఏసీటీవో సి.డి. రాజేంద్రప్రసాద్, హెడ్‌కానిస్టేబుల్ రాధాకృష్ణ, కానిస్టేబుల్ శంకర్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

లింగపాలెం : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టరుని పట్టుకుని సీజ్ చేసినట్టు ధర్మాజీగూడెం పోలీసులు తెలిపారు. మండలంలోని అయ్యప్పరాజుగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టరు తమ్మిలేరు నుంచి అక్రమంగా తరలిస్తుండగా బోగోలు గ్రామంలో పట్టుకున్నట్టు తెలిపారు. ఈ సంఘటనపై ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

రోడ్డుప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఉంగుటూరు : ఉంగుటూరు టోల్‌గేటు వద్ద మంగళవారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. తణుకు పట్టణానికి చెందిన తాడి జగదీష్ తదితరులు ఏలూరులో జరిగే వివాహానికి వెళ్ళేందుకు బయలుదేరారు. ఉంగుటూరు వద్దకు వచ్చేసరికి ముందుగా వెళ్తున్న ఐషర్‌వ్యాన్‌ను కారుఢీకొంది. ఈ ప్రమాదంలో తాడి జగదీష్, దాసి మధు, తాడిజ్యోతులు గాయపడ్డారు. వీరిని హైవే అంబులెన్స్‌లో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

నిధుల కోసం ప్రధానిని కలుస్తా

మంత్రి మాణిక్యాలరావు

- పర్మినెంట్ క్యాంపస్‌లోనే నిట్ మొదటి బ్యాచ్‌కు సర్టిఫికెట్లు
- గూడెం నిట్‌కు దేశంలోనే మంచి స్థానం : ఇన్‌చార్జి డైరెక్టర్ జీఆర్‌సీ రెడ్డి
- విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.. రేపటి నుంచి తరగతులు ప్రారంభం



తాడేపల్లిగూడెం అర్బన్ : నిట్ భవన నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం.. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలుస్తానని దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. పెదతాడేపల్లి నిట్ తాత్కాలిక క్యాంపస్‌లోనూతన బ్యాచ్ విద్యార్థులకు బుధవారం ఓరియంటేషన్ ప్రోగ్రామ్ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాణిక్యాలరావు మాట్లాడుతూ నిట్‌లో చదువుతున్న మొదటి బ్యాచ్‌కు పర్మినెంట్ క్యాంపస్‌లోనే సర్టిఫికెట్లు అందించే విధంగా భవన నిర్మాణాలు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. నిధులు సమీకరణలో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమేనని అంగీకరించారు. దీనిపై కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ప్రకాష్‌జవదేకర్‌తోను.. అవసరమైతే ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసి మాట్లాడతానని చెప్పారు. పర్మినెంట్ క్యాంపస్ నిర్మాణం ఆలస్యమైనా ఇబ్బందులు లేకుండా ఇక్కడ వసతులు కల్పించిన వాసవీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గతేడాది కంటే ఈ సంవత్సరం అడ్మిషన్లు ఎక్కువగా జరిగాయన్నారు. నిట్ కాలేజీలో చదివే అవకాశాన్ని దక్కించుకోవడం ఒక మహాభాగ్యమన్నారు.

మార్కులనే ప్రామాణికంగా తీసుకోవద్దు

వరంగల్ నిట్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ పీజీ శాస్త్రి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యకు పరిపూర్ణత ఇవ్వాలన్నారు. మార్కులనే ప్రామాణికంగా తీసుకోవద్దని, స్కిల్‌ను పెంపొందించుకునే దిశగా అడుగులు వేయాలని సూచించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కొత్తకోణాల్లో ఉత్పత్తులు పెంచాలని విద్యార్థులకు సూచించారు. పరిశోధనాత్మక ఉత్పత్తులను రూపొందించడంతోపాటు కొత్తధనాన్ని పెంపొందించాలన్నారు. రెసిడెన్షియల్ కో-ఆర్డినేటర్ ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ నిట్‌లో సీటు సాధించిన విద్యార్థులు భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా అడుగులు వేయాలని సూచించారు. నిట్ ప్రొఫెసర్లు కె.లక్ష్మారెడ్డి, రెసిడెన్షియల్ ఫ్యాకల్టీ నాగేశ్వరరావు, వాసవీ కాలేజీ డైరెక్టర్ జె.శ్రీహరిరావు, చైర్మన్ గ్రంధి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ సీహెచ్‌ఏఆర్‌కే మూర్తి పాల్గొన్నారు.

మంచి భవిష్యత్ కోసం నిరంతరం శ్రమిస్తూ ఉండాలని సూచించారు.

ఫ్యాకల్టీ విషయంలో రాజీలేదు : నిట్ ఇన్‌చార్జ్ డైరెక్టర్ జీఆర్‌సీ రెడ్డి

సభకు అధ్యక్షత వహించిన ఇన్‌చార్జ్ డైరెక్టర్ జీఆర్‌సీ రెడ్డి మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో నిట్‌ను మంచి నిట్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఇప్పటికే తాడేపల్లిగూడెం నిట్ దేశంలోనే మంచి స్థానంలో ఉందన్నారు. ఆ స్థానాన్ని ఇంకా మెరుగుపరిచే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఫ్యాకల్టీ విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని ఇక్కడ పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్‌ను కొనసాగిస్తామని, అవసరమైతే పర్మినెంట్ ఫ్యాకల్టీని వరంగల్ నుంచి తీసుకువస్తామని డైరెక్టర్ హామీ ఇచ్చారు. కొత్తగా చేరిన విద్యార్థులపై సీనియర్స్ ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

భవిష్యత్ భారత్‌దే



పరిశోధనాత్మకమైన యంత్రాలను తయారు చేయడంలో భాగస్వామిని అవ్వాలని ఉంది. భవిష్యత్తు అంతా భారత్‌దే. ఇక్కడ ఇంజనీర్లు అవకాశాలు లేక విదేశాలకు వెళ్తున్నారు. ప్రభుత్వం అధునాతన పరిశ్రమలను స్థాపిస్తే భవిష్యత్తు అంతా భారత్‌దే.

- ఎస్.రుత్విక్ - మెకానికల్ ఇంజనీర్ (పుణె)



సమావేశానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మాణిక్యాలరావు

కన్‌స్ట్రక్షన్ డిజైనర్‌నవుతా



ఇక్కడ చేరడం ఆనందంగా ఉంది. తాడేపల్లిగూడెం దగ్గర కావడం వల్ల బంధువులను కలుసుకునే అవకాశం ఉంటుంది. దీంతోపాటు విద్యను కూడా పెంపొందించేందుకు మంచి అవకాశం. ఎంటెక్ చేస్తా.. కన్‌స్ట్రక్షన్ డిజైనర్‌గా స్థిరపడాలని ఉంది.

- ఎ.ఎస్.ఎన్.శివానీ - సివిల్ ఇంజనీర్ (రావులపాలెం)

ఆనందంగా ఉంది



మంచి సాఫ్ట్‌వేర్ అయ్యి స్థిరపడాలని ఉంది. తాడేపల్లిగూడెంలోని నిట్‌లో చదవడం ఆనందంగా ఉంది. ఏపీలో నిట్ ఏర్పాటు చేయడం వల్ల నాకు ఈ అవకాశం కలిగింది. ఇక్కడ పరిపూర్ణతగా తీర్చిదిద్దే ఫ్యాకల్టీలు దోహదపడతారు.

- కె.సూరజ్-సీఎస్ఈ (ఒంగోలు)

నిర్మాణ రంగంలో స్థిరపడతా



ఇంజనీరింగ్ విభాగంలో స్థిరపడి కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్‌నవుతా. ఇక్కడ అందించే విద్యతో దేశంలోనే మంచి నిర్మాణ రంగంలో ఉద్యోగం సాధించే దిశగా అడుగులు వేస్తా. దానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతగానో ఉంది.

- పి.సంజీవని-ఈఈఈ (నాందేడ్)

నిర్మాణాల్లో భాగస్వామినవుతా..



దేశానికి సంబంధించిన నిర్మాణంలో భాగస్వామినవుతా. ప్రభుత్వ నిర్మాణాలు, కట్టడాల్లో భాగస్వామ్యం అయ్యే విధంగా వృత్తిలో తీర్చిదిద్దుకుంటా. గుర్తింపు పొందిన ఇంజనీర్‌గా స్థిరపడాలని ఉంది.

- రాకేష్‌కుమార్, సివిల్ ఇంజనీర్ (పట్నా)

మంచి శాస్త్రవేత్తనవుతా..



పరిశోధనలు చేసి మంచి శాస్త్రవేత్తగా అవ్వాలని ఉంది. ఇక్కడ నాకు కావలసిన సీటు దక్కడం ఆనందం కల్గించింది. ఇక్కడ అందించే ఫ్యాకల్టీ ద్వారా మంచి భవిష్యత్తుకు బాటలు వేస్తాను.

- కరిష్మా పండా-ఈసీఈ (భువనేశ్వర్)

ఎలక్ట్రికల్ విభాగంలో పరిశోధిస్తా



ఎలక్ట్రికల్‌కు సంబంధించిన పరిశోధనాత్మక అంశాల్లో శిక్షణ తీసుకుంటా. ఎలక్ట్రికల్ విభాగంలో నూతన పోకడలను పరిశోధనాత్మకంగా కనుగొనేందుకు శిక్షణ పొందుతాను. ఇక్కడ కోరుకున్న సీటు రావడం ఆనందం కలిగించింది.

- పి.జశ్వంత్‌రాజ్ - ఈఈఈ (విజయవాడ)

కెమికల్ ఇంజనీర్‌గా సేవ చేస్తా



మంచి కెమికల్ ఇంజనీర్‌గా స్థిరపడాలని ఉంది. పరిశోధనాత్మక అంశాలపై దృష్టిపెట్టి జీవితంలో దేశానికి సేవ చేయాలని ఉంది. దానికి సంబంధించి ప్రభుత్వం నుంచి ప్రోత్సహం అందించాల్సి ఉంటుంది.

- సురభి శ్రీ - కెమికల్ ఇంజనీర్(బిహార్)

ఆక్టోపస్ అదరహో



● 'స్పాట్' పెడతారు

ఆపరేషన్‌లో శత్రువుల కదలికలను గుర్తించడం కీలకం. ఈ 'స్పాటర్'తో వారి కదలికలను గుర్తిస్తూ.. స్పాట్‌లో తమ కమెండోలకు వైర్‌లెస్‌లో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తారు.



ఇవి పిల్లల బొమ్మలు కాదు. శత్రు స్థావరాల్లోకి వెళ్లి అక్కడి రహస్యాలు పసిగట్టే ఫైబర్ ఆప్టికల్ స్కోప్ నిఘా పరికరాలు.

● గురి తప్పదు



ఆక్టోపస్ వద్ద ఉన్న స్నిపర్ రైఫిల్‌ను పరిశీలిస్తున్న సీఎం. పక్కనే... ఆక్టోపస్ దళపతి సురేంద్ర బాబు. దీనికి అమర్చిన బైనాక్యులర్ కిలోమీటరు దూరంలోని లక్ష్యాన్ని కూడా చూపిస్తుంది.

● పట్టిందంటే ఫట్



ఈ జాగిలాలు వెరీ స్పెషల్. ఉగ్రవాదులపై విరుచుకుపడతాయి. పైగా... ఆయుధం పట్టుకున్న చేతినే తొలుత పట్టుకుంటాయి.

● తూనీగ.. తూనీగ





తూనీగలా రయ్యిమని దూసుకుపోతుంది. వ్యూహాత్మక ప్రాంతాలను చిత్రీకరిస్తుంది.



ఇది బాంబులను నిర్వీర్యం చేసే సిబ్బంది వాడే అత్యాధునిక సూట్. దీని బరువు 28 కిలోలు. దీనిని అరగంటకు మించి ధరించడం దాదాపు అసాధ్యం.

ఉగ్రవాదుల ఏరివేతలో ప్రత్యేక శిక్షణ పొందిన 'ఆక్టోపస్' సిబ్బంది వీరు. బుధవారం మంగళగిరిలో ఏపీ పోలీస్ ప్రధాన కార్యాలయం ప్రారంభం సందర్భంగా తాము వాడే అత్యాధునిక ఆయుధాలను, పలు విన్యాసాలను ప్రదర్శించారు. ఆక్టోపస్ చీఫ్ సురేంద్ర బాబు వాటి గురించి సీఎంకు వివరించారు.

● ఎట్టైనా ఢమాఢమ్!



ఏ రైఫిల్ అయినా... సూటిగా ఉన్న టార్గెట్‌నే హిట్ చేస్తుంది. ఈ 'కార్నర్ షూట్' మోడల్‌తో ఆయుధంతో అటూ ఇటూ ఉన్న లక్ష్యాలనూ ఛేదించవచ్చు.

ఆధునిక ఆయుధాలతో ఆక్టోబస్ బలగాలు చేస్తున్న విన్యాసాలు ఇవి.

ఎలుకల వేట





- పంపిణీకి బ్రొమోడయోలిన్ మందు సిద్ధం
- రేపు ఎలుకల బొరియలు మూసివేత..
- 19న మందు పెట్టేందుకు ప్రణాళిక
- డెల్టాలో 33 మండలాలకు 1,548 కేజీల మందు చేరిక
- లక్షా 99 వేల హెక్టార్లలో మందు పెట్టేందుకు చర్యలు
- నూకలు ఇచ్చే దాతల కోసం వ్యవసాయాధికారుల పాట్లు

(భీమవరం రూరల్/ తాడేపల్లిగూడెం రూరల్) సార్వా సాగులో ఎలుకల నివారణకు వ్యవసాయ శాఖ రంగం సిద్ధం చేసింది. శుక్రవారం ఎలుకలు బొరియలు మూసి వేసి.. శనివారం మందు పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఎలుకల నివారణకు సంబంధించిన బ్రొమోడయోలిన్ 1,548 కేజీల మందు మండలాల వారీగా వ్యవసాయ శాఖ కార్యాలయాలకు చేరాయి. జిల్లాలోని డెల్టా ప్రాంతంలోని 33 మండలాల్లో 542 గ్రామాల్లో ఎలుకల నివారణ మందు అందించనున్నారు. లక్షా 99 వేల హెక్టార్ల సార్వా సాగులో ఉన్న ఎలుకల బొరియల్లో మందు పెట్టించాలన్నదే వ్యవసాయ అధికారుల అంచనా. సామూహికంగా ఎలుకలను నివారించాలని మందు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. సార్వానాట్లు ప్రక్రియ పదిరోజుల క్రితమే పూర్తవడంతో ఎలుకల నివారణకు మంచి మార్గమని, ఇప్పుడు పూర్తిస్థాయిలో నివారిస్తే ఎలుకల వల్ల పంటనష్టం చాలావరకు ఉండదనే అంచనా వేస్తున్నారు.



భీమవరం వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఉన్న ఎలుకల మందు

మందు ఓకే..
నూకలు, నూనె కోసం వెదుకులాట

ఎలుకల నివారణకు ఎలుకల మందు బ్రొమోడయోలిన్ మాత్రమే ప్రభుత్వం అందిస్తున్నది. ఆ మందును నూకలు, నూనెతో కలిపి రైతులకు అందించాలి. అయితే నూకలు, నూనె మాత్రం అందించకపోవడంతో ఏటా మాదిరిగానే ఈసారి నూకల కోసం వ్యవసాయాధికారులు దాతలను వెతకాల్సి వస్తోంది. దీంతో రెండు రోజులుగా నూకలు ఇచ్చే దాతల కోసం వ్యవసాయాధికారులు వెతుకులాట మొదలెట్టారు. ఎలుకల మందు పంపిణీకి ఏకంగా 74 టన్నుల నూకలు జిల్లా మొత్తం మీద అవసరం ఉంటుంది. నూనెకు వచ్చే సరికి పంచాయతీ నిధులతో గ్రామానికి వచ్చి రూ.3 వేలు కేటాయిస్తే ఎలుకల మందుల్లో కలిపే అవకాశం ఉంటుంది. పంచాయతీ ఆదాయం బాగుంటే ఇస్తారు. ఆదాయం లేని పంచాయతీలు వెనుకడుగు వేస్తున్నాయి. దీంతో వ్యవసాయ అధికారులు కొంత ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. నూనె, నూకలు ప్రభుత్వం నుంచి వస్తే ఏ ఒత్తిడి లేకుండా ఎలుకల మందు పంపిణీ జరుగుతుంది.

రెండు రోజులు ఏం చేయాలి ?

మొదటి రోజు ఎలుక కన్నాలను గుర్తించి మట్టితో కప్పేయాలి. రెండో రోజు కన్నాలలో బ్రొమోడయోలిన్ విషపు ఎర పొట్లాన్ని ఉంచాలి. పదో రోజు తెరవబడిన కన్నాల్లో మళ్లీ విషపు ఎర ఉంచాలి. పదిహేనో రోజు తెరవబడిన కన్నాలను లెక్కించి కార్యక్రమ ఫలితాలను విశ్లేషించుకోవాలి.

జాగ్రత్తలు ఇలా...

ఎర కలిపే ముందు చేతులకు రబ్బరు తడుగు తప్పక వేసుకోవాలి. కన్నాలకు ఒక ఎర పొట్లం మాత్రమే ఉంచాలి. ఎలుక మందు విషపూరితం కావడంతో రైతులు విరుగుడు మందు విటమిన్-కే1 అందుబాటులో ఉంచుకోవాలి. ఎర మందును ఇంటి వద్ద లేదా పశువుల కొట్టాలలో ఉంచకుండా జాగ్రత్తపడాలి. వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తూ సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం చేపట్టాలి.



కరపత్రాలను విడుదల చేస్తున్న మంత్రి మాణిక్యాలరావు

కరపత్రం ఆవిష్కరణ

సామూహిక ఎలుకల నిర్మూలన కరపత్రాన్ని తాడేపల్లిగూడెంలో బుధవారం మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ గౌషియాబేగం ప్రారంభించారు.

'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?

1. **2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?**
ఎ) పుల్లెల గోపిచంద్ బి) వీరేన్ రస్కిన్హ
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా

2. **భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?**
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే

3. **కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?**
ఎ) ఊహూరు కెన్యాట్ట బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమ్ కెన్యాట్ట డి) మవాయి కిబాకి

4. **2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?**
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13

5. **కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?**
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహలని డి) అదూర్ గోపాలకృష్ణన్

6. **2017లో లండన్ వేదికగా జరిగిన 'ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్' జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?**
ఎ) నీరజ్ చోప్రా బి) దవింద్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్

7. **ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?**
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9

8. **పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్' ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?**
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ

9. **పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే 'ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెపై)' కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?**
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యాన

10. **2017 నవంబరు 28న జరిగే 'ప్రపంచ భాగస్వామ్య సదస్సు'కు ఆతిథ్యమిస్తున్న నగరం?**
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్


11. **మసూమా ఎబ్టేకర్, మౌలావర్ధి అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?**
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్

12. **పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన చైర్మన్?**
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్

13. **కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం 'ఈ-శక్తి' అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?**
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్

14. **'BIMSTEC' కి సంబంధించి సరైనది?**
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ

15. **2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?**
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) న్యేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. **అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?**
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్

17. **2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?**
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్

18. **2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' సందర్భంగా 'గజయాత్ర' ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. 'ఏనుగుల దినోత్సవం' ఎప్పుడు?**
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. **అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన 'క్యూరియాసిటీ' రోవర్ ఏ దేశానికి చెందింది?**
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా

20. **2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?**
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి

21. **పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?**
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభాసేన్ డి) మృదులాసిన్హా

22. **2017 ఆగస్టు 9, 10 తేదీల్లో 'ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్'ను నిర్వహించిన నగరం?**
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా

23. **'భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
డి) సిసిలి(ఇండోనేషియా)

24. **కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో 'జనగణమన'కు దర్శకత్వం వహించింది?**
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్

25. **2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?**
ఎ) ఐఎన్ఎస్ మిత్ర బి) ఐఎన్ఎస్ మౌర్య
సి) ఐఎన్ఎస్ శౌర్య డి) ఐఎన్ఎస్ సుచిత్ర

26. **2017కి గాను 'ద హ్యూగో అవార్డు' పొందిన నవల 'ద ఒబిలిస్క్ గేట్' రచయిత?**
ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్

27. **2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?**
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్

28. **కుష్ఠు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన 'రూత్‌పౌ'ని ఏ దేశంలో మరో 'మదర్ థెరిసా'గా వ్యవహరిస్తున్నారు?**
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్

29. **కజకిస్థాన్ రాజధాని ఆస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?**
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్

30. **'దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన'లో భాగంగా కేంద్రం ప్రారంభించిన 'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?**
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం

31. **ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?**
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్

32. **SATH(సస్టైనయిబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?**
ఎ) కర్ణాటక బి) అసోం సి) హర్యాన డి) ఉత్తరప్రదేశ్

33. **SATH కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?**
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్

34. **ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం 'సంకల్ప్ సె సిద్ధి' అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?**
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం

35. **ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?**
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింఘ్ వాఘేలా డి) అమిత్‌షా

36. **ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?**
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)

37. **ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను 'ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు'కి ఎంపికైనది?**
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్

38. **17 దేశాలు పాల్గొన్న 'హర్ట్ ఆఫ్ ఆసియా' 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) ఆస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)

39. **ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?**
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989

40. **భారత్‌లో తొలిసారి 'విపత్తు నిర్వహణ సంస్థ'ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?**
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యాన)

41. **2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?**
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)

42. **యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?**
ఎ) బీ మై ఐస్ బి) విర్గో సి) వాచ్ డి) లిటిల్ వండర్

43. **ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన 'టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం'లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?**
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్

44. **భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?**
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు

		13) డి	21) బి	29) డి	37) డి
		14) డి	22) ఎ	30) సి	38) డి
1) సి	7) బి	15) డి	23) ఎ	31) డి	39) ఎ
2) బి	8) డి	16) బి	24) సి	32) సి	40) ఎ
3) ఎ	9) సి	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ
4) డి	10) డి	18) డి	26) బి	34) బి	42) సి
5) ఎ	11) ఎ	19) డి	27) బి	35) సి	43) డి
6) బి	12) బి	20) సి	28) ఎ	36) బి	44) డి

ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహూలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applications) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64
2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5
3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27
4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం
5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం
6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బొర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ
7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్
8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అసోం డి) పశ్చిమ బెంగాల్
9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు
10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ
11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు
12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950
13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ




సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్
15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక
16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు



18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983
19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68
20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002
21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ
22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు
23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి
24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి
25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్
27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో
28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్
29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి
30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున
31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్
32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం
33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు
34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప
35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు
36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ
37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప
38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్
39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్
40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజీఎన్‌టీయు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజీఎన్‌టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

సూపరింటెండెంట్ శ్రీనివాస్‌కు ఘన సత్కారం

కామవరపుకోట : ప్రభుత్వ ఉద్యోగిగా ఉత్తమ సేవలు అందించి కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పొందిన మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ పావులూరి శ్రీనివాస్ ఆదర్శ ఉద్యోగి అని జడ్పీటీసీ గంటా సుధీర్‌బాబు, ఎంపీపీ మద్దిపోటి సుబ్బలక్ష్మి ప్రశంసించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు నాయకులు మద్దిపోటి నాగేశ్వరరావు, ఎంపీటీసీ గంటా మాధవరావు, ఎంపీడీవో జి.ఆర్.మనోజ్, ఎంఈవో సుబ్బారావు, తహసీల్దారు నరసింహరాజు, ఉప సర్పంచ్ సూర్యనారాయణ, ఎంపీటీసీ సుబ్బారావు పాల్గొన్నారు.

ఉద్యోగి స్వరం



ఉపాధ్యాయులకు పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలి

నగరం శ్రీనివాసరావు
ఏపీటీఎఫ్ శాఖ మండలాధ్యక్షుడు, లింగపాలెం

ఉపాధ్యాయులకు పీఆర్‌సీ బకాయిలను వెంటనే చెల్లించాలి. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే విడుదల చేయాలి. నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్నే అమలు చేయాలి. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించ కూడదు. ఆ ప్రభావం విద్యాబోధనపై పడకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి. సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం పట్టించుకోనట్టు వ్యవహరించడం సరికాదు. ఇప్పటికైనా బకాయిలు తక్షణమే చెల్లించేలా చర్యలు చేపట్టాలి.

● లింగపాలెం

ప్రయాణం.. నరకమే..

- నాణ్యత కొరవడిన రోడ్లు
- ప్రయాణికులకు, స్థానికులకు తప్పని ఇక్కట్లు

చింతలపూడి : మండలంలో రహదారులకు కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని చెబుతున్నప్పటికీ ఇంకా సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. అవసరం ఉన్న చోట ప్రాధాన్యం లేదు. వేసిన చోట మూడు నెలలకే గోతులు పడి అవినీతి కూపాల్లా కనిపిస్తున్నాయి. కోట్లు ఖర్చు చేస్తున్నా రోడ్లపై అజమాయిషీ లేదు. నాణ్యత కొరవడింది. కొద్దిపాటి వర్షం పడితే చాలు కొత్త రోడ్లు సైతం గోతులు పడుతున్నాయి. ఆర్అండ్‌బీ శాఖగాని, పంచాయతీరాజ్ శాఖగాని కనీసం చిన్న గోతులు పడినప్పుడు వాటిని మరమ్మతులు చేస్తే రోడ్లు పాడయ్యే అవకాశం తక్కువ. ఇవి పెద్ద గోతులుగా మారి ప్రజలకు అసౌకర్యం కలిగించడమే కాకుండా ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఈ శాఖలు ప్రతిపాదనలు పంపి కొత్త రోడ్లు మంజూరైతే కాంట్రాక్టర్‌తో పనులు చేయించడమే తమ పని అనేట్టుగా వ్యవహరిస్తున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. 13 ఏళ్లుగా పట్టాయిగూడెం రోడ్డు వైపు అధికారులు చూసిన దాఖలాలు కనిపించలేదు. మండల రోడ్ల పరిస్థితిని ఆంధ్రజ్యోతి క్లిక్‌మనిపించిన దృశ్యాలు ఇలా..



అధ్వానంగా నామవరం రోడ్డు


శెట్టివారిగూడెం గ్రామంలో రోడ్డు గోతులమయం


పాత చింతలపూడి రోడ్డు


పట్టాయిగూడెం రోడ్డు దుస్థితి


అధ్వాన్నంగా ఉన్న మల్లేశ్వరం రోడ్డు

నంద్యాలలో వైసీపీ విజయం ఖాయం

వైసీపీ నాయకుడు కోటగిరి శ్రీధర్

కామవరపుకోట : నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ విజయం సాధిస్తుందని ఏలూరు పార్లమెంటు వైసీపీ నాయకుడు కోటగిరి శ్రీధర్ అన్నారు. గురువారం కామవరపుకోటలో జరిగిన వైసీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార టీడీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా వైసీపీ విజయం సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీకి నంద్యాల ప్రజలు విజయ కానుక ఇవ్వనున్నారని చెప్పారు. టీడీపీ నాయకులు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా ఇష్టానుసారంగా ఇతర పార్టీలపై విమర్శలు చేయడంతోపాటు కులాలను రెచ్చగొట్టేలా ప్రవర్తించడం ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు మిడతా రమేష్‌బాబు, కరుటూరి బాలస్వామి, ఎన్.సాగర్, పండు జగదీష్, జానీ పాల్గొన్నారు.


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కోటగిరి శ్రీధర్

మంత్రి ఆదినారాయణ వ్యాఖ్యలపై

ఎమ్మార్పీఎస్ ఫిర్యాదు

చింతలపూడి : దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు దళిత నాయకులు ఎ.సుబ్బారావు తెలిపారు. మంత్రి పదవిలో ఉండి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మారుమూడి ధామస్ మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సామాజిక హక్కుల వేదిక మంత్రి వ్యాఖ్యలను ఖండించి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.



● గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి (భారత్) గ్యాస్ ఏజెన్సీ గురువారం గ్యాస్ సరఫరా చేసే ప్రాంతాలు..

బోయగూడెం, భట్టువారిగూడెం, నాగిరెడ్డిగూడెం, మారుతీనగర్, నందమూరికాలనీ, పాతచింతలపూడి, సమ్మెటవారిగూడెం, గాంధీనగర్, మోడల్‌కాలనీ, కామవరపుకోట, కొత్తూరు.

● గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు
08823 - 222340,223655,223440
ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

● చింతలపూడి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి	: 98856 65001
కామవరపుకోట	: 98662 37516
లింగపాలెం	: 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీరత్న	లై
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	జయ జానకి నాయక


కృష్ణాష్టమి పోటీల విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎంపీటీసీ సుబ్బారావు

ఉట్టి పోటీ విజేతలకు బహుమతులు

కామవరపు కోట : శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకుని కామవరపుకోట పంచాయతీ కొత్తపేట బీసీ కాలనీలో జరిగిన ఉట్టి పోటీ ఉత్సవాలలో విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. ఎంపీటీసీ చిలుకూరి సుబ్బారావు విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో యువత పాల్గొనాలన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన గార్లపాటి వృద్వీకి గ్యాస్ కుక్కర్‌ను బహుమతిగా అందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన సాయికి ఇస్త్రీ పెట్టెను, కన్సోలేషన్ బహుమతిగా లోకేష్‌కు, నాగసాయికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గంగాధరరావు, మధు, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు

● ఎమ్మెల్యే సుజాత చింతలపూడి వెలుగు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు.

● చింతలపూడి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు ఏపీయూడబ్ల్యూజే 60వ వార్షికోత్సవం జరుగుతుంది.

గిరిజన తండాల్లో అభివృద్ధి శూన్యం

లంబాడీ హక్కుల పోరాట సమితి మండల నాయకుడు నాగేశ్వరరావు

చింతలపూడి : గిరిజన తండాల్లో అభివృద్ధి శూన్యమని లంబాడీ హక్కుల పోరాట సమితి మండల నాయకులు ఈ.నాగేశ్వరరావు ఆరోపించారు. బుధవారం చింతలపూడిలో జరిగిన మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన తండాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, కనీసం బస్సులు కూడా తిరగడం లేదని ఆరోపించారు. తండాల్లో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు కేటాయించి సిమెంటు రోడ్లు వేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. డ్రెయినేజీ వ్యవస్థ అభివృద్ధిపర్చాలని కోరారు. డాక్టర్ బి.రాంబాబునాయక్, డి.కీన్యానాయక్ మాట్లాడుతూ జిల్లా లంబాడీ సంక్షేమ సంఘం అనుబంధ కార్యవర్గ ఎన్నికలు సెప్టెంబర్ 10న జరుగుతాయన్నారు.

అంజనాపురం పాఠశాలకు కుర్చీలు అందజేత

చింతలపూడి : గణిజర్ల పంచాయతీలోని అంజనాపురం ఎంపీపీ పాఠశాలకు బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిట్లూరి హనుమంతరావు, రత్నకుమారి దంపతులు కుర్చీలు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.ఎస్.ఎన్.గాంధీ మాట్లాడుతూ పుట్టిన రోజు వేడుకలు, వివాహ వార్షిక వేడుకలకు ఖర్చుచేసే నగదును సేవా కార్యక్రమాలకు వినియోగించాలన్నారు. అంజనాపురం పాఠశాల స్థలదాత అయిన హనుమంతరావు దంపతులు పర్నీచర్ సహాయం చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ సభ్యులు సుధాకర్, శివాజీ, గోలి చంద్రశేఖరరెడ్డి, పి.వెంకటేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేటి కలెక్టర్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలి

చింతలపూడి : గరగపర్రు దళితులపై విధించిన సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలని, ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ గురువారం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ మండల నాయకుడు కె.గురవయ్య డి.కృష్ణ, కె.శ్రీనివాసరాజు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించకుండా సాగతీస్తుందని ఆరోపించారు.

ఆంధ్రజ్యోతి
దెందులూరు
13
గురువారం 17 ఆగస్టు 2017
దెందులూరు । పెదపాడు । పెదవేగి

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

పెదవేగి : పెదవేగి మండలం గార్లమడుగు పంచాయతీ వెంకటకృష్ణాపురంలో శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా 250మందితో కోలాటం ప్రదర్శన చేశారు. దాదాపు 3గంటలపాటు చేసిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. పెదవేగి సొసైటీ అధ్యక్షుడు ఉండవల్లి వెంకటరావు, తాతా సత్యనారాయణ, కొల్లి సత్యనారాయణచౌదరి, మేడికొండ సీతారామదాసుతోపాటు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కోలాటం నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని, కోలాటాన్ని తిలకించారు. చివరగా కృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారిని మధ్యలో ఉంచి, గోపికల పాత్రధారులు చేసిన బృందావన నృత్యం విశేషంగా ఆకట్టుకుంది.

అందరికీ గృహం.. అదే టీడీపీ లక్ష్యం...

గృహనిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రభాకర్

పెదవేగి : ప్రతి కుటుంబానికి గూడు కల్పించాలన్నదే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదవేగి మండలం కొప్పాకలో 29మంది ఇళ్ళ సముదాయానికి ప్రభాకర్ బుధవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత ఇల్లు అనేది ప్రతివారి కల అని, కానీ చాలామంది ఆర్థికపరమైన ఇబ్బందులతో సొంతింటి కలను నిజం చేసుకోలేరని, అలాంటివారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. అర్హులైన ప్రతివారికి ఇంటిస్థలం ఇవ్వడంతోపాటు ఇంటినిర్మాణానికి అవసరమైన రుణాన్ని కూడా అందిస్తామని ఆయన తెలిపారు. ఇంటిస్థలం తీసుకున్న లబ్ధిదారులు ఖచ్చితంగా ఇంటి నిర్మాణం చేపట్టవలసినదేనని, ఎవరైనా ఇంటి స్థలం తీసుకుని, ఇంటి



పెదవేగి మండలం కొప్పాకలో గృహ సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

నిర్మాణం చేయకపోతే ఆ స్థలాన్ని వేరొకరికి కేటాయిస్తామని ఆయన హెచ్చరించారు. ఇంటి నిర్మాణం చేయడం లేదంటే అతనికి వేరొకచోట ఇల్లు ఉన్నట్లే లెక్క అని, దీన్ని దృష్టిలో పెట్టుకుని, ఇంటి అవసరం ఉన్నవారినే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని ఆయన సూచించారు. కొప్పాకలో చేపట్టిన గృహ సముదాయాన్ని వచ్చే నవంబరు నెలకల్లా పూర్తిచేయిస్తామని, ఆపై సంక్రాంతిని లబ్ధిదారులు కొత్త ఇంటిలో ఆనందంగా జరుపుకునేలా చూస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇళ్ళ నిర్మాణంలో లబ్ధిదారులతోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు సహకారం అందించాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య, గ్రామ సర్పంచ్ గిరిడి అచ్చిబాబు, సొసైటీ అధ్యక్షులు చల్లగొళ్ళ వెంకటేశ్వరరావు, బొప్పన సుధాకర్, ఎంపీటీసీ సభ్యురాలు పామర్తి వీరవెంకమ్మ, పార్టీనాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగి స్వరం



కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

కొత్తూరి విమలారావు
కాంట్రాక్టు ఉద్యోగి, సకలకొత్తపల్లి

26 ఏళ్లుగా వివిధ పంచాయతీ కార్యాలయాల్లో పార్ట్‌టైం జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్నాం. ఉద్యోగం తాత్కాలికమైనా పంచాయతీ కార్యక్రమాల్లో పూర్తి స్థాయి బాధ్యతలు నిర్వహించాల్సి వస్తోంది. ఉద్యోగ బాధ్యతలు ఎక్కువ.. వచ్చే జీతం తక్కువ కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇదేవిధంగా పనిచేస్తున్న మాలో ఎక్కువ మంది పదవీ విరమణ వయసు వచ్చినా ఉద్యోగాలు మాత్రం పర్మినెంట్ కాలేదు. సీనియార్టీ దృష్టిలో పెట్టుకుని పంచాయతీ కార్యాలయాల్లో పార్ట్ టైంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న వారిని రెగ్యులర్ చేయాలంటూ పలుమార్లు ప్రభుత్వానికి వినతిపత్రాలను అందజేశాం. ఈ సమస్యను పరిష్కరించాలి.

● పెదపాడు

కౌలు రైతులను ఆదుకుంటాం..

● **వ్యవసాయాధికారి గద్దే రమేష్**

పెదపాడు : అర్హత గల కౌలురైతులకు కౌలు గుర్తింపు కార్డులు అందజేయడంతో పాటుగా వారికి బ్యాంకుల నుంచి రుణాలు అందేలా.. ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పెదపాడు మండల వ్యవసాయాధికారి గద్దే రమేష్ తెలిపారు. వ్యవసాయాధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా గ్రామ సభలను నిర్వహించడంతో పాటుగా కౌలు గుర్తింపు కార్డులు పొందడం వల్ల కలిగే లాభాలను వివరించారన్నారు. అర్హులందరికీ గుర్తింపు కార్డులను అందజేశామని, కౌలు రైతులు సంఘాలుగా ఏర్పడి బ్యాంకుల నుంచి పంట రుణాలను పొందవచ్చన్నారు. బ్యాంకులు కౌలురైతులకు నేరుగా రుణాలను అందజేస్తాయని, అతితక్కువ వడ్డీకి రుణాలను పొంది పంటలను సాగు చేయడం ద్వారా ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడవచ్చునని ఏవో రమేష్ అన్నారు. ప్రైవేటు వ్యక్తుల వద్ద రుణాలను పొంది అప్పుల ఊబిలో కూరుకు పోవద్దని సూచించారు. కౌలురైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలుగా సహకారాన్ని అందజేస్తోందని, వారికే నేరుగా బ్యాంకు రుణాలను ఇప్పించడంతో పాటుగా ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటల నష్టం ఏర్పడినప్పుడూ ప్రభుత్వం అందించే నష్టపరిహారాన్ని కౌలురైతు ఖాతాలోనే జమ చేయడం జరుగుతుందన్నారు. అర్హత ఉండి ఇప్పటికీ కౌలు గుర్తింపు కార్డు పొందని రైతులు ఎవరైనా ఉంటే వ్యవసాయశాఖ కార్యాలయానికి వచ్చి వాటిని పొందాలని సూచించారు.



గోపన్నపాలెంలో లబ్ధిదారులకు బీసీ కార్పొరేషన్ రుణాలు అందిస్తున్న టీడీపీ నేతలు

ఉపాధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

దెందులూరు : ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని సక్రమంగా బ్యాంకులకు చెల్లించి మరింత మందికి రుణాలు అందేలా చూడాలని దెందులూరు మండల టీడీపీ అధ్యక్షుడు మాగంటి నారాయణప్రసాద్(మిల్లుబాబు) అన్నారు. బుధవారం గోపన్నపాలెం పంచాయతీ పరిధిలో గాలాయిగూడెం సహకార సంఘం బ్యాంకు అధ్యక్షుడు తుంగా రాము ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ రుణాలను సర్పంచ్ మాగంటి తారకదుర్గ, ఉప సర్పంచ్ ఉదయలక్ష్మి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ ఉపాధ్యక్షుడు ఎం. సత్యనారాయణ, పసుమర్తి శ్రీను, చందు, ఎంపీటీసీలు విరలేశ్వరి, లక్ష్మి పాల్గొన్నారు.



సమావేశంలో గౌడ సంఘం నాయకులు

కుల సంఘాలను మంచికి వినియోగించుకోవాలి

● **కూచింపూడిలో గౌడ సంఘం సమావేశంలో నాయకులు**

పెదవేగి : కుల సంఘాలు ఉండటం మంచిదేనని, అయితే వాటిని మంచి పనులకు ఉపయోగపడేలా చూడాలని గౌడ సంఘం జిల్లా కన్వీనర్ శిరిబత్తిన రామ్మోహన్ తెలిపారు. సర్దార్ గౌతులచ్చన్న జయంతిని పురస్కరించుకుని పెదవేగి మండలం కూచింపూడిలో బుధవారం గౌడ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ మాట్లాడుతూ 1975వరకు గౌడకులస్తులు ఓసీలుగా చలామణి అయ్యేవారన్నారు. నాటి ముఖ్యమంత్రి టి.అంజయ్య కృషి ఫలితంగా 1975 మార్చి 14నుంచి బీసీలుగా మారారని ఆయన చెప్పారు. బీసీల జాబితాలో గౌడకులస్తులకు చోటు దక్కినా లభించని రిజర్వేషన్లు గౌతు లచ్చన్న, నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుల కృషితో సాకారమయ్యాయన్నారు. అంజయ్య కల్లుగీత ఫెడరేషన్ అభివృద్ధికి గ్రామంలో 5 ఎకరాల భూమిని కేటాయించి, అందులో తాటిచెట్ల పెంపకానికి చర్యలు తీసుకున్నారని ఆయన చెప్పారు. కులం అనేది అభివృద్ధికి బాసటగా నిలవాలని, అప్పుడే సమాజం అభివృద్ధి పథాన నిలుస్తుందన్నారు.

నేటి నుంచి స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

పెదపాడు : నిరుద్యోగ యువతకు వివిధ బ్యాంకుల ద్వారా సబ్సిడీపై రుణాలను అందజేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఇంటర్వ్యూలను గురువారం నుంచి నిర్వహించనున్నారు. ఈ నెల 17నుంచి 26వ తేదీవరకు ఆయా బ్యాంకుల పరిధిలోని గ్రామాల వారీగా పెదపాడు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పెదపాడు ఎంపీడీవో ఎస్. ఆశీర్వాదం తెలిపారు. 17న అప్పనవీడు గోదావరి గ్రామీణ బ్యాంకు పరిధి అప్పనవీడు, ఏపూరు గ్రామాలు, ఎస్‌బీఐ పెదపాడు బ్యాంకు పరిధిలో పెదపాడు, సత్యవోలు, కొత్త ముప్పర్రు, వసంతవాడ, సకలకొత్తపల్లి, పునుకొల్లు, తోటగూడెం, వీరమ్మకుంట, ఏపూరు, కొణికి, ముప్పర్రు గ్రామాలకు, 18న గోదావరి గ్రామీణ బ్యాంకు నాయుడుగూడెం బ్యాంకు పరిధిలో నాయుడుగూడెం, సత్యవోలు, గుడిపాడు, పెదపాడు, సకలకొత్తపల్లి గ్రామాలు, సెంట్రల్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏలూరు పరిధిలో వీరమ్మకుంట, ఆంధ్రాబ్యాంకు వసంతవాడ పరిధిలో వసంతవాడ, రాజుపేట, సత్యవోలు, గోగుంట, పెదపాడు, తోటగూడెం, పునుకొల్లు, వడ్డిగూడెం గ్రామాలు, 19న అలహాబాద్ బ్యాంకు ఏలూరు పరిధిలో వట్లూరు, సత్యవోలు గ్రామాలు, 20న ఎస్‌బీఐ వట్లూరు పరిధిలో వట్లూరు, అప్పనవీడు, కలపర్రు, కొక్కిరపాడు, గోగుంట గ్రామాలు, 21న ఇండియన్ బ్యాంకు పెదపాడు పరిధిలో నాయుడుగూడెం, పెదపాడు, సత్యవోలు తదితర గ్రామాల్లోను ఇవి జరుగుతాయన్నారు.

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత



పెదపాడులో మొక్కలు నాటుతున్న సర్పంచ్ ఏసుకుమారి

పెదపాడు : పర్యావరణ పరిరక్షణకు అవసరమైన మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ద్వారా ప్రకృతి సమతుల్యత ఏర్పడేలా కృషి చేయాలని పెదపాడు గ్రామ సర్పంచ్ ఖండవల్లి ఏసుకుమారి అన్నారు. పెదపాడు గ్రామంలో పంచాయతీ సిబ్బంది, గ్రామ సమాఖ్య సిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మామిడి పండ్ల మొక్కలతో పాటుగా వేప వంటి మొక్కలను రోడ్లకు ఇరువైపులా నాటి వాటి సంరక్షణకు చుట్టూ కంచెను ఏర్పాటు చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.

ఉత్తమ అధికారికి అభినందనలు



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఉపాధి అసిస్టెంట్ సత్యనారాయణ

దెందులూరు : జాతీయ ఉపాధి హామీ పథకంలో జిల్లాలోనే చల్ల చింతలపూడి గ్రామంలో ఎక్కువ మందికి పనులు కల్పించడంతో పాటు సక్రమంగా రికార్డులు నిర్వహించినందుకు జిల్లా ఉత్తమ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌గా దెందులూరు మండలం చల్లచింతలపూడి శివారు తిమ్మన్న గూడెం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ నర్రావుల వీర వెంకట సత్యనారాయణ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ పి. సుశీల, జడ్పీటీసీ సభ్యురాలు సక్కుకుమారి, ఉపాధి ఏపీవో పాటి కిషోర్ సత్యనారాయణను అభినందించారు.



విద్యార్థులు బూట్లు, ఐడీ కార్డులు, బెల్టులు అందిస్తున్న నేతలు

విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

దెందులూరు : విద్యార్థులు బాగా చదివి అభివృద్ధి చెందాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతోపాటు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు సైతం అందిస్తున్నారని దెందులూరు మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు మోతుకూరి నాని అన్నారు. బుధవారం శ్రీరామవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కార్యదర్శి కామిరెడ్డి ధర్మచౌదరి, మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణతో కలిసి రూ. 35 వేల సొంత నగదుతో కొనుగోలు చేసిన బెల్టు, ఐడీ కార్డు, బూట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ ఇలాంటి దాతలు ఉండడం వలన విద్య మరింత వ్యాప్తి చెందుతుందని, దాతల సహకారాన్ని మరువకూడదని అన్నారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు మోతుకూరి లక్ష్మయ్య, ఉపాధ్యాయులు రత్నరాజు, పలువురు ఉన్నారు.



కండ్రిగ నరసింహాపురంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు

చురుగ్గా భూగర్భ డ్రెయిన్ నిర్మాణం

దెందులూరు : ముప్పవరం శివారు కండ్రిగ నరసింహాపురం గ్రామంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రూ.90 లక్షలతో గ్రామమంతా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకున్నామని ముప్పవరం సర్పంచ్ పుచ్చెర్లపాటి పాటేశ్వరరావు అన్నారు. బుధవారం కండ్రిగ నరసింహాపురంలో ఎమ్మెల్యే చింతమనేని నియోజకవర్గ నిధులతో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులను సర్పంచ్ పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలతో పనులు జరిగేలా చూస్తున్నామని తెలిపారు. ఆయన వెంట పలువురు టీడీపీ నేతలు ఉన్నారు.

బిషప్ జాన్ ములగాడకు ఘన నివాళి

పెదవేగి : పెదవేగి మండలం దుగ్గిరాలలోని సెయింట్ జోసఫ్ దంతవైద్య కళాశాల వ్యవస్థాపక చైర్మన్, ఏలూరు పీఠాధిపతి బిషప్ జాన్ ములగాడ 9వ వర్ధంతిని దంతవైద్య కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వికార్ జనరల్ ఫాదర్ గాబ్రియేల్, కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ నెల్లి జార్జి బిషప్ జాన్ ములగడ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.స్లీవరాజు, ఫాదర్ బల్తజార్ తదితరులు పాల్గొన్నారు.

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!

వెంగళప్ప : అవును

టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.

వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.

టీచర్ : మరి!

వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంల ▸ ....
2. ప్రయంళ ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?

చుక్కలు కలపండి



టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

రంగులు వేయండి





10,000 ఆమ్లెట్ ఫెస్టివల్

ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్ దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.



ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3.నయనం
జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR
కొంటె ప్రశ్న : నీళ్లే ఉంటాయి.

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

దారి కనుక్కోండి





ఆరుళ్ళలో తవ్వేశారు.. వదిలేశారు..

డ్రెయిలేజీ పనులు!



నిలిచిన డ్రెయినేజీ పనులు

ముందుకు సాగని భూగర్భ డ్రెయినేజీ పనులు - 101 గ్రామాలకు మంజూరు

- జిల్లా వ్యాప్తంగా 60 గ్రామాల్లో ప్రారంభం - 41 గ్రామాల్లో ఊసేలేదు

- నిధులే కారణం - కాంట్రాక్టర్ల వెనకడుగు - వేధిస్తోన్న అవుట్‌లెట్ సమస్య

తాడేపల్లిగూడెం రూరల్ : స్వచ్ఛ భారత్ దిశగా అడుగులు వేస్తున్న పశ్చిమలో భూగర్భ డ్రెయినేజీ పారడంలేదు. పనులు ప్రారంభమైనా పూర్తికాక మధ్యలోనే కొన్ని పనులు నిలిచిపో తుంటే మరికొన్ని పనులు ప్రారంభానికే నోచుకో వడంలేదు. ఒక పక్క గ్రామ స్థాయిలో భూగర్భ డ్రెయినేజీ పనులు శరవేగంగా చేయాలని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు కలలు కంటుంటే నిధులు సరిపడక కాంట్రాక్టర్లు వెనక డుగు వేస్తున్నారు. మార్కెట్ ధరల కంటే భూగర్భ డ్రెయినేజీ బిల్లుల్లో తేడా ఉండడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఫలితంగా భూగర్భ డ్రెయినేజీ ప్రాజెక్టు ప్రశ్నార్థకంగా మారుతోంది.

పూర్తయినవి 20 లోపే...

జిల్లాలో భూగర్భ డ్రెయినేజీలను మొదటి విడతలో 101 గ్రామాలకు రూ.113 కోట్లతో నిధులు మంజూరు చేశారు. వాటిలో 20 గ్రామాల్లోపే భూగర్భ డ్రెయినేజీలు పూర్తయినట్టు అధికారిక సమాచారం.మరికొన్ని పనులు పురోగతిలో ఉన్నాయి. మిగిలిన గ్రామాల్లో ఇప్పటి వరకూ ప్రారంభా నికే నోచుకోలేదు. దీనికి తోడు మరో 200 గ్రామాల్లో భూగర్భ డ్రెయినేజీ పనులు చేసేందుకు ప్రతి పాద నలు ప్రభుత్వానికి పంపారు. అయితే మంజూరైన గ్రామాల్లో ప్రారంభం కాక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. పురోగతిలో ఉన్న గ్రామాలు 40లోపే ఉండ డం అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది. మళ్లీ ప్రతిపాదనలంటే గ్రామస్థాయి అధికారులు హడలెత్తిపోతున్నారు. పనులు పూర్తయిన గ్రామాల్లో ఎక్కువ శాతం అవుట్‌లెట్ సమస్య కనిపిస్తోంది. మురుగునీరు ఎటు పంపాలో తేలక తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది. దీనికి ప్రత్యేకంగా చెరువులను ఏర్పాటు చేసి అవుట్‌లేట్ సమస్య తీర్చాలంటూ ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బిల్లుల్లోనూ మెలిక

భూగర్భ డ్రెయినేజీ బిల్లులు ఇటు పంచాయితీ, ఉపాధిహామీ నిధుల భాగస్వామ్యంతో విడుదల చేస్తున్నారు.ఒక పక్క ఉపాధి హామీ భాగంలో కొంత కూలీల వేతనాల రూపంలో ఇస్తున్నారు. కూలీల నుంచి ఆ సొమ్ములు తీసుకోవడం కాంట్రాక్టర్లకు తలకు మించిన భారంగా మారింది. ఆ కూలీల సొమ్ము ఇచ్చి వారితో పనిచేయించుకుందామంటే నైపుణ్యం లేక పనులు ముందుకు సాగడంలేదు. ఉపాధి వేతనాలు బాగానే విడుదలవుతున్నా పంచాయితీల్లో నిధుల్లేక సగం బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారు.

బిల్లుల్లో వ్యత్యాసం...

మార్కెట్ ధరలతో పోలిస్తే అంచనా విలువల్లో మాత్రం మెటిరియల్‌కు సరిపడా నిధుల్లేక పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు, ప్రజా ప్రతినిధులు ముందుకు రావడంలేదు. సిమెంట్ ధర మార్కెట్‌లో రూ.300 పైచిలుకు ఉండగా అంచనాల్లో మాత్రం రూ.240 వస్తుంది. ఇదిలా ఉండగా భూగర్భ డ్రెయినేజీలకు ఉపయోగించే సిమెంట్ తూరలు మార్కెట్‌లో రూ.950కి విక్రయిస్తుండగా అంచనాల్లో మాత్రం రూ.740 ఉంది. దీంతో పనులకు ముందుకు రావడంలేదు.

కాంట్రాక్టర్ వచ్చి వెళ్లిపోయాడు : శ్రీనివాస్, సర్పంచ్, జగ్గన్నపేట

మా గ్రామానికి భూగర్భ డ్రెయినేజీ మంజూరైంది. పనులు చేసేందుకు ఒక కాంట్రాక్టర్ వచ్చి కొబ్బరికాయ కొట్టారు. తీరా అంచనా చూసే సరికి పరిస్థితి మారిపోయింది. పనులు చేసేవారు వెనక్కి వెళ్లిపోయారు. దీంతో పనులు మూలనపడ్డాయి.





సమస్యలు అధిగమిస్తాం : ముళ్ళపూడి బాపిరాజు, జడ్పీ చైర్మన్

జిల్లా అంతా భూగర్భ డ్రెయినేజీలు పూర్తిచేస్తాం. క్షేత్ర స్థాయిలో కొంత ఇబ్బంది ఉన్నా అధిగమించేందుకు అధికారులతో మాట్లాడాం.అవుట్‌లెట్ సమస్య ఉన్న గ్రామాల నాయకులతో ఇప్పటికే మాట్లాడి సమస్య పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

బుస్..బుసలు

(ఒకటవ పేజీ తరువాయి)

క్షణమొక యుగంగా గడుపుతున్నారు. సుమారు 40 వేల ఎకరాల్లో ఈ మధ్యన వ్యవసాయం దెబ్బతినడం, పోలవరం ప్రాజెక్టు రావడం, ఉన్న అడవిని కాస్తా మాఫియా నరికి కలప వ్యాపారం చేయడం.. పాముల పెరుగుదలకు ఒక కారణంగా చెబుతున్నారు. గోదావరి పొంగి పొర్లినప్పుడు, భారీ వరదలు వచ్చినప్పుడు చత్తీస్‌గడ్ అడవుల్లో ఉండే రకరకాల పాములు ఇక్కడకు చేరుకునేవి. అందుకనే వరద తగ్గుముఖం పట్టిన రెండు వారాల వరకు ఎవరూ చేలు ముఖం చూసేవారు కాదు. అంతలా భయపడేవారు. కాని రానురాను సర్పజాతి తగ్గుతోందని ఇంతకు ముందు ఒక అంచనాకు వచ్చారు. అది నిజం కాదని తేలింది. ఎందుకనంటే ఎప్పుడు అడవులు నసించిపోతాయో అక్కడ ఉండే ప్రాణకోటి యావత్తు పల్లెలకు చేరుతుంది. వ్యవసాయ పొలాల్లోకి ఎక్కుతుంది. ఇక అక్కడే ఆవాసం. ప్రస్తుతం ఇదే జరుగుతుంది. ఒక్క ఏజెన్సీ ప్రాంతంలోనే గడచిన కొద్ది రోజుల్లో పాముకాటు సంఖ్య పెరిగింది. ఎంతెలా అంటే వారానికి నలుగురు, ఐదుగురు చొప్పున. వీరిలో కొందరు మంత్రగాళ్ళను నమ్మితే... మరికొందరు పసర్లకు విషం విరుగుడు అవుతుందని నమ్మేవారు. అందుకనే వీరెవరూ ఆసుపత్రి గడప తొక్కరు. సంప్రదాయ వైద్యానికే కట్టుబడి ఉంటారు. దీనికితోడు ఇప్పటికీ ఉన్న మూడ నమ్మకం. కాని ఈ మధ్యన పాముకు గురైన వారిలో అనేక మంది చాలా స్వల్ప వ్యవధిలోనే ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. బుట్టాయిగూడెం, పోలవరం, జీలుగుమిల్లి, కుక్కునూరు వంటి మండలాల్లో ఇంతకు ముందు గిరినాగు సంతతి ఉండేది. రాను రాను ఈ జాతి హరించింది. సుమారు 16 అడుగులు పొడువు ఉండే గిరినాగు ఎక్కడైనా పొలాల్లో కనపడితే గిరిజనులు ఒక్క ఉదుటున గ్రామాల్లోకి వచ్చిపడే వారు. 20 రోజులపాటు ఎవరూ ఆ ప్రాంతం వైపు కన్నెత్తి చూసేవారు కాదు.మూడేళ్ళ కిందట కోబ్రాను పోలి ఉండే గిరినాగులు ఒకటి రెండుచోట్ల తారసపడితే అతి కష్టం మీద వీటిని హతమార్చారు. మళ్ళీ తిరిగి ఈ మధ్యనే గిరినాగు గిరిజనుల కంట పడింది. అంతరించిందనుకున్న గిరినాగు ఎక్కడి నుంచి పుట్టుకొచ్చిందో తెలియక ఇప్పుడు గడగడలాడాల్సిన పరిస్థితి. అంతకంటే మించి విషపూరిత తాచుపాము కాటేస్తే కూడా విరుగుడుకు రెండు,మూడు గంటల సమయం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేనేలేదు. పాము కరిస్తే గంటలోపే చనిపోతున్నారు. అంతలా విషపూరిత నాగులు ఇక్కడ సంచరిస్తున్నట్టుగానే భావిస్తున్నారు. ఒకానొక దశలో అంటే రెండేళ్ళ క్రితం పాము కాట్లు సంఖ్యతో ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య ఎక్కువగానే ఉండేది. ఈ మధ్యన తగ్గి మళ్ళీ పెరుగుతూ పోతుంది. ఒక్క బుధవారం నాడే ఇద్దరు కొయ్యలగూడెం, జీలుగుమిల్లిలలో పాముకాటుతో మరణించారు. ఇలాంటి పరిణా మాలు సహజంగానే భయాందోళనలు సృష్టిస్తున్నాయి. ఇంతకు ముందు ఆరు బయట హాయిగా నిద్రించేవారు సైతం ఇప్పుడు తమ పడకలను ఇంటి లోపలకు మార్చుకుంటున్నారు. అలాంటి పరిస్థితి చాలాచోట్ల ఉంది. పాముకాటుకు నష్టపరి హారం ఉన్నా చాలా కుటుంబాలకు ఇది తెలియదు.

కొండ చిలువలకు గండం

ఇటీవల కాలంలో కొండ చిలువల సంచారం పెరిగింది. రెండు నెలల వ్యవధిలో 11 కొండ చిలువలు జనం కంటపడడం,వీటిని హతమార్చడం జరిగింది. కామవర పుకోట, పోలవరం, బుట్టాయిగూడెం మండలాల్లో వీటి సంచారం ఒకానొక దశలో ఎక్కువగానే ఉం డేది.ఇప్పుడు సాధారణ రకం సర్పజాతితోపాటు వీటి సంఖ్య పెరుగుతూనే ఉన్నట్టు కనిపిస్తోంది.భారీ వర్షాలు కురిసిన క్షణంలో వచ్చే కొండ వాగుల్లో పడి ఇవన్నీ మైదాన ప్రాంతాలకు తరలివస్తున్నాయని చెబుతున్నారు.మేకలు, గొర్రెలు, చిన్నచిన్న లేగదూడలను అమాంతం నోటపట్టి మింగేస్తుండడం మరో పరిణామం.ప్రభుత్వాసుపత్రులన్నింటిలోనూ యాంటి స్నేక్ వీనం అందుబాటులోనే ఉందని వైద్యాధికారులు చెబుతున్నారు. ఇటీవల పాములు కాటేసి చనిపోతున్న వారి సంఖ్య పెరగడం ఆందోళన కలిగించే అంశం.

పాముకాటుకు ఇద్దరి బలి



మృతుడు సోమరాజు (ఇన్‌సెట్)లో పాముకాటు చూపుతున్న బంధువులు

జీలుగుమిల్లి : పొలంలో పనిచేస్తూ పాముకాటుకు గురై ఒక రైతు మృతిచెందాడు. గ్రామానికి చెందిన కాకర్ల సోమరాజు (60) బుధవారం పత్తి చేలో ఎరువు వేస్తుండగా ప్రమాద వశాత్తు పాము కాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కొద్ది సేపటికి సమీప రైతులు గమనించి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్టు గుర్తించారు. ప్రమాదకరమైన పాము జాతికి చెందిన రక్తపింజరి (పొడ) కాటు వేసినట్లు కాలిపై గాయాలున్నాయని స్థానికులు తెలిపారు.కుటుంబీకులు ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ పి.చెన్నారావు మృతదేహా న్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మృతుడికి భార్య నాగమణి, ఇద్దరు కుమారులు ఉన్నారు.

మత్స్యకారుడు మృతి

కొయ్యలగూడెం : పాము కాటుకు గురై చేపల పేటలో బుధవారం మత్స్యకారుడు మృతిచెందాడు.కొయ్యలగూడెంకు చెందిన దళారి సత్యనారాయణ బుధవారం అచ్యుతాపురం చింతలచెరువులో చేపలు పట్టడానికి వెళ్ళాడు.అయితే తన కాలికి గీరినట్టు తడి తగలడంతో వెంటనే పైకి వచ్చి తోటి వారికి చెప్పాడు. దీంతో సత్యనారాయణను వెంటనే కొయ్యలగూడెం ఆసుపత్రికి తీసుకువచ్చారు.అయితే అప్పటికే అతను మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్‌ఐ నాగేశ్వరరావు తెలిపారు.

చీపురుగూడెంలో రెండు తలల పాము




నల్లజర్ల : నల్లజర్ల మండలం చీపురుగూడెంలో రెండు తలలపాము హల్‌చల్ చేసింది.మోదుగ సుబ్బారావు వ్యవసాయ క్షేత్రంలో సుమారు నాలుగు కేజీలు ఉన్న రెండు తలల పాము కనిపించడంతో గ్రామస్థుడు శ్రీను పట్టుకుని గ్రామానికి తెచ్చాడు. అరుదుగా కనిపించే రెండు తలల పామును చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపించారు.ఆ పామును సాయంత్రం పక్కనే ఉన్న చేలల్లో వదిలేశారు.

ఘాటు తగ్గింది!

కర్నూలు ఉల్లి ధర పతనం

అధికంగా దిగుమతే కారణం



(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

కర్నూలు ఉల్లి ధరలు పతనమవుతున్నాయి. కలకత్తా మార్కెట్‌లో కర్నూలు ఉల్లికి డిమాండ్ తగ్గడంతో ఆ ప్రభావం స్థానిక మార్కెట్‌పై పడింది. ప్రస్తుతం రిటైల్ మార్కెట్‌లో రూ. 25లకు విక్రయాలు సాగిస్తున్నారు. మహారాష్ట్ర ఉల్లి మాత్రం ఎప్పటిలాగే రూ.30ల ధర పలుకుతోంది. తాడేపల్లిగూడెం హోల్‌సేల్ మార్కెట్ విషయానికి వచ్చేసరికి బుధవారం ధరలు మరింత దిగజారాయి. హోల్‌సేల్ మార్కెట్‌లో కిలో రూ.15ల నుంచి రూ.19ల వరకు విక్రయాలు సాగించారు. రిటైల్ మార్కెట్‌లో ఆ ధర రూ.20లు పలుకుతోంది. కర్నూలులోను వర్షావాతావరణం ఉండడంతో రైతులు ఉల్లిని ఏకకాలంలో ఒబ్బిడి చేసేందుకు ఆసక్తిచూపుతున్నారు. దాంతో మార్కెట్‌కు ఉల్లి దిగుమతులు అధికమయ్యాయి. ప్రతీరోజూ 60-70 లారీల వరకు ఉల్లి దిగుమతి అవుతుంది. 15 రోజుల కిందట హోల్‌సేల్‌లో రూ.25లు పలికిన ఉల్లి ఇప్పుడు రూ.15లకు పడిపోయింది. వాస్తవానికి ధరలు పెరుగుతాయని రైతులంతా ఆశించారు. మార్కెట్ వర్గాలు అదే అంచనాతో ఉండేవి. కానీ కలకత్తా మార్కెట్‌లో కర్నూలు ఉల్లికి డిమాండ్ తగ్గింది. దాంతో స్థానిక మార్కెట్లో ధరలు తగ్గుముఖం పట్టాయి. రిటైల్ మార్కెట్‌లో కిలో రూ.20లు పలుకుతోంది.అదే మహారాష్ట్ర ఉల్లి అయితే కిలో రూ.30లకు అమ్ముడు పోతోంది. హోల్‌సేల్ మార్కెట్‌లో రూ.25లకు విక్రయిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి దిగుమతి అయ్యే ఉల్లి నిల్వరకం కావడంతో స్థానికంగా డిమాండ్ ఉంది. ఆ ఉల్లి ప్రస్తుతం రూ.30లు పలుకుతోంది. కర్నూలు ఉల్లి మాత్రం ఒడిషా,కలకత్తా రాష్ట్రాల్లో డిమాండ్ ఉంటేనే ధరలు అధికమవుయి. ఆ మార్కెట్‌లో గిరాకీ తగ్గడంతో కర్నూలు ఉల్లి ధరలు తగ్గుముఖం పట్టాయి.



మూతపడిన దొడ్డిపట్ల ఏటీఎం

నిద్రావస్థలో బ్యాంకు సేవలు

పెద్దనోట్ల రద్దు సంఘటన నుంచి బ్యాంకు ఖాతాదారులు ఇంకా తేరుకోలేదు.. ఇప్పటికీ చాలాచోట్ల ఏటీఎంలను తెరవడం లేదు.. కొన్ని ఏటీఎంలను పూర్తిగా మూసేశారు.. గ్రామాల్లోని ఖాతాదారుల దుస్థితి మరింత అధ్వానంగా మారింది.. కిలోమీటర్ల మేర పట్టణానికి బ్యాంకుకు వస్తే నగదు ఇస్తారోలేదో అనే టెన్షన్ ఇప్పటికీ తీరలేదు.. బుధవారం యలమంచిలి మండలం దొడ్డిపట్ల గ్రామంలోని ఇండియన్ బ్యాంక్ వద్దకు వేకువ జామునే కొంత మంది మహిళలు చేరుకున్నారు. నగదు కష్టాలు తెల్లవారగానే బ్యాంక్‌కు పంపాయి. పది గంటలైతే గాని బ్యాంక్ తెరవరని తెలిసి అక్కడే చతికలపడి ఒక కునుకు తీశారు.. బ్యాంక్ తీసిన వెంటనే సొమ్ము కోసం క్యూలో నిలబడ్డారు. ఎక్కడ నో క్యాష్ బోర్డులు పెడతారో అనే ఆందోళన వెంటాడుతూనే ఉంది. డబ్బు చేతికందే వరకు మనసు కుదురుగా ఉండటం లేదంటూ చాలామంది ఖాతాదారులు పేర్కొంటున్నారు.

- పాలకొల్లు/యలమంచిలి

నగదు కొరత తీర్చలేని బ్యాంకులు - ఇప్పటికీ చాలా ఏటీఎంలు మూత

బ్యాంకుల ముందు పడిగాపులు..

యలమంచిలి మండలం దొడ్డిపట్ల ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ సుమారు 30 గ్రామాల ప్రజలకు సేవలందిస్తోంది.. నిత్యం ఇక్కడకు నగదు విత్‌డ్రా కోసం ఖాతాదారులు వస్తుంటారు. ఏటీఎం కార్డులు ప్రయోజనం లేదు.. 8 నెలలుగా మూతబడిన ఏటీఎం ఇప్పటికీ తెరవలేదు.. క్యాష్ తీసుకుందామని వచ్చినా మూసిఉన్న ఏటీఎంను చూసి నిరాశగా వెనుదిరుగుతున్నారు. అత్యవసర పరిస్థితి అయితే క్యూలో నిల్చుని నగదు విత్‌డ్రా చేసుకోవాల్సి వస్తోంది.. గత శనివారం నుంచి మంగళవారం వరకు వరుసగా బ్యాంక్‌లకు సెలవులు రావడంతో బుధవారం బ్యాంక్‌లు ఖాతాదారులతో కిక్కిరిశాయి. ఈ పరిస్థితుల్లో ఖాతాదారులు నగదు కోసం తెల్లవారగానే వచ్చి గేటు వద్ద కునుకు తీస్తున్నారు. ఖాతాలలో నగదు ఉన్నప్పటికీ రూ.5 లేదా రూ. 10 వేలకు మించి ఇవ్వడం లేదని ఆక్రోసించారు.


తెరవకముందే బ్యాంకు వద్దకు వచ్చిన మహిళలు

బ్యాంకుకు ఆలస్యంగా వస్తే నగదు లేనట్టే..



తెరవక ముందే బ్యాంకుకు చేరుకుని క్యూలో నిల్చోకపోతే మధ్యాహ్నం 12 గంటలయ్యేసరికి నో క్యాష్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఏమాత్రం ఆలస్యం అయినా క్యూలో నిల్చున్న కష్టం వృథా అయ్యి నిరాశతో వెనుతిరగాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. వృద్ధుల పరిస్థితి దారుణంగా ఉంది.. క్యూలో నిలబడలేక అవస్థలు పడుతున్నారు. మోటారు వాహనాలు ఉన్నవారు పట్టణం వెళ్లి ఆయా ఏటీఎంలలో నగదును తీసుకుంటున్నారు. కదలలేని వారి పరిస్థితి దారుణంగా ఉంది. అధికారులు స్పందించి ఏటీఎంలో నగదును పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తే అత్యవసర పరిస్థితుల్లో ఏటీఎం ద్వారా నగదును తీసుకోగల్గుతాం..

అనిశెట్టి నాగేశ్వరరావు, ఇలపకుర్రు, కాల్వగట్టు

మిషన్‌కు మరమ్మతులు చేసినా ఇంకా నిర్లక్ష్యం ఎందుకో?



ఎనిమిది నెలలుగా ఏటీఎంలో నగదు పెట్టిన పాపాన పోలేదు. ఇటీవల ఆ ఏటీఎంకు మర్మతులు చేయించినా మూతవేసే ఉంచుతున్నారు. ఈ ఏటీఎం పనిచేస్తే సుమారు 20 గ్రామాల ప్రజలకు నగదు కష్టాలు తీరుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ కూలి పనులు చేసుకుని జీవించేవారే ఎక్కువ. అధికారులు దృష్టిసారించి ఏటీఎంలో నగదును ఏర్పాటు చేస్తే కూలి పనులు చేసుకునేవారికి కొంత ఇబ్బంది తగ్గుతుంది..

కొండేటి భూపతి, దొడ్డిపట్ల

త్వరలో ఏటీఎం అందుబాటులోకి తెస్తాం

సాంకేతిక లోపాల కారణంగా ఏటీఎం పనిచే యడం లేదు. ఏటీఎం మరమ్మతులు చేయించాం. ఇంకా కొంత మేర పని చేయాల్సి ఉంది. త్వరలోనే పూర్తిచేసి ఖాతాదారులు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటాం. ఖాతాదారులకు నగదు కష్టాలు తలెత్తకుండా బ్యాంక్ సెలవు దినాలను ముందుగానే ప్రకటిస్తాం.

నిరంజన్ కార్తిక్, సీనియర్ బ్యాంక్ మేనేజర్, ఇండియన్ బ్యాంక్, దొడ్డిపట్ల

ఉద్యోగాలు 25.. దరఖాస్తులు 2,105

ఇదీ జిల్లాలో స్టాఫ్ నర్సుల ఉద్యోగాలకు ఉన్న డిమాండు

36 వైద్యుల పోస్టులకు మాత్రం పది దరఖాస్తులే

ఏలూరు క్రైం : వైద్య విధాన పరి షత్ ఆస్పత్రులలో ఖాళీగా ఉన్న 25 స్టాఫ్ నర్సుల భర్తీలో అభ్యర్థులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని డీసీ హెచ్‌ఎస్ డాక్టర్ శంకరరావు సూచించారు. ఖాళీగా ఉన్న 25 స్టాఫ్ నర్సు పోస్టులకు మొత్తం 2వేల 105 దరఖాస్తులు రాగా వీటిని కంప్యూటరీకరణ చేస్తున్నారు. 36 వైద్యుల పోస్టులకు కేవలం పది దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. వైద్యాధికారి శంకరరావు బుధవారం తన కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కంప్యూటరీకరణ విధానాన్ని తనిఖీ చేశారు. అభ్యర్థులు దళారుల మాటలు నమ్మవద్దని, పారదర్శకంగా పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని, పూర్తి స్థాయిలో కంప్యూటరీకరణ చేసి మెరిట్ లిస్టును ప్రకటిస్తామన్నారు. అభ్యంతరాలను ఆ తదుపరి స్వీకరిస్తామని వెల్లడించారు. పోస్టుల భర్తీలో పూర్తిగా పారదర్శకంగా కొనసాగుతుందని, అభ్యర్థులు తమ ప్రతిభను బట్టే ఉద్యోగం పొందుతారే తప్ప అడ్డ మార్గంలో పొందలేరని స్పష్టం చేశారు. ఎవరైనా దళారులు ఇలాంటి ప్రచారం చేసినా తమకు తెలియజేయాలని శంకరరావు అభ్యర్థులకు సూచించారు.


దరఖాస్తులను పరిశీలిస్తున్న శంకరరావు

రాట్నాలమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

పెదవేగి : పెదవేగి మండలం రాట్నాలకుంటలోని శ్రీరాట్నాలమ్మ ఆలయ పునర్నిర్మాణానికి ఏలూరుకు చెందిన దాత రూ.3 లక్షల విరాళం అందించారు. ఏలూరుకు చెందిన గ్రంధి చినరమణయ్య, రంగనాయకమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు రామ్మోహనరావు ఈ విరాళాన్ని అందించారు. బుధవారం ఉదయం శ్రీరాట్నాలమ్మను దర్శించుకున్న రామ్మోహనరావు అమ్మవారి ఆలయం నిర్మాణంలో తనవంతు భాగస్వామ్యాన్ని అందిస్తామని అన్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ రాయల విజయవెంకట భాస్కరరావు, ఈవో ఎం.అరుణ్‌కుమార్, కమిటీ సభ్యుల సమక్షంలో నగదు అందించారు. దాతను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి చిత్రపటం అందజేసి శాలువాతో సత్కరించారు.


అమ్మవారి సన్నిధిలో విరాళం అందజేస్తున్న దాతలు

ఏపీయూడబ్ల్యూజే 60 వసంతాల వేడుక ప్రారంభం


వినూత్న రీతిలో శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థినులు

ఏలూరు రూరల్ : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) 60 వసంతాల వేడుకలు ఏలూరులో బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏపీయూడబ్ల్యూజె, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా శాఖ,ది ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం స్థానిక సమాచార శాఖ కార్యాలయం నుంచి ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించారు. పాతబస్టాండ్ సెంటర్‌కు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా బయల్దేరి కోటదిబ్బలో ఉన్న కస్తూరిబా నగర పాలక బాలికోన్నత పాఠశాలకు చేరుకోగా పాఠశాల విద్యార్థినులు ఏపీయుడబ్ల్యూజే ఆకారంలో కూర్చొని వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ నెల 17వ తేదీతో 60 వసంతాలు పూర్తయిన సందర్భంగా సెయింట్ థెరిస్సా డిగ్రీ కళాశాల (సెయింట్ ఆన్స్) ఆడిటోరియంలో వేడుకలు నిర్వహించనున్నట్టు యూనియన్ నాయకులు తెలిపారు.

జిల్లాలో మూడు ప్రభుత్వ ఆక్వా ల్యాబ్‌లు రెడీ

అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు

ఫలించిన ఆక్వా రైతుల సుదీర్ఘ నిరీక్షణ

వినియోగించుకోవాలని మత్స్యశాఖ సూచన

భీమవరం :ప్రభుత్వమే ఆక్వాల్యాబ్‌లు ఏర్పాటు చేసి నిర్వహించాలన్న ఆక్వారైతుల దీర్ఘకాల డిమాండ్ ఇప్పుడు పూర్తిస్థాయి నెరవేరింది. ఏపీ మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మూడు ఆక్వా ల్యాబ్‌లు ఇప్పటికే ప్రారంభమై రైతులకు సేవలు అందిస్తున్నాయి. ఏలూరులో ఒకటి, ఆకివీడులో ఒకటి, భీమవరంలో ఒక ల్యాబ్ ఈ మత్స్యశాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్నాయి. భీమవరంలో ఆక్వాల్యాబ్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ప్రైవేట్ రంగంలో ఉన్న ల్యాబ్‌లకు అలవాటైపోయిన రైతులు ప్రభుత్వ ల్యాబ్‌ల వంక ఇంకా పూర్తిస్థాయిలో చూడటం లేదు. అందుకే మత్స్యశాఖ ఏడీ డాక్టర్ ఫణిప్రకాష్ దీనిపై మాట్లాడుతూ ఆక్వా రైతులు ఈ ల్యాబ్‌లను తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు.ఈ ల్యాబ్‌ల్లో చెరువుల్లో నీరు, మట్టి శాంపిల్స్‌ను పరీక్షిస్తారు. అలాగే చేపలు, రొయ్యల శాంపిల్స్‌ను స్వీకరించి వాటి వ్యాధులను పరీక్షించి నివారణకు తీసుకోవాల్సిన సూచనలు అందజేస్తారు. ప్రత్యేకంగా ఇందుకోసం ఒక శాంపిల్ కలెక్షన్ కూడా ఏర్పాటు చేశారు. ఆధునిక టెక్నాలజీతో మైక్రోబయోలజీ పరీక్షలు నిర్వహించడం ద్వారా రైతులకు నివారణ సూచనలు అందజేస్తామని డాక్టర్ ఫణిప్రకాష్ తెలిపారు.ఇప్పటికే పూర్తిస్థాయిలో సౌకర్యాలతో ఉన్న ఈ ల్యాబ్‌లు రైతులు వినియోగించుకుంటే ఉచిత సేవలందుతాయి. రైతులు ఆక్వారంగ సమస్యలను వివరించాలంటే ప్రభుత్వ ల్యాబ్‌ల సెల్ నెంబర్‌లో 9703290730, 8008238118ను సంప్రదించవచ్చు..

రేపటి నుంచి 'సోపానం' ఇంటర్వ్యూలు

ఆచంట: 2017-18 సంవత్సరానికిగాను స్వయం ఉపాధి సోపానం పథకంలో రుణాల కోసం దరఖాస్తు చేసుకొన్న కాపు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ అభ్యర్థులకు ఈ నెల 18 నుంచి 29వ తేదీ వరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎస్. వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 18న ఎస్‌బిఐ కొడమంచిలికి సంబంధించి, 19న ఎస్‌బిహెచ్ (ఎస్‌బిఐ) వల్లూరు, 21న చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు వల్లూరు, 22న ఆంధ్రాబ్యాంక్ ఆచంట, 23న ఎస్‌బి హెచ్, సిండికేట్ బ్యాంక్ ఆచంట, 24న ఆంధ్రాబ్యాంక్ భీమలాపురం, 28న ఎస్‌బీఐ ఆచంట, 29న కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ మార్టేరులకు సంబంధించి ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో తెలిపారు.

ఉద్యోగి స్వరం



వీఆర్‌ఏల వేతనం తక్షణం పెంచాలి

కొండేటి బుల్లబ్బులు, మండల వీఆర్‌ఏ సంఘ కార్యదర్శి, కొడమంచిలి

"గ్రామ రెవెన్యూ సహాయకుల వేతనం ప్రభుత్వం తక్షణం పెంచాలి. తెలంగాణా రాష్ట్రం మాదిరిగా వీఆర్‌ఏలకు కనీస వేతనం రూ. 10,500లు ఇవ్వాలి. డీఏ, ఇంక్రిమెంట్‌లు ఇవ్వాలి. పేస్కేల్ అమలు చేయాలి. అర్హులందరికీ వీఆర్‌వో, నైట్ వాచ్‌మెన్, అటెండర్స్‌గా ప్రమోషన్‌లు ఇవ్వాలి. తెల్లరేషన్ కార్డులకు వీఆర్‌ఏలను అర్హులుగా చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి. 10వ పీఆర్సీని అమలు చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా వీఆర్‌ఏలు అందరికీ డబుల్ బెడ్‌రూం ఫ్లాట్లు కట్టించి ఇవ్వాలి."

● ఆచంట

రేపు స్వయం ఉపాధి.. యూనిట్ల మంజూరుకు ఇంటర్వ్యూలు

పెనుమంట్ర: మండలంలోని నెగ్గిపూడి స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా పరిధిలో ఎస్సి, బీసీ, కాపు కార్పొరేషన్ల స్వయం ఉపాధి యూనిట్ల మంజూరుకు దరఖాస్తు చేసుకున్న వారంతా ఈ నెల 18న ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఎంపీడీవో బి. రాంప్రసాద్ కోరారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు పెనుమంట్ర ఎంపిడివో కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు.

సినిమా గైడ్

ఆచంట :
కళ్యాణ చక్రవర్తి — లై
వల్లూరు :
విజయకృష్ణ — జయ జానకి నాయక
పెనుగొండ :
వినర్వా — డీజే

హలో .. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఆచంట	: 99891 07578
పెనుగొండ	: 94410 39222
పెనుమంట్ర	: 72879 56822
పోడూరు	: 9948713777

ఎలుకల నిర్మూలనపై అవగాహన కల్పించండి

ఏఎంసీ చైర్మన్ సురేష్‌బాబు



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఏఎంసీ చైర్మన్ సురేష్‌బాబు, ఎంపీపీ వాణి తదితరులు

పోడూరు: సామూహిక ఎలుకల నిర్మూలనపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఆచంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలుకల నిర్మూలన సమీక్షా సమావేశంలో ఏఎంసీ చైర్మన్ సురేష్‌బాబు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ వరినాట్లు పెరిగి దుబ్బు దశలో ఉన్నందున ఎలుకల బెడద ఉంటుందని, వాటిని నిర్మూలించుకోవాలన్నారు. పోడూరు ఎంపీపీ గుంటూరి వాణి మాట్లాడుతూ వరి చేలలో సామూహిక ఎలుకల నిర్మూలనకు వ్యవసాయ శాఖ పెద్ద ఎత్తున ఎలుకల మందు పంపిణీ చేస్తుందని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకొనేలా ప్రజా ప్రతి నిధులు, అధికారులు కలిసి ప్రోత్సహించాలన్నారు. పాల కొల్లు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎల్‌బీవీ సత్యనారాయణ ఎలుకల నిర్మూలనకు ప్రభుత్వం తీసుకుం టున్న చర్యలను వివరించారు. సమావేశానికి మండల వ్యవసాయశాఖాధికారి టి.సత్యానందం అధ్యక్షత వ హించారు. సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం పోస్టర్లును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చెర్మన్ రుద్రరాజు రవి, వైస్ ఎంపీపీ సువర్ణరాజు, నీటి సంఘం అధ్యక్షుడు ఆర్. వరహాలరాజు, డీటీ సిహెచ్. పెద్దిరాజు, ఈవోపీఆర్డీ డి.వెంకటేశ్వర రావు, వ్యవసాయ విస్తరణాధికారులు, పంచాయతీ కార్యదర్శిలు, వీఆర్వోలు పాల్గొన్నారు.



కొరాలపర్రులో మొక్కలు నాటుతున్న దృశ్యం

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

పెనుగొండ: వాతావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని కొరాలపర్రు సర్పంచ్ కోళ్ల గోవిందరావు అన్నారు. పెనుగొండ ఎస్‌వీకేపీ అండ్ కెఎస్ రాజు కళాశాలకు చెందిన ఎన్‌సీసీ ఆధ్వర్యంలో కొరాలపర్రులో మొక్కలు నాటారు. స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, రాష్ట్రాన్ని హరితాంధ్ర ప్రదేశ్‌గా మార్చడానికి చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గంధం వెంకట్రాజు, ఎంపీడీవో డీవీఎస్ పద్మిని, హౌసింగ్ ఏఈ వెంకట్రాజు, ఎన్‌సీసీ అధికారి చిరంజీవి పాల్గొన్నారు.



మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాలమహానాడు నాయకులు

మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనం

మార్టేరు(పెనుమంట్ర): జమ్మలమడుగులో మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ మంత్రి దిష్టిబొమ్మను మార్టేరులో మాలమహానాడు నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా సమన్వయకర్త పుష్పరాజ్ మాట్లాడుతూ దళితులను కింపపర్చిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మాలమహానాడు మండల నాయకులు నాగరాజు, శ్రీనివాసు తదితరులు ఉన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో...

ఆచంట: దళితుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డిపై అట్రాసిటి కేసు నమోదు చేసి, మంత్రి వర్గం నుండి తొలగించాలని కోరుతూ వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ కవురు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఆచంట సెంటర్‌లో వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర సీతారామ్ ఆద్వర్యంలో మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. తక్షణం మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

వైద్య శిబిరాలు వినియోగించుకోవాలి

పోడూరు: పేదల కోసం స్వచ్ఛంద సేవా సంస్థలు ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పెనుమదం సొసైటీ మాజీ అధ్యక్షుడు రాచకొండ విశ్వనాథం (పెదబాబు) కోరారు. మండలంలోని పెనుమదం శివారు ఆనపకాయల దిబ్బలో జెఎంజె యూత్ ఆధ్యర్యంలో పాలకొల్లు ఆర్‌కె విజన్ కేర్ ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విశ్వనాథం ప్రారంభించి మాట్లాడుతూ కంటి వ్యాధులను రోగులు నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన వైద్యం చేయించుకోవాలన్నారు. శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆప్తాల్మిక్ అసిస్టెంట్‌లు జార్జి, కిలారి గంగరాజు, క్యాంప్ ఆర్గనైజర్ మల్లయ్య, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



ఆచంట నియోజకవర్గం నుంచి కిర్లంపూడి వెళుతున్న కాపు నేతలు

కాపు నేతల 'ఛలో కిర్లంపూడి'

ఆచంట: టీడీపీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవడంపై ముద్రగడకు మద్దతుగా బుధవారం ఆచంట నియోజకవర్గం నుంచి సుమారు 50 వాహనాల్లో 250 మందికిపైగానే ఛలో కిర్లంపూడి తరలి వెళ్ళారు. కిర్లంపూడి వెళ్ళిన వారిలో మండల కాపు సంఘం అధ్యక్షుడు తోలేటి రాంబాబు, జిల్లా కాపు సంఘం నాయకుడు గణేశుల నాగేశ్వరరావు, చల్లా శ్రీనివాస్‌లతోపాటు మండల నాయకులు, నియోజకవర్గ కాపు నేతలు ఉన్నారు.



వారణాసి శ్రీనివాసరావును సన్మానిస్తున్న ఎంపీపీ తదితరులు

'వారణాసి' సేవలు అభినందనీయం

పోడూరు: విద్యాభివృద్ధికి ప్రధానోపాధ్యాయుడు వారణాసి శ్రీనివాసరావు చేసిన సేవలు అభినందనీయమని పోడూరు ఎంపీపీ గుంటూరి వాణి అన్నారు. కొమ్ముచిక్కాల ఏఎస్ఆర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి బదిలీ అయిన శ్రీనివాసరావు ను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వై. సాల్మన్‌రాజు అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఎనిమిదేళ్ల పాటు ఇదే పాఠశాలలో బాధ్యతగా పనిచేసి గ్రామస్థులు మన్ననలు పొందటం విశేషమన్నారు. కార్యక్రమంలో పాస్టర్ కె.డేవిడ్‌రాజు, విద్యాదాత భేతాళం సూర్యనారాయణ, టీడీపీ గ్రామ అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామ్‌రాజు, జన్మభూమి కమిటీ సభ్యుడు నాగరాజు చిన్న, విద్యాకమిటీ చైర్మెన్ చిగురుపల్లి సుగుణరావు, సవరపు జయామణి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పలకలు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యావ్యాప్తికి దాతలు కృషి చేయాలి

పెనుగొండ: ప్రతి ఒక్కరికి విద్యనందించేలా విద్యావ్యాప్తికి దాతలు కృషి చేయాలని ఇలపర్రు సర్పంచ్ కేతా భీముడు అన్నారు. ఇలపర్రు శివారు గుడిపాడులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ కొమ్ముల సత్యవతితో కలిసి విద్యార్థులకు పలకలు, పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మేరీ, ఎస్ఎంసీ చైర్మన్, హెచ్‌ఎం బి.రాజారావు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీత సత్యనారాయణకు.. డాక్యుమెంట్ రైటర్ల సంఘం అభినందన

పెనుగొండ: జిల్లాలో ఉత్తమ సబ్ రిజిస్ట్రార్ అవార్డు అందుకున్న పెనుగొండ సబ్ రిజిస్ట్రార్ వీవీవీ సత్యనారాయణకు పంచమండల డ్యాక్యుమెంటు రైటర్స్ సంఘం అభినందనలు తెలిపింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఏలూరులో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. బుధవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు లేఖర్లు ఆయనను అభినందించారు. అభినందనలు తెలిపిన వారిలో సంఘం అధ్యక్షుడు అహ్మాద్ అలీ, కార్యదర్శి యింటి రాముడు, కోశాధికారి వీవీ సీతారామారావు, పాల్గొన్నారు.



ఉత్తమ అవార్డు గ్రహీత సబ్ రిజిస్ట్రార్ సత్యనారాయణను అభినందిస్తున్న దస్తావేజు లేఖర్లు





ప్రత్యేక అలంకరణలో విద్యాగణపతి

విద్యాగణపతికి
పానకంతో అభిషేకం

భీమవరం టౌన్ : గునుపూడిలోని విద్యాగణపతి ఆలయంలో బుధవారం స్వామివారికి పానకంతో అభిషేకం నిర్వహించారు. పట్టణానికి చెందిన కాకులపాటి వీర రాఘవరావు దంపతుల సౌజన్యంతో ఆలయ అర్చకుడు కొమ్ముశ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం తూర్పుగోదావరి జిల్లా బి.సావరం గ్రామానికి చెందిన జె.సత్యదుర్గన్ దంపతుల సౌజన్యంతో పలు రకాల పుష్పాలతో అలంకరణ చేశారు. కార్యక్రమంలో బ్రహ్మజోశ్యుల ప్రసాద్ వేలూరి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందిస్తున్న దాతలు

మావుళ్లమ్మ నిత్యాన్నదాన పథకానికి
రూ. 50 వేలు విరాళం

భీమవరం టౌన్ : మావుళ్లమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్న పథకానికి హైదరాబాద్‌కు చెందిన చిట్టూరి అచ్యుత రామప్రసాద్, సుజాత దంపతులు 50 వేల 002 రూపాయలు విరాళంగా బుధవారం అందజేశారు. ముందుగా దాతలు అమ్మవారిని దర్శించుకోగా ఆలయ అర్చకులు వారి పేరిట పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. దేవస్థానం తరపున శేష వస్త్రాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ధర్మకర్త అడ్డాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

	దర్శకుడు
అన్నపూర్ణ	
పద్మాలయ కాంప్లెక్స్ :	గౌతమ్‌నంద, గ్రీన్‌కార్డులు
నటరాజ్	దువ్వాడ జగన్నాథమ్
కిషోర్ హబ్	ఫిదా, జబ్ హర్రీ మెట్ సెజల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ :	నిన్నుకోరి , నక్షత్రం
గీతా మల్టీప్లెక్స్ :	గౌతమ్‌నంద, ఫిదా, నిన్నుకోరి, జబ్ హర్రీ మెట్ సెజల్

మార్కెట్‌కు ప్రత్యామ్నాయం చూపాలి

కూరగాయల హోల్‌సేల్ సంఘం నాయకులు

భీమవరం అర్బన్ : ఎన్నో ఏళ్ళుగా 'బుధవారం మార్కెట్'లోని కూరగాయల హోల్‌సేల్ మార్కెట్‌ను నిర్వహించుకుంటున్న మాకు ప్రత్యామ్నాయం చూపకుండా మునిసిపాలిటీ వారు మార్కెట్‌ను కూల్చడం దారుణమని వర్తక సంఘనాయకులు కూనిశెట్టి మహంకాళిరావు, కాగిత ఏడుకొండలు అన్నారు. బుధవారం మార్కెట్‌లోని మార్కెట్ షెడ్‌లను తొలగించిన అనంతరం వర్తక సంఘ నాయకులు విలేకరులతో మాట్లాడారు. భీమవరం పంచాయతీగా ఉన్నప్పటి నుంచి ఈ హోల్‌సేల్ మార్కెట్ ఉందని, సుమారు రూ. 80 లక్షల ఆదాయాన్ని ఏడాదికి మునిసిపాలిటీకి అందిస్తున్నామన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలో దుకాణాలను ఏర్పాటు చేసుకోమని మాటగానే చెప్పారని, అయితే మున్సిపాలిటీ వారు రికార్డు పరంగా తీర్మానం చేస్తే వారు చూపిన చోటకు తరలి వెళతామన్నారు. ఏఎంసీ అధికారులను అడిగితే రెండు, మూడు నెలలు మాత్రమే తాత్కాలికంగా దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతినిస్తామని తెలిపారన్నారు. మార్కెట్‌ను దారుణంగా ఇప్పటికిప్పుడు తొలగించడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. తూర్పు, పశ్చిమ, కృష్ణా జిల్లాల నుంచి అనేక వందల మంది రైతులు ఇక్కడి వస్తున్నారని అందరూ ఇబ్బందులు పడతారన్నారు. ప్రజా ప్రతినిదులు, మున్సిపల్ అధికారులు స్పందించి తమకు అనుకూలంగా ఉండేచోట మార్కెట్‌ను ఏర్పాటు చేసుకునేలా న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాకిలేటి సీతారామయ్య, కూసంశెట్టి రాము, కురస సత్యనారాయణ, ముత్యం సత్యనారాయణ, కూరగాయల వ్యాపారస్తులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న కూరగాయల సంఘం నాయకులు



వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్రావు, తహసీల్దార్ ప్రసాదరావులతో చర్చిస్తున్న దుకాణదారులు

ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత

ఏడుగురి అరెస్టు

భీమవరం క్రైం : పట్టణంలోని 'బుధవారం మార్కెట్' మునిసిపల్ కాంప్లెక్స్ వెనుక భాగంలో ఉన్న ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత చోటు చేసుకుంది. మునిసిపల్, రెవెన్యూ నిబంధనల ప్రకారం అక్కడ కొందరు స్థలాన్ని ఆక్రమించారన్న నేపథ్యంలో మునిసిపల్ అధికారులు బుధవారం నాడు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. అత్తిలికి చెందిన కూసంపూడి మాధవరావు(బుజ్జి), కాకిలేటి వెంకటకృష్ణారావు, కాగిత పోతురాజు, కాగిత ఆంజనేయులు, గన్నాబత్తుల వీరవెంకటసత్యనారాయణ, కురస మణికంఠ, బొల్లం మణికంఠ అనే వారు ఈ తొలగింపును అడ్డుకునే ప్రయత్నంపై చర్చించుకుంటున్నారనే సమాచారంతో వన్‌టౌన్ సీఐ డి. వెంకటేశ్వరరావు ఈ ఏడుగురిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అయితే ఆక్రమణల తొలగింపు విషయంలో కొంత ఉద్రిక్తత ముందుగా చోటు చేసుకోవడంతో సీఐ డి వెంకటేశ్వరరావు, టూటౌన్ సీఐ చంద్రశేఖర్, తహసీల్దార్ సీహెచ్ ప్రసాద్ వారిని సముదాయించే ప్రయత్నాలు చేశారు.

అమ్మవార్లకు శ్రావణ మాస సారె

ఆలయాల్లో హనుమత్ భక్త మహిళా సంఘం పేరిట పూజలు

భీమవరం టౌన్ : గునుపూడి గ్రామ దేవత ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మ అమ్మవార్లకు నర్సయ్య అగ్రహారానికి చెందిన హనుమత్ భక్త మహిళా సంఘం ఆధ్వర్యంలో శ్రావణ మాస సారెను బుధవారం అందజేశారు. ఆలయానికి వచ్చిన మహిళలకు దేవస్థానం తరపున ఈవో తోట శ్రీనివాసరావు, ఛైర్మన్ బాదరాల పుల్లేశ్వరరావు స్వాగతం పలికారు. ఆలయ అర్చకుడు శేషకుమార్ పూజలు చేసి అమ్మవారికి సారెను నైవేద్యంగా సమర్పించారు. సమాజం పేరిట పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు.

మావుళ్ళమ్మ అమ్మవారికి..

మావుళ్ళమ్మ అమ్మవారికి కూడా హనుమత్ భక్త మహిళా సంఘం సభ్యులు శ్రావణ మాస సారెను అందించారు. పసుపు, కుంకుమ, గాజులు, చీర, స్వీట్లు అందజేశారు. ఆలయ అర్చకులు పూజలు చేశారు. మహిళలకు దేవస్థానం తరపున ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ కార్మూరి సత్యనారాయణమూర్తి, ధర్మకర్తలు దేవరపల్లి వెంకటేశ్వరరావు, శిరిగినీడి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



ఆదిలక్ష్మి అమ్మవారికి శ్రావణ మాస సారెను అందిస్తున్న మహిళలు

మావుళ్లమ్మ చీరలు, జాకెట్ ముక్కల
వేలం ఆదాయం రూ. 44 వేలు

భీమవరం టౌన్ : మావుళ్ళమ్మ అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలు, జాకెట్టు ముక్కలను బుధవారం వేలం పాట నిర్వహించగా రూ. 44,480 ఆదాయం వచ్చిందని దేవస్థానం సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. వేలంపాటను భీమేశ్వరస్వామి దేవస్థానం ఈవో చాగంటి సురేష్‌నాయుడు పర్యవేక్షించారన్నారు. దేవస్థానం తరపున సిబ్బందితోపాటు ధర్మకర్త వెంకటేశ్వరరావు ఉన్నారన్నారు.

నేటి నుంచి ఉపాధి ఇంటర్వ్యూలు

భీమవరం టౌన్ : స్వయం ఉపాధి సోపానం పథకం ద్వారా అర్హులైన వారికి పలు బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చేందుకు ఈనెల 17వ తేదీ నుంచి 30 తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని మునిసిపల్ కమిషనర్ సీహెచ్ నాగనరసింహరావు తెలిపారు. బ్యాంకుల వారీగా ఇంటర్వ్యూలు సంబంధిత తేదీలలో జరుగుతాయని వివరించారు. గురువారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభం అవుతాయని ఆయన తెలిపారు.

పోటీల్లో డీఎన్‌ఆర్ ఇంటర్ విద్యార్థుల ప్రతిభ


భీమవరం ఎడ్యుకేషన్ : కేజీఆర్‌ఎల్ కళాశాలలో ఈనెల 10న 'ప్రపంచ బయోఫ్యూయల్ డే' సందర్భంగా పలు అంశాలపై ఇంటర్ విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని డీఎన్‌ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎంఏ అలీమ్ తెలిపారు. భారత ప్రభుత్వం వారి పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. పోటీల్లో అనేక కళాశాలల విద్యార్థులు పాల్గొనగా డీఎన్‌ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు డ్రాయింగ్ విభాగంలో మొదటి, రెండు, మూడో బహుమతులను కైవసం చేసుకున్నారని, క్విజ్ విభాగంలో 30 మంది డీఎన్‌ఆర్ విద్యార్థులు గ్రూపుగా పాల్గొనగా విజేతలుగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు గోకరాజు వెంకటనరసింహరాజు విద్యార్థులను అభినందించి మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటుగా, విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసిస్తే ఫీజు రాయితీని కూడా అందిస్తామన్నారు. అనంతరం కళాశాలలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించి ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. పాలకవర్గ సహాయ కార్యదర్శి సీహెచ్ సుబ్రహ్మణ్యంరాజు, యమ్ సత్యనారాయణ, ఏబీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న డీఎన్‌ఆర్ పాలకవర్గ సభ్యులు

28 లోపు అంబేద్కర్ వర్సిటీలో
డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

భీమవరం ఎడ్యుకేషన్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ బీఏ, బీకాం, బీఎస్సీ, డిగ్రీలలో ప్రవేశం కోసం అడ్మిషన్ పొందగోరు విద్యార్థులు అంతర్జాలంలో (భ్రవ్యోఆన్‌లైన్) నమోదు చేసుకొనుటకు ఈనెల 28 చివరి తేదీ అని కళాశాల ప్రిన్సిపాల్ పి. రామకృష్ణంరాజు తెలిపారు. అర్హత పరీక్ష-2017, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, అర్హత పరీక్షల 2013 నుంచి 2016 వరకు పాస్ అయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ రెండు, మూడు సంవత్సరాల ప్రవేశం కోసం విద్యార్థులు ఫీజు చెల్లించడానికి ఈనెల 24 చివరి తేదీ అన్నారు. వివరాలకు స్టడీ సెంటర్ 73829 29645 నంబర్‌లో సంప్రదించవచ్చని స్టడీసెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డేవిడ్ లివింగ్‌స్టన్ తెలిపారు.



ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తున్న నరసింహరావు

పిల్లలకు ప్రేమను పంచాలి

ఆధ్యాత్మిక ఉపన్యాసకుడు నరసింహరావు

భీమవరం టౌన్ : పిల్లలకు తల్లిదండ్రులు ప్రేమను పంచాలని, డబ్బులు ఇవ్వకూడదని ఆధ్యాత్మిక ఉపన్యాసకుడు గరికిపాటి నరసింహరావు సూచించారు. బుధవారం టూటౌన్‌లోని పద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఏర్పా టు చేసిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడారు. కోరికతో చదివితే ప్రయోజనం ఉండదన్నారు. కోరిక లేకుండా చదవాలని అప్పుడే ఫలితం ఉంటుందని వివరించారు. దేవస్థానం ఈవో ఆర్. గంగాశ్రీదేవి, వంశపార్యంపర ధర్మకర్త మంతెన రామ్‌కుమార్‌రాజు, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ వబిలిశెట్టి కనకరాజు పాల్గొన్నారు. ముందుగా ఆయన స్వామిని దర్శించుకోగా ఆలయ ప్రధానార్చకుడు ఆదినారాయణాచార్యులు స్వామికి పూజలు చేసి ఆశీర్వచనాలు అందజేశారు.

ఎలుకల మందు పంపిణీపై వ్యవసాయాధికారులకు సూచనలు

భీమవరంరూరల్ : ఈనెల 18,19 తేదీల్లో ఎలుకల నివారణ మందుల పంపిణీపై డివిజన్‌స్థాయి వ్యవసాయాధికారులకు శిక్షణ కార్యక్రమం భీమవరంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కెవికె శాస్త్రవేత్త సుధాజోకబ్ మాట్లాడుతూ ముందుగా ఎలుకలు ఉండే బొరియలను గుర్తించాలని, వాటిని 18వ తేదీన మూసి వేయించాలని, 19వ తేదీన తెరిచి ఉన్న బొరియల్లో మందు వేయాలని సూచించారు. ఎలుకల మందు ఏ విధంగా బొరియల్లో వేయాలి, అది ఎలా పనిచేస్తుంది అన్నదానిపై సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాసరావు, పాలకోడేరు, వీరవాసరం, భీమవరం మండలాల వ్యవసాయ అధికారులు, విస్తరణాధికారులు తదితరులు పాల్గొన్నారు.



అక్రమణలను తొలగిస్తున్న మునిసిపల్ సిబ్బంది



వ్యాపారస్తులను పోలీసుస్టేషన్‌కు తరలిస్తున్న దృశ్యం

బుధవారం మార్కెట్‌లో ఆక్రమణల తొలగింపు

ఆందోళనకు దిగిన వ్యాపారులు

అదుపులోకి తీసుకున్న పోలీసులు

భీమవరంఅర్బన్ : భీమవరం పట్టణానికి కేంద్రప్రభుత్వం అమృత పథకం ద్వారా మంచినీటి పథకం మంజూరు చేశారు. దీనికోసం అవసరం అయిన వాటర్ ట్యాంకు నిర్మించడానికి భీమవరం వన్‌టౌన్‌లోని బుధవారం మార్కెట్ దగ్గరలో మున్సిపల్ స్థలంలో ఉన్న అక్రమణలను తొలగించే చర్యలు బుధవారం మున్సిపాలిటీ, రెవెన్యూ సిబ్బంది చేపట్టారు. ఇక్కడ గత కొన్నేళ్ళుగా హోల్‌సేల్ కూరగాయల వ్యాపారస్తులు సూమారు 36 మంది వ్యాపారం నిర్వహించుకుంటున్నారు.అయితే అక్కడ వాటర్ ట్యాంకు నిర్మించాలని నిర్ణయించారు. వ్యాపారస్తులను ఖాళీ చేయమని గతం నుంచి చెబుతూ వస్తున్నామని,వ్యవసాయ మార్కెట్ యార్డులో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈనెల 15లోగా దుకాణాలను ఖాళీ చేయాలని కోర్టు నోటీసులు జరీ చేసిందని, వారు ఖాళీ చేయకపోవడంతో దుకాణాలను తొలగించాలని ఆదేశించడంతో పోలీసుల బందోబస్తుతో దుకాణాలను తొలగించామని తహసీల్దార్ చవ్వాకుల ప్రసాద్ తెలిపారు. కనీసం దుకాణాల్లో ఉన్న సామగ్రి కూడా తీసుకోనివ్వకుండా కులగొట్టారని వ్యాపారస్తులు వాపోయారు. కొంతమంది వ్యాపారస్తులు ఆందోళనకు దిగారు. దీంతో వన్‌టౌన్ సీఐ దేశింశెట్టి వెంకటేశ్వరరావు, టూటౌన్ సీఐ చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో వారిని అదుపులోకి తీసుకుని పోలిస్‌స్టేషన్‌కు తరలించారు. వ్యాపారస్తులు మాత్రాం తాము ఎన్నో ఏళ్ళుగా ఇక్కడే వ్యాపారాలు చేసుకుంటున్నామని, ఇక్కడకాదని మరోచోటకు వెళ్ళమనడం దారుణమన్నారు. వ్యవసాయ మర్కెట్ కమిటీలోకి దుకాణాలను తరలించడం వల్ల నష్టపోతామని చెబుతున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముదునూరి సూర్యనారాయణ రాజు,కౌన్సిలర్‌లు, మున్సిపల్ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



చినఅమిరం హైస్కూల్‌లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతున్న గ్రామ ఇన్‌ఛార్జి సర్పంచ్ శ్రీనివాసరాజు

దాతల సహకారంతో మధ్యాహ్న భోజనం

భీమవరం రూరల్ :విద్యార్థులు ప్రభుత్వం, దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యలో ప్రతిభ కనబరచాలని చినఅమిరం గ్రామఇన్‌ఛార్జి సర్పంచ్ బుద్దరాజు శ్రీనివాసరాజు అన్నారు. బుధవారం చినఅమిరం హైస్కూల్‌లో గోదావరి విద్యవికాస చైతన్య సొసైటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు,యూనిఫాంతో పాటు మధ్యాహ్న భోజనం కూడా అందుబాటులో ఉండటం అభినందించే విషయమని అన్నారు. దానికి తోడు ఇప్పుడు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు గోదావరి విద్యవికాస చైతన్యసొసైటీ ముందుకు రావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు జాన్‌బాబు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహిస్తూ వచ్చిందని, దాతల సహకారంతో కూడా నిర్వహించవచ్చునని సూచనలు రావడంతో చైతన్యసొసైటీ వారు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహించేందుకు ముందుకు వచ్చారన్నారు.

ఉద్యోగి స్వరం



2017 చట్టం నిలుపుదల చేయాలి

విజయకుమార్,యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి

"స్వయం పోషక పాఠశాలల చట్టం 2017 నిలుపుదల చేయాలి. పదవ పీఆర్సీకి సంబంధించిన బకాయిలు ఇవ్వాలి. డీఏ బకాయిలు రెండు పెండింగ్‌లో ఉన్నాయి. అవి కూడా ప్రభుత్వం నుంచి ఇంకా రాలేదు. అవి ఇచ్చే ఏర్పాట్లు చేస్తే బాగుంటుంది. స్పెషల్ ఉపాధ్యాయులకు సంబంధించిన స్పెషల్ ఇంక్రిమెంట్ ఇవ్వాల్సి ఉంది. అది కూడా పూర్తి చెయ్యలేదు. అన్ని కేడర్లకు సంబంధించిన ఉపాధ్యాయుల ప్రమోషన్‌లు వచ్చేలా అమలు చేయాలి. ప్రభుత్వం గుర్తించి అమలు చేస్తే బాగుంటుంది."

● భీమవరం రూరల్

కొణితవాడలో అన్నసమారాధన

కొణితివాడ(వీరవాసరం) : శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని బుధవారం మండలంలోని కొణితివాడ గ్రామంలో అన్న సమారాధన ఏర్పాటు చేశారు. 31వ వార్షికోత్సవం సందర్భంగా కొణితివాడ యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. వాటిలో భాగంగానే దాతల సహకారంతో అన్నసమారాధనను ఏర్పాటు చేశారు. మండల యాదవ సంఘం అధ్యక్షుడు గొలగాని సత్యనారాయణ,మొల్లి వెంకటేశ్వర్లు, దానయ్య, సుబ్బారావు,అప్పారావు, మల్లేశ్వరరావు సహకారం అందించారు.



శిక్షణలో మాట్లాడుతున్న ప్రోగ్రాం జిల్లా కో-ఆర్డినేటర్ లక్ష్మి

సాలిడ్ వెల్త్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ

భీమవరం రూరల్ : చినఅమిరం డంపింగ్ పార్కులో సాలిడ్ వెల్త్ మేనేజ్‌మెంట్ శిక్షణ తరగతులను గ్రామ ఇన్‌ఛార్జి సర్పంచ్ బుద్దరాజు శ్రీనివాసరాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొగ్రామ్ జిల్లా కోఆర్డినేటర్ పీవీ లక్ష్మి మాట్లాడుతూ తడి చెత్త, పొడిచెత్తను ఎలా ఉపయోగించాలన్న దానిపై సూచించారు. గ్లోబరైజేషన్ పద్ధతిలో సేంద్రియ ఎరువు తయారీ విధానం గురించి వివరించారు. డంపింగ్ పార్కు పని చేసే విధానాన్ని తెలిపారు. తడి చెత్త, పొడిచెత్త ద్వారా కంపోస్టు ఎరువులను తయారు చేయవచ్చునని, అలా చేసే విధానాన్ని డంపింగ్ పార్కులో వివరించారు. ఇంకా పలు సూచనలను సూచించారు. వారం రోజుల పాటు మండలాల వారీగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. భీమవరం, ఉండి మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు, ఈవోపీఆర్‌డీలు, ఐకేపీ సిబ్బంది, ఐసీడీఎస్, అధికారులు, ఎంపీపీ, జడ్పీటీసీలు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కేఆర్‌లో సాఫ్ట్‌స్కిల్స్‌పై ముగిసిన శిక్షణ తరగతులు

భీమవరం ఎడ్యుకేషన్ : విద్యార్థి మంచి ఆలోచనలు, ఉన్నత భావాలను అలవర్చుకొంటే అన్ని రంగాలలో రాణిస్తాడని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సాఫ్ట్ స్కిల్స్ సంస్థ సింకరణ గ్లోబల్ సర్వీసెస్ డైరెక్టర్ ప్రదీప్‌కుమార్ నామా అన్నారు. ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల అలుమిని అసోసియేషన్ ఆధ్వర్యంలో వారం రోజులుగా ఫైనల్ ఇయర్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సాఫ్ట్‌స్కిల్స్‌పై ఇచ్చిన శిక్షణ ముగింపు, మొదటి సంవత్సరం విద్యార్థులకు పునశ్చరణ తరగతులు బుధవారం జరిగాయి. అలుమిని అసోసియేషన్‌కు చెందిన ప్రొఫెసర్ రాజు అధ్యక్షత వహించారు. ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ మంచి భాషా, భావ వ్యక్తీకరణ, వినూత్న ఆలోచనలు విద్యార్థి పెంపొందించుకోవాలన్నారు. సమాజానికి ఉపయోగపడే వినూత్న ఆలోచనలు పెంపొందించుకొంటేనే భవిష్యత్ ఉంటుందన్నారు.



రాయకుదురు హైస్కూల్‌లో విద్యార్థులకు వడ్డిస్తున్న గోదావరివిద్యావికాస్ చైతన్య సొసైటీ ఉపాధ్యక్షుడు పోలిశెట్టి సత్యనారాయణ

విద్యార్థులకు పౌష్టికాహారం

నాలుగు జడ్పీ హైస్కూళ్ళల్లో గోదావరి విద్యావికాస్ మధురాన్నం పథకం ప్రారంభం

రాయకుదురు (వీరవాసరం) : విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో గోదావరి విద్యావికాస్ చైతన్య సొసైటీ విద్యార్థుల కోసం మధురాన్నం పథకం ప్రారంభించిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి విద్యావికాస్ చైతన్యవేదిక మధ్యాహ్న భోజన పథకం స్థానంలో ఈ పథకాన్ని అమలు చేస్తుందని ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు చుండూరి వెంకట్రావు అన్నారు. బుధవారం వీరవాసరం మండలంలోని రాయకుదురు, అండలూరు, కొణితివాడ, మత్స్యపురి జడ్పీహైస్కూళ్ళల్లో మధురాన్న పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాయకుదురులో ఏర్పాటు చేసిన సభలో ఆ సంస్థ ప్రతి నిధులు మాట్లాడారు. గత ఏడాది జిల్లాలో 51 పాఠశాలల్లో ఈ పథకాన్ని అమలు చెయ్యగా ఈ విద్యాసంవత్సరంలో ప్రస్తుతం 31 జడ్పీహైస్కూళ్ళల్లో అమలు చేస్తున్నామన్నారు. ప్రారంభంలో ఉన్న లోపాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియచేయాలని సూచించారు. గురువారం అండలూరు జడ్పీహైస్కూల్‌లో ఈ పథకంలో 180మందికి, మత్స్యపురి హైస్కూల్‌లో 250మంది విద్యార్థులకు మధురాన్న పథకం అమలు చేశారు. అదే విధంగా రాయకుదురు, కొణితివాడల్లో కూడా గోదావరి విద్యావికాస్ చైతన్య సొసైటీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించింది. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు విప్పర్తి సౌదామణి, యరకరాజు వెంకటసుబ్రహ్మణ్యంరాజు, పంపన వెంకటలక్ష్మి, పిప్పళ్ళ శ్రీరామ్ (నాని), గోదావరి విద్యావికాస్ చైతన్య సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు పోలిశెట్టి సత్యనారాయణ, సభ్యుడు కూనపురెడ్డి జయరాజు, ఎంఈవో వినాయకుడు, హెచ్‌ఎంలు విజయకుమారి, గోపాలకృష్ణ, రామారావు, రాఘవప్రసాద్, చింతా కనకయ్య పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న కృష్ణంరాజు

ఆదిత్య స్కూల్ డైరెక్టర్ కృష్ణంరాజుకు బెస్ట్ ఎడ్యుకేషనిస్ట్ అవార్డు

భీమవరంఎడ్యుకేషన్ : భీమవరం ఆదిత్య స్కూల్ డైరెక్టర్ కృష్ణంరాజుని బెస్ట్ ఎడ్యుకేషనిస్ట్‌గా గుర్తిస్తూ ఈ నెల 5వ తేదీన న్యూఢిల్లీలో ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సంస్థ మెమోంటో, ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈ మెమోంటోను మాజీ కేంద్రమంత్రి, మాజీ తమిళనాడు గవర్నర్ భీష్మనారాయణసింగ్, అఖిల భారత లాయర్ల అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఓపీ సక్సేనా చేతుల మీదుగా కృష్ణంరాజు అందుకున్నారు. దానితో పాటు ఇండియన్ సాలిడారిటీ కౌన్సిల్ వారు రాష్ట్రీయ విద్య గౌరవ గోల్డ్ మెడల్ అవార్డును కూడా అందించారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో కృష్ణంరాజుకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా కృష్ణంరాజు విద్యారంగంలో ఉంటూ ఎంతోమంది విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, యుగసుధ, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొవ్వాడలో క్విట్ ఇండియా వజ్రోత్సవ ర్యాలీ

భీమవరం రూరల్ : ఆనాటి స్వాతంత్రోద్యమంలో గ్రామ గ్రామాన దేశభక్తులు స్వాతంత్ర్యం మా జన్మహక్కు అంటూ ఉద్యమంలో ఉవ్వెత్తున పాల్గొన్నారని ఎమ్మెల్సీ కంతేటి సత్యనారాయణరాజు అన్నారు. కొవ్వాడ జిల్లా పరిషత్ పాఠశాలలో క్విట్‌ఇండియా వజ్రోత్సవాల్లో భాగంగా చెరుకువాడ రంగసాయి ఆధ్వర్యంలో క్విట్ ఇండియా అమరవీరుల జోహార్లు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కంతేటి సత్యనారాయణరాజు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో ఎంతోమంది దేశభక్తులు ఉద్యమాలు సాగించారని, వారి త్యాగాల మరిచిపోలేమన్నారు. అలాంటి త్యాగధనులను యువకులు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. 75వ వసంతాల క్విట్‌ఇండియా వజ్రోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్న చెరుకువాడ రంగసాయిని అభినందించారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా ర్యాలీని కొనసాగించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

భీమవరం :	99854 11550
,, రూరల్ :	94414 48581
,, టౌన్ :	94406 25154
,, క్రైం :	98665 93356
,, అర్బన్ :	99481 40404
వీరవాసరం :	98667 41833

సినిమా గైడ్ :

వీరవాసరం :

వీరహనుమాన్ లై

రామకృష్ణ (కొణితివాడ) జయజానకీ నాయక

ఆర్ఐగా రమణ బాధ్యతల స్వీకరణ

ద్వారకా తిరుమల : తహసీల్దారు కార్యాలయానికి ప్రమోషన్‌పై ఆర్ఐగా వచ్చిన ఎన్.వి.రమణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లజర్ల తాడిపూడి ఎత్తిపోతల పథకంలో భూసేకరణ సూపరింటెండెంట్‌గా పనిచేసిన రమణ ప్రమోషన్‌పై ఆర్ఐగా ద్వారకా తిరుమల తహసీల్దారు కార్యాలయానికి వచ్చినట్టు తెలిపారు. ఆర్ఐగా బాధ్యతలు స్వీకరించి మర్యాదపూర్వకంగా తహసీల్దారు సుజాతను కలిశారు. రమణను తహసీల్దారు సుజాత ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ద్వారకా తిరుమల మండలంలో..

ఆస్పత్రి సమాచారం :

ద్వారకా తిరుమల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలూ వైద్యసేవలు అందిస్తారు. వైద్యాధికారిణి కె.కేథరిన్ ఉదయం 9 గంటల నుంచి అందుబాటులో ఉంటారు. ఫోన్ : 9441718768

సంత మార్కెట్‌లు..

ఆదివారం ద్వారకా తిరుమల, బుధవారం జి.కొత్తపల్లి, గురువారం పంగిడిగూడెం, శుక్రవారం తిమ్మాపురం గ్రామాల్లో...

ధ్యాన, యోగా కేంద్రాలు :

దొరసానిపాడు గ్రామశివారులో శ్రీధ్యానమహా క్షేత్రంలో ధ్యాన శిబిరం నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ గంటసేపు ధ్యానం నేర్పిస్తారు. కోవచ్చు.. ఈ ధ్యాన క్షేత్రంలో అమావాస్య, పౌర్ణమినాడు శిక్షణ ఇస్తారు.
ఫోన్: 99484 44455(కొండబాబు, గురువు)

అన్నదానం :

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతి రోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. ఐదువేల మంది వరకు అన్నప్రసాదం అందజేస్తారు. శని, ఆది పర్వదినాల్లో మరింత ఎక్కువ మందికి అన్నప్రసాదం అందజేస్తారు..

ఫోన్ : 08829 271427

- ద్వారకా తిరుమల



నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	10.00	20.00
50 కేజీల బస్తా..		
	500	1000

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :

త్రినాథ్	నేనే రాజు నేనే మంత్రి
రామనాథ్	జయ జానకీ నాయకా


యర్నగూడెం :

నల్లజర్ల :

శ్రీనివాస	లై

అనంతపల్లి :

అన్నపూర్ణ	లై



కూరల సాగుకు కేరాఫ్ నల్లజర్ల..

ఆసక్తి చూపుతున్న మండల రైతులు - అధికారుల ప్రోత్సాహం భేష్

నల్లజర్ల :కూరగాయలకు ప్రస్తుతం మంచి గిరాకీ ఉంది. అందుకే కూరగాయల సాగు చేపట్టేందుకు మెట్ట ప్రాంత రైతులు మక్కువ చూపుతున్నారు. ఈ ప్రాంతం కూరగాయల సాగుకు అనుకులంగా ఉండడంతో నల్లజర్ల మండలమంతా వీటివైపే ఆసక్తి చూపుతున్నారు. విత్తనాలు, పందిర్లు, నీటి వసతి కోసం డ్రిప్ వంటి సౌకర్యాలపై ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తోంది. మండలంలో బీర, చిక్కుడు, టమాటా, వంగ, బెండ, దోస, సొరకాయ వంటి కూరగాయల సాగు దిగుబడి రైతులకు ఆశాజనకంగా ఉంది. నల్లజర్ల నుంచి జిల్లా నలుమూలలకు కూరగాయలను ఎగుమతులు చేసేలా మండలంలో రైతులు సిద్ధ పడుతున్నారు. వ్యవసాయ పరిశోధన కేంద్రం వెంకట్రామన్నగూడెంలో ఉండటం కూడా మండలానికి కలిసొచ్చింది.. శాస్త్రవేత్తలు సైతం నల్లజర్ల మండలంలో రైతులకు క్షేత్రస్థాయిలో పరిశోధనలు జరిపి తగు సూచనలు జారీ చేస్తున్నారు. రైతులకు అందాల్సిన సబ్సిడీ చేరేలా చూడటం, ఉద్యానవన శాఖ అధికారి జి.లక్‌పతి ప్రోత్సాహం కూరగాయల సాగుపై రైతుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది..

కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలి


ప్రగడ రాజు, మారెళ్ళమూడి



మండలంలో కూరగాయలు పండించే రైతులకు తమ పంటను నిల్వ చేసుకుని ధర ఉన్నప్పుడు అమ్ముకునేలా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తే రైతులకు మరింత ప్రోత్సాహం లభిస్తుంది.

దళారుల వల్ల నష్టపోతున్నాం..

రుద్ర శ్రీను, తెలికిచర్ల



మండలానికో రైతు మార్కెట్ ఏర్పాటు చేసి దళారుల వల్ల నష్టపోకుండా ఉంటాం. కూరగాయలను రైతులు మార్కెట్‌కు తరలించడానికి రవాణా సౌకర్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

20న వైసీపీ మండల సమావేశం

ద్వారకా తిరుమల : ఈనెల 20న నల్లజర్ల మండలం అచ్చెన్నపాలెం కల్యాణ మండపంలో బూత్ కమిటీల సమావేశం నిర్వహిస్తున్నట్టు నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ తలారి వెంకట్రావు తెలిపారు. మండలంలోని దొరసానిపాడులో వైసీపీ మండల కన్వీనర్ బుసనబోయిన సత్యనారాయణ స్వగృహం వద్ద పార్టీ మండల సమావేశం బుధవారం జరిగింది. సమావేశంలో తలారి వెంకట్రావు మాట్లాడుతూ టీడీపీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. ఈ నెల 20న జరిగే సమావేశంలో బూత్ స్థాయి కమిటీల సభ్యులకు నవరత్నాల పథకాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రతాపనేని వాసు, పోలిన నారాయణ, వై. నాగేశ్వరరావు, గంజి ప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అన్నవరం, బీసీ సెల్ అధ్యక్షుడు డొప్పసాని రాధాకృష్ణ, దాకారపు అగ్గియ్య, డొప్పసాని రాంబాబు, దాసరి యేసురత్నం, గుమ్మడి శ్రీను, గుర్రాల లక్ష్మణ్ పాల్గొన్నారు.



డైట్ ప్రిన్సిపాల్ చంద్రకళకు జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

ఎలైట్‌లో విద్యార్థుల ఫ్రెషర్స్ డే

నల్లజర్ల : దూబచర్ల ఎలైట్ కళాశాల విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దూబచర్ల నాగరత్న ఫంక్షన్ హాల్లో ఎలైట్ ప్రిన్సిపాల్ కలగర శ్రీలక్ష్మి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి డైట్ ప్రిన్సిపాల్ చంద్రకళ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టుదలతో చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించడం సులభతరమన్నారు. దూబచర్ల ప్రభుత్వ డైట్ కళాశాలలో చదివిన రేణింకి గోపాలకృష్ణ ఐఏఎస్‌కు ఎంపికైనట్టు గుర్తు చేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం డైట్ ప్రిన్సిపాల్ చంద్రకళను, పెద్ద తిరుపతి స్టేట్ బ్యాంక్ మేనేజర్ వీరదాస్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దావులూరి ప్రభాకరరావు, డైరెక్టర్లు సుబ్బారావు, సుదర్శనరావు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రేపు క్రీడాకారుల ఎంపిక

దేవరపల్లి : దేవరపల్లి బీహెచ్ఎస్ఆర్, వీఎల్ఎం డిగ్రీ, పీజీ కళాశాలలో అండర్-19 విభాగంలో ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, క్రికెట్ పోటీలకు ఎంపికలు ఈ నెల 18న జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.భాస్కరరావు పేర్కొన్నారు. విలే కరులతో మాట్లాడుతూ జిల్లా స్థాయి జట్టు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు 10వ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్ తీసుకు రావాలని వివరాలకు(90521 27200) సంప్రదించాలని కోరారు.



చిన్నారులకు మధురాన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

ప్రభుత్వ సౌకర్యాలను వినియోగించుకోండి

నల్లజర్ల : విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే సదుపాయలను సద్వినియోగం చేసుకుని తమ బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం నల్లజర్ల మండలం పోడవరం హైస్కూల్లో జిల్లా రైస్‌మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న మధురాన్నం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు తానే స్వయంగా వడ్డించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య మెరుగుపడిందని ప్రైవేటు స్కూళ్లను ఆశ్రయించి నష్టపోవద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జమ్ముల సతీష్, టీడీపీ మండలాధ్యక్షుడు ఏలేటి సత్యనారాయణ, రైస్‌మిల్ అసోసియేషన్ సభ్యులు చలంచర్ల సత్యనారాయణ, హెచ్ఎం శంకరుడు పాల్గొన్నారు.

వైసీపీని గ్రామ స్థాయి పటిష్ఠం చేయాలి

దేవరపల్లి : వైసీపీని గ్రామస్థాయిలో ప్రతిష్ట పర్చేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్టు ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పాల వెంకట కనకదుర్గారావు పేర్కొన్నారు. బుధవారం రాత్రి పార్టీ కార్యాలయం వద్ద గ్రామాధ్యక్షుడు గంగాధరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో దుర్గారావు మాట్లాడుతూ తమ పార్టీకి జీవకర్రగా ఉన్న ప్రశాంత్ కిషోర్ ఈనెల 20న జిల్లాలోని అచ్చన్నపాలెంలో శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారని, దీనికి పార్టీలోని యువకులను సన్నద్ధం చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కవల శ్రీను, గోపాలపురం ని యోజకవర్గ కన్వీనర్ సి.వి.రావు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



కానిస్టేబుల్ మధుసూదనకు ప్రతిభా అవార్డు..

దేవరపల్లి : దేవరపల్లికి చెందిన కానిస్టేబుల్ దున్న మధుసూదన్ ఏలూరులో మంగళవారం ప్రతిభా అవార్డు అందుకున్నారు. ఉద్యోగ బాధ్యతలు అత్యంత ప్రతిభావంతంగా నిర్వహించినందుకు గాను ఆయనకు ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా మధుసూదన్‌ను పలువురు అభినందించారు.

లక్ష్మీ నర్సింహస్వామికి ప్రత్యేక పూజలు

ద్వారకా తిరుమల : ఐ.ఎస్.జగన్నాథపురం గ్రామంలో సుందరగిరిపై ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తరించారు.

17 నుంచి లక్ష్మీపురంలో శ్రీవారి పవిత్రోత్సవాలు

ద్వారకా తిరుమల :లక్ష్మీపురం గ్రామంలో ఉన్న జగన్నాథ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వేంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు తెలిపారు. దేవాలయంలో అర్చకులు, వేద పండితులు పవిత్రోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘ అభివృద్ధిపై సమీక్ష

ద్వారకా తిరుమల : బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘం ఏర్పాటు చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక యాదవ కల్యాణ మండపం వద్ద అభివృద్ధి కార్యక్రమాలపై బుధవారం సమీక్షా నిర్వహించారు.బీసీ నియోజకవర్గ కన్వీనర్ కూరాకుల వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ సంఘం ఏర్పాటు చేసిన నాటి నుంచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. త్వరలోనే భారీ బహిరంగ సభ నిర్వహించడానికి సమావేశం, ఐదుగురు ప్రముఖ వైద్యులతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడానికి తీర్మానించినట్టు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంఘం మండలాధ్యక్షుడు జుత్తిగ శ్రీనివాసరావు, పాకనాటి శ్రీను, కులపాము రామారావు, తేలు బుజ్జి, సిర్రా భరత్, మద్దాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలపై నిరసన

ద్వారకా తిరుమల : ఎస్సీలపై మంత్రి ఆదినారాయణరెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తగదని గోపాలపురం నియోజకవర్గ మాల మహానాడు కన్వీనర్ బి.బజారయ్య అన్నారు. మండలంలోని జి.కొత్తపల్లిలో మంత్రి ఆదినారాయణ చేసిన వ్యాఖ్యలపై బుధవారం నిరసన వ్యక్తం చేశారు. చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, మంత్రిని బర్తరఫ్ చేయాలని ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో యు.మోహన్, కస్సే బాలకృష్ణ, బోడ శ్రీను, బోడ గంగరాజు, కొక్కిరపాటి గోతియ్య, ఉండ్రాజవరపు రాజేష్ పాల్గొన్నారు.

నల్లజర్లలో : మార్కెట్ శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డిపై ఎస్సీఎస్టీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని నియోజకవర్గ మాల మహానాడు నాయకుడు చవ్వకుల ధర్మరాజు, మండల నాయకుడు మోదుగ సుబ్బారావు పేర్కొన్నారు. ఇటీవల మంత్రి దళితులపై చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. దళితుల ఓట్లతో గెలిచి దళితులపైనే అవమానకరంగా మాట్లాడితే సహించేది లేదన్నారు.



ద్వారకా తిరుమలలో నిరసన తెలుపుతున్న నాయకులు

దాతలకు సత్కారం

జంగారెడ్డిగూడెం: పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని మండల విద్యా శాఖాధికారి బుద్దుల రాముడు అన్నారు. బుధవారం మండలంలోని శ్రీనివాసపురం ఎంపీపీ మెయిన్ పాఠశాలలో దాతల ఆత్మీయ సదస్సు నిర్వహించారు. అనంతరం దాతలను ఘనంగా సత్కరించారు. దాతలు ఓఎన్‌జీసీ సంస్థ ప్రతినిధి టీఎన్ కుమార్ దంపతులు, భోగరాజు శ్రీనివాస్, ఎల్ఐసీ ఎగ్జిక్యూటివ్ క్లబ్ సభ్యులు అన్వర్ బాషాలను పాఠశాల సిబ్బంది సత్కరించారు. ఈ సందర్భంగా ఓఎన్‌జీసీ ప్రతినిధి కుమార్ పాఠశాలకు కంప్యూటర్‌ను బహుకరించారు. హెచ్ఎం పంగం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎం.పోతురాజు, సీహెచ్ నాగవెంకటలక్ష్మి పాల్గొన్నారు.





లక్కవరం- దేవులపల్లి గ్రామాల రహదారిపై పడి ఉన్న చెట్టు మోడు

ఆదమరిస్తే.. అంతే!

దేవులపల్లి- లక్కవరం గ్రామాల మధ్య రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న చెట్టు మోడు

రాత్రి సమయంలో వేగంగా వెళ్లే వాహనదారులు తస్మాత్ జాగ్రత్త.. పట్టించుకోని అధికారులు

జంగారెడ్డిగూడెం : పట్టించుకుంటే పరిష్కారం అయ్యే చిన్న సమస్య ప్రాణాలను తీసేందుకు ఎదురు చూస్తుంది. ఎవరైనా బలైతేనే కానీ అధికారులు కూడా స్పందించేట్టు లేరు. ఇక్కడ పరిస్థితిని చూస్తే ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందాల్సిందే. మండలంలోని దేవులపల్లి-లక్కవరం గ్రామాల మధ్య పది రోజుల క్రితం భారీ వృక్షం రోడ్డుపై పడింది. ఆ సమయంలో వాహనాలు వెళ్ళేందుకు కూడా లేకుండా చెట్టు లక్కవరం గ్రామ ప్రధాన రహదారిపై పడింది. రాకపోకలు బంద్ కావడంతో ప్రయాణికులు అధికారులకు సమాచారం అందించారు. ఇక తెలియనిదేముంది అధికారులు వచ్చి చేసే సమయానికి పుణ్యకాలం ముగుస్తుందని భావించిన రైతులు తాత్కాలికంగా వాహనాలు నడిచే విధంగా పడిన చెట్టును నరికి పక్కకు లాగారు. అయితే మిగిలిన చెట్టు మోడు మాత్రం ప్రమాదకరంగా రోడ్డుపైనే ఉంది. రాత్రయ్యిందంటే ఈ రహదారి అంతా చీకటి మయం. చుట్టు పొలాలు, చెట్లే ఉండడంతో అంతా నిర్మానుష్యంగా చీకటి అలుముకుటుంది. ఈ సమయంలో వేగంగా వెళ్ళే వాహనదారులు ఈ చెట్టు మోడును ఢీకొనే ప్రమాదం ఉన్నదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజులు గడుస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోపోవడం విడ్డూరంగా ఉంది. అయితే ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవిస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరిస్తున్నారు.

ఉద్యోగి స్వరం



కార్యదర్శులపై పని భారం తగ్గించాలి

ఆర్.తాపయ్య, కార్యదర్శి, తిర్లాపురం

‘ గ్రామ పంచాయతీ కార్యదర్శులపై అదనపు భారం పడుతుంది. దీంతో పూర్తిస్థాయిలో గ్రామ పంచాయితీల్లో సమస్యలపై దృష్టి సారించలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కార్యదర్శులకు పింఛన్ల పంపిణీ, ఇతర బాధ్యతలు అదనంగా అప్పగిస్తున్నారు. కార్యదర్శుల పోస్టులు ఖాళీగా ఉండడంతో వేరే గ్రామ పంచాయతీల బాధ్యతను కూడా అదనంగా నిర్వహించాల్సి వస్తుంది. పోస్టును భర్తీ చేస్తే కార్యదర్శులపై పని భారం తగ్గుతుంది. ’

● వేలేరుపాడు

గోరఖ్‌పూర్ మృతులకు కొవ్వొత్తులతో నివాళి



కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం టౌన్ : డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ గోరఖ్‌పూర్‌లో చిన్నారుల మృతికి నివాళులు అర్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. చెగువీరా నిలయం నుంచి బస్టాండ్ మీదుగా బుట్టాయిగూడెం రోడ్డులో పొట్టి శ్రీరాముల సెంటర్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అలాగే ప్రజా సంఘాల కార్యదర్శులు మునపర్తి ప్రసాద్, వెంకట రాజులు మాట్లాడుతూ గోరఖ్‌పూర్ ఆస్పత్రిలో ఆక్సిజన్ అందక చిన్నారులు మృతి చెందడం బాధాకరమన్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. చిన్నారుల కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని, భవిష్యత్‌లో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆకస్మికంగా మరణించిన చిన్నారులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈర్యాలీలో డీవైఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు వంగా గోపి, మండల అధ్యక్ష, కార్యదర్శులు గాడి శ్రీనివాస్, ఎస్‌కె. మాబు సుభాని, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు పంపిణీ చేసిన దృశ్యం

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు అందజేత

జంగారెడ్డిగూడెం : అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో లబ్ధిచేకూరుతుందని జిల్లా రజక సంక్షేమ కమిటీ డైరెక్టర్ చాటపర్తి పోసిబాబు అన్నారు. బుధవారం మండలంలోని అక్కంపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి చాటపర్తి పోసిబాబు, 7వ వార్డు మెంబర్ ఈబిచర్ల జ్యోతి ఆర్థిక సహాయంతో కేంద్రానికి కుర్చీలు, పనిముట్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గంధం గోపాలకృష్ణ, ఎంపీటీసీ వింజుమూరి సంజీవరావు, గొల్లమందల శ్రీనివాసరావు, పారేపల్లి సిద్దయ్య, పారేపల్లి వెంకటేశ్వరరావు, అంగన్‌వాడీ టీచర్ ఎం.లక్ష్మీదేవి, పి.చంద్రకళ, విజమూరి ప్రభాకరరావు పాల్గొన్నారు.

పోగొండ నిర్వాసితులకు రూ.10 లక్షలు పరిహారం ఇవ్వాలి

జంగారెడ్డిగూడెం: పోగొండ రిజర్వాయర్ నిర్వాసిత గిరిజన రైతాంగానికి ప్రత్యేక ప్యాకేజీ ద్వారా ఎకరాకు రూ.10లక్షలు ప్రకటించాలని పోగొండ రిజర్వాయర్ నిర్వాసిత గిరిజన సమితి అధ్యక్షుడు గన్నే బుచ్చిరాజు, ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు మడకం వెంకటేశ్వరరావు, ప్రజా చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.అమర్, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎం.శుభాకర్‌లు డిమాండ్ చేశారు. బుధవారం వశిష్ట దండమూడి కళ్యాణ మండపంలో పోగొండ రిజర్వాయర్ నిర్వాసిత ఏడు గ్రామాల గిరిజన రైతాంగం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోగొండ రిజర్వాయర్ నిర్వాసిత రైతాంగానికి ప్రత్యేక ప్యాకేజీ కోసం ఈనెల 21వ తేదీన ఆర్డీవో కార్యాలయం వద్ద ఏడు గ్రామాల రైతులంతా వినతిపత్రాలను అందజేస్తారన్నారు. అదే రోజు మధ్యాహ్నం దండమూడి కళ్యాణ మండపలంలో సదస్సు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పోగొండ నిర్వాసిత గ్రామాలు చింతలగూడెం, నాగంపాలెం, మంగయ్యపాలెం, దండిపూడి, పాలకుంట, లంకాలపల్లి, రాచూరు గ్రామాలకు చెందిన నిర్వాసితులు పాల్గొన్నారు.



పోగొండ నిర్వాసితుల సమావేశంలో మాట్లాడుతున్న ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు మడకం వెంకటేశ్వరరావు



నిరసన వ్యక్తం చేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

మంత్రి వ్యాఖ్యలకు ఎంఆర్‌పీఎస్ నిరసన

జంగారెడ్డిగూడెం టౌన్: దళితుల పట్ల మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఎంఆర్‌పిఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కడప జిల్లాని ఒక ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన మంత్రి దళితులు శుభ్రంగా ఉండరు, సరిగ్గా చదువు కూడా రాదు కాని వాళ్లు సూపరిటెండెంట్లు అయిపోతారు అని మాట్లాడడం సరైంది కాదని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నేత విస్సంపల్లి సిద్దు మాదిగ అన్నారు. నిన్ను మంత్రిని చేసింది ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలన్న సంగతి మర్చిపోవద్దన్నారు. రిజర్వేషన్లు అనేవి సామాజిక వెనుకబాటు తనానికి, అంటరానితనానికి గాని పేదరికంకు కాదన్నారు. దళిత, గిరిజనులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రిని మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడువాయి ఎంఆర్‌పిఎస్ గ్రామ అధ్యక్షులు జయమాదిగ, సతీష్ కుమార్, కంకిపాటి రామారావు, రాంబాబు, వినోద్, శ్రీను, సూర్యచంద్రరావు, నాగేంద్ర, మధు, ప్రేమ్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మీ	ఫిదా
సౌభాగ్య	జయ జానకి నాయక
,, స్క్రీన్-2	నక్షత్రం
శ్రీ పద్మ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీ రాజరాజేశ్వరి	లై

కమిషనర్‌కు అభినందన





కమిషనర్ వెంకటేశ్వరరావును అభినందిస్తున్న చైర్మన్, తదితరులు (ఇన్‌సెట్‌లో) మానవత సభ్యులు అభినందిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న జంగారెడ్డిగూడెం నగరపంచాయతీ కమిషనర్ చోడగం వెంకటేశ్వరరావును బుధవారం చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి, కార్యాలయ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ అట్లూరి రామమోహనరావు, కౌన్సిలర్‌లు బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, నంబూరి రామచంద్రరాజు, తూటికుంట దుర్గారావు, టీడీపీ నాయకులు రాజాన సత్యనారాయణ, మద్దిపాటి నాగేశ్వరరావు, కొండ్రెడ్డి కిషోర్ తదితరులు ఉన్నారు.

అలాగే కమిషనర్ వెంకటేశ్వరరావును మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ జిల్లా కార్యదర్శి కెజె మాథ్యూస్, మండల కార్యదర్శి టి.మధుకుమార్, రీజనల్ చైర్మన్ దల్లి రామాంజనేయరెడ్డి, పెద్ది వీర్రాజురెడ్డి, భూపతిదేవ్, విడి గుప్త, శ్రీనివాస్, బడే పాపారావు తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

జంగారెడ్డిగూడెం	:9603519823
,, టౌన్	:9866666757
కుక్కునూరు	:9440255016
వేలేరుపాడు	:9440242054



ఉద్యోగి స్వరం



తెలుగు మీడియం కొనసాగించాలి

గెల్లా రాజు, యూటీఎఫ్ నాయకుడు, చాగల్లు

"అందరికి నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మునిసిపల్ పాఠశాలల్లో ఫౌండేషన్ కోర్సుల పేరుతో కొద్ది మందికి ప్రత్యేక బోధన ఏర్పాట్లు చేస్తున్నారు. తెలుగు మీడియంను మునిసిపాలిటీల్లో పూర్తిగా రద్దు చేయడం తగదు. తెలుగు, ఇంగ్లీషు మీడియంలు రెండు కొనసాగిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని గాలి కొదిలేశారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా కొత్త పాఠశాలలు ఏర్పాటు కావడం లేదు. స్వయం పోషక స్వతంత్ర్య పాఠశాలల చట్టం-2017 పేరుతో చట్టం తీసుకురావడానికి ప్రభుత్వం పని చేస్తుంది. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలు మూతపడతాయి. దీనిని అందరు వ్యతిరేకించాలి. అన్ని వర్గాలకు నాణ్యమైన విద్యను ప్రభుత్వమే అందించేలా చర్యలు తీసుకోవాలి."

● చాగల్లు



ఆర్టీసీ సమాచారం..

- ఉదయం 8గంటలకు కొవ్వూరు-ఇచ్ఛాపురం(డీలక్స్ సర్వీసు వయా విశాఖ, టెక్కలి)
- రాత్రి 7-15కు కొవ్వూరు-హైదరాబాద్,(బీహెచ్ఈఎల్) రిజర్వేషన్ సౌకర్యం కలదు.
- ఉదయం 5-15కు, మధ్యాహ్నం 2-15కు కొవ్వూరు నుంచి విజయవాడ
- ఉదయం 7-20కు, కొవ్వూరు-భద్రాచలం
- ఉదయం 9-15, రాత్రి 9-15కు కొవ్వూరు నుంచి రాజమండ్రి, గుంటూరు మీదుగా మాచర్ల
- ఆర్టీసీ ఎంక్వయిరీ.. 08813-231514

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు	: 94900 86600
తాళ్లపూడి	: 94410 87274
చాగల్లు	: 94404 15499

సినిమా గైడ్

కొవ్వూరు :	
గాయత్రి	జయ జానకి నాయక
అనన్య	లై, నేనే రాజు.. నేనే మంత్రి
చాగల్లు :	
వెంకటకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి
వెంకట్రామా	జయ జానకి నాయక

రాధా కృష్ణులకు విశేష పూజలు

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

కొవ్వూరు టౌన్ : జై గోవింద కృష్ణ.. జై గోపాలకృష్ణ.. హరే రామ.. హరే కృష్ణ నామ సంకీర్తనలతో గోష్పాద క్షేత్రం మారుమోగింది. బుధవారం కొవ్వూరు గోష్పాద క్షేత్రంలోని గీతా మందిరంలో భక్తి హృదయ జ్ఞాని మహరాజ్ ఆధ్వర్యంలో శ్రీ కృష్టాష్టమి ముగింపు వేడుకలు నిర్వహించారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాధాకృష్ణులకు అభిషేకాలు



అన్నసమారాధన నిర్వహిస్తున్న దృశ్యం

నిర్వహించారు. తులసి మాలలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞాని మహరాజ్ మాట్లాడుతూ మానవ జీవితంలో కష్టనష్టాలు, సుఖదుఖాలను ఒకేవిధంగా స్వీకరించాలని భగవద్గీతలో శ్రీకృష్ణుడు బోధించాడన్నారు. సమాజంలో ప్రతీ ఒక్కరూ ప్రేమ, సేవాభావంతో ఉత్తమ మార్గంలో ప్రయాణించాలన్నారు. కృష్ణాష్టమి ముగింపు వేడుకలను పురస్కరించుకుని ఆలయంలో మహాన్నసమారాధన నిర్వహించారు.

గౌడీయ మఠంలో... లాంచీల రేవు సమీపంలోని గౌడీయ మఠంలో ఉప పీఠాధిపతి త్రిదండి శ్రీమద్భక్తి సుధీర దామోదర మహరాజ్ ఆధ్వర్యంలో శ్రీనందమహరాజ్‌ల ఆనందోత్సవం నిర్వహించారు. కృష్ణాష్టమి ముగింపు పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి దేవతామూర్తులను వివిధ పుష్పాలతో అలంకరించి నీరాజన మంత్రపుష్పాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పిండి వంటలతో పాలు, వెన్నతో మహా నైవేద్యం హారతి మహా ప్రసాద వితరణ చేశారు. రాత్రి సుధీర దామోదర మహరాజ్, రమణ కృష్ణ దాస్‌లు భాగవత ప్రవచనం అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.



రాధాకృష్ణులకు పూజలు నిర్వహిస్తున్న పండితులు

రేపటి నుంచి సోపానం ఇంటర్వ్యూలు

కొవ్వూరు : వివిధ కార్పొరేషన్‌లలో రుణాల కోసం స్వయం ఉపాధి సోపాన పథకంలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు శుక్రవారం నుంచి 31వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ఎ.రాము తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో కార్పొరేషన్‌లో ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, క్రిస్టియన్, కాపు కార్పొరేషన్ ద్వారా 3వేల 251 మంది లబ్ధిదారులు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరందరికి శుక్రవారం ఉదయం9గంటల నుంచి మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం ధర్మవరానికి సంబంధించిన 134 మంది అభ్యర్థులను ధర్మవరం ఆంధ్రాబ్యాంక్ అధికారులు, 19వ తేదీన తోగుమ్మికి సంబంధించి 92 మంది అభ్యర్థులను కొవ్వూరు ఆంధ్రాబ్యాంక్, 21న కాపవరానికి సంబంధించి 286మంది అభ్యర్థులను కొవ్వూరు సిండికేట్ బ్యాంక్, 22న ఐ.పంగిడికి సంబంధించి 272 మంది అభ్యర్థులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 22న దేచర్లకు సంబంధించి 22మంది అభ్యర్థులను గౌరీపట్టణం, ఆంధ్రాబ్యాంక్ అధికారులు మధ్యాహ్నం 3గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. 23న పశివేదల, వేములూరు గ్రామాలకు సంబంధించి 287మంది అభ్యర్థులకు పశివేదల బ్యాంక్ ఆఫ్ ఇండియా, 24న ఆరికరేవుల, చిడిపి, కుమారదేవంకు సంబంధించి 401మంది అభ్యర్థులకు బ్యాంక్ ఆఫ్ బరోడా, 26, 28న దొమ్మేరు, పెనకనమెట్టకు సంబంధించి 792కి దొమ్మేరు బ్యాంక్ ఆఫ్ ఇండియా 29,30,31 తేదీల్లో వాడపల్లి, మద్దూరు, మద్దూరులంక, సీతంపేట గ్రామాలకు సంబంధించి 927మంది అభ్యర్థులకు వాడపల్లి బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. దేచర్ల మినహా అన్ని అన్ని గ్రామాల అభ్యర్థులు ఉదయం 9గంటలకు హాజరు కావాలని ఎంపీడీవో రాము కోరారు.

ఘన వ్యర్థాల నిర్వహణపై శిక్షణ

ఐ పంగిడి(కొవ్వూరు) : చెత్త నుంచి సంపద తయారీ కేంద్ర నిర్వహణలో ఐ.పంగిడి గ్రామ పంచాయతీ శిక్షణ కేంద్రంగా ఎంపిక కావడం హర్షణీయమని ఎంపీపీ వాడవల్లి రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని ఐ పంగిడి ఘన వ్యర్థాల నిర్వహణ శిక్షణ కేంద్రంలో కొవ్వూరు, చాగల్లు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల స్థాయి అధికారులకు ఘన వ్యర్థాల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పొట్రు సుజాత అధ్యక్షత వహించారు. ఈవోఆర్డీ కె. జోగేశ్వరరావు స్థలం ఎంపిక షెడ్ల నిర్మాణం రిసోర్స్‌పర్సన్ వైవీఎస్.కామేశ్వరరావు, వర్మికంపోస్టు తయారీ, మార్కెటింగ్ తదితర అంశాలపై శిక్షణ అందించారు. తడి, పొడి చెత్త సేకరణ, వేరు చేయు విధానం సంపద కేంద్రం వద్ద కల్పించాల్సిన వసతులు, వర్మీకంపోస్టు కిట్‌లు తయారు చేయు విధానం,ఆపరేషన్ జీరో వేస్ట్ వంటి ఐదు అంశాలపై శిక్షణ అందించారు. కార్యక్రమంలో స్మార్ట్ విలేజ్ పార్ట్‌నర్ పీకే.రంగారావు, ఉప సర్పంచ్ కోట దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీ, జడ్పీటీసీలకు తడి, పొడి చెత్త సేకరణపై శిక్షణ అందిస్తున్న దృశ్యాలు

స్నేహితుల చేయూత



ఆర్థిక సహాయం అందజేస్తున్న నందిగం వెంకట సుబ్బారావు

కొవ్వూరు : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన స్నేహితుల కుటుంబానికి విద్యార్థులు ఆర్థిక సహకారం అందజేశారు. కొవ్వూరు ఏబీఎన్ పిఆర్ఆర్ కళాశాలలో బీఎస్సీ 3వ సంవత్సరం చదువుతున్న గునిసేల సత్తిపండు ఈనెల 4న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సత్తిపండు కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో ఒకపక్క చదువుకుంటూ ఖాళీ సమయంలో కూలీ పనులకు వెళుతూ కుటుంబానికి ఆసరాగా ఉండేవాడు. సత్తిపండు ఆకస్మికంగా మృతి చెందడంతో తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు, వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులను బుధవారం ఏబీఎన్ పీఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నందిగం వెంకట సుబ్బారావు, సత్తిపండు స్నేహితులు పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సేకరించిన 61 వేల 240 రూపాయలను దేవరపల్లి మండలం త్యాజంపూడిలో సత్తిపండు తండ్రి వెంకటేశ్వరరావుకు ప్రిన్సిపాల్ సుబ్బారావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు జి.గోపాలకృష్ణ, డి.రామలింగేశ్వరరావు, ఎం.ప్రసాద్, విద్యార్థులు ఎస్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

యాకోబు కుటుంబాన్ని ఆదుకోవాలి

కొవ్వూరు : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యాకోబు కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మాసా ఆనంద్ అన్నారు. బుధవారం స్థానిక 2 వార్డులో బీజేపీ దళిత మోర్చ పట్టణ సమావేశం వీరవల్లి మోహనరాయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఇటీవల పాలకోడేరు మండలం గరగపర్రు దళిత సాంఘిక బహిస్కరణ విషయంలో అదే గ్రామానికి చెందిన యాకోబు మృతి చెందిన ఘటనలో యాకోబు కుటుంబం ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి.శ్రీనివాసరావు, బి. అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆదినారాయణరెడ్డి వాఖ్యలపై కేవీపీఎస్ ఆగ్రహం

కొవ్వూరు టౌన్ : స్వాతంత్ర్య దినోత్సవం నాడు రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులు నేటికి అంటరాని వారు, శుభ్రంగా ఉండరు అంటూ చేసిన వాఖ్యలను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం తీవ్రంగా ఖండించింది. బుధవారం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.ఎం.సుందరబాబు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరబాబు మాట్లాడుతూ ఆది నుంచి సమాజంలో దళితుల భాగస్వామ్యం ఏమిటో మంత్రి తెలుసుకుని మాట్లాడాలన్నారు. మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండించిన వారిలో జొన్నకూటి శేకర్, పి.చినబాబు, బి.రవి, ఆదినారాయణ, శ్యామ్‌సన్, తదితరులు పాల్గొన్నారు.

రుణాలు మంజూరులో బ్యాంకర్ల అలసత్వం

కొవ్వూరు టౌన్ : స్వయం ఉపాధి సోపాన పథకానికి బ్యాంకర్లు సహకరించడం లేదని టీడీపీ జిల్లా కార్యదర్శి కేవీకే.రంగారావు అన్నారు. బుధవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వం ద్వారా ఉపాధి అందించాలనే ఉద్దేశంతో వివిధ కార్పొరేషన్‌ల ఆధ్వ ర్యంలో స్వయం ఉపాధి సోపానం ద్వారా ఉపాధి అందించాలని ప థకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ఈ పథకానికి తూట్లు పొడిచే విధంగా బ్యాంకర్లు వ్యవహరిస్తున్నారని రంగారావు ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు మంజూరైనా లబ్ధిదారులను నెలలు తరబడి బ్యాంకులు చుట్టూ తిప్పుతున్నారన్నారు. దీనిపై కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన కోరారు.

వృద్ధులకు వాసవీ క్లబ్ వితరణ

కొవ్వూరు టౌన్ : సమాజ సేవా కార్యక్రమాల్లో వాసవి క్లబ్ ముందుంటుందని డిప్యూటీ గవర్నర్ వీ.వీ.సత్యనారాయణ అన్నారు. అధికారిక పర్యటనలో భాగంగా బుధవారం కొవ్వూరు విచ్చేసిన ఆయన స్థానిక లెప్రసీ కాలనీలోని వృద్ధులు, వికలాంగులకు వాసవీ క్లబ్ అధ్యక్షుడు గ్రంధి ప్రవీణ్ ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులకు పాదరక్షలు పంపిణీ చేశారు. అనంతరం గోష్పాద క్షేత్రంలోని గీతా మందిరంలో గోపూజ, గోసేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గో సంరక్షణలో భాగంగా రెండు క్వింటాళ్ల దానా అందజేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ మద్దుల సత్యనారాయణ, డిస్ట్రిక్ట్ చైర్మన్ కొల్లేపర శ్రీనివాస్, వలివేటి ప్రసాద్, మట్టె నారాయణమూర్తి, బంగారు కాశీ అన్నపూర్ణ, గ్రంధి వీరభద్రస్వామి, నూలి సత్యనారాయణ, గోనగిరి అయ్యప్ప, శివరామకృష్ణ, కాకి అనిల్ సూర్య పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

చాగల్లు : స్థానిక జైపూర్ సుగర్స్ కంపెనీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని, ఫ్యాక్టరీని వెంటనే తెరిపించి కార్మికులకు, రైతులకు నష్టం జరగకుండా చూడాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నారాయణ కోరారు. బుధవారం ఫ్యాక్టరీ ఆవరణ ఎదురుగా కార్మికులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. నారాయణ మాట్లాడుతూ 10నెలలుగా కార్మికులు వేతనాలు చెల్లించకపోతే ఏవిధంగా జీవనం సాగిస్తారని ప్రశ్నించారు. స్పందించకపోతే ఆమరణ దీక్షలకు దిగుతామని హెచ్చరించారు. సంఘ అధ్యక్షుడు నీరుకొండ కృష్ణారావు, కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, ఐఎన్‌టీయూసీ నాయకులు అప్పారావు, శ్రీనివాసరావు, అగస్త్యేశ్వరరావు, చిన్నారావు, తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి సోపానం ఇంటర్వ్యూలు

తాళ్ళపూడి : స్వయం ఉపాధి సోపానం లబ్ధిదారులకు శుక్రవారం నుంచి 31వ తేదీ వరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీఓ జీ.జ్యోతిర్మయి అన్నారు. దరఖాస్తులు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, క్రిష్టియన్, మైనార్టీ, ముస్లింల అభ్యర్థులు హాజరు కావాలని అన్నారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. మండలంలో అన్ని పంచాయతీలలో దరఖాస్తుదారులకు తెలియజేయడానికి టాంటాంలు నిర్వహించాన్నారు. అభ్యర్థులు తమ వెంట ఆధార్, రేషన్, కుల ధ్రువీకరణ, విద్యార్హత పత్రాల జిరాక్స్‌లతో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్‌లు మూడు కాపీలు తీసుకురావాలని సూచించాలన్నారు. శుక్రవారం ఉదయం 9గంటల నుంచి ఆంధ్రాబ్యాంకు-ధర్మవరం పరిధిలోని మలకపల్లి అభ్యర్థులకు, పంగిడి యూనియన్‌బ్యాంకు పరిధిలోని తిరుగుడుమెట్ట అభ్యర్థులకు, 19న అన్నదేవరపేట బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలోని అభ్యర్థులకు, 21న పెద్దేవం ఎస్‌బిఐ పరిధిలోని అభ్యర్థులకు, 29న ప్రక్కిలంక ఎస్‌బీఐ పరిధిలో గజ్జరం, ప్రక్కిలంక, తాళ్ళపూడి, పోచవరం అభ్యర్థులకు, 30న తాళ్ళపూడి ఆంధ్రాబ్యాంక్ పరిధిలో తాళ్ళపూడి, వేగేశ్వరపురం, బల్లిపాడు అభ్యర్థులకు 31న డీసీసీబీ తాళ్ళపూడి పరిధిలో తాళ్ళపూడి, బల్లిపాడు, రావూరుపాడు, వేగేశ్వరపురం అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలియజేశారు.

దాతల సహకారంతో మౌలిక వసతులు

ఉండ్రాజవరం: దాతలు సహకారంతో పాఠశాలలో మౌలిక వసతులు సమకూరుతున్నట్లు మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ఆచంట వీర వెంకటలక్ష్మి తెలిపారు. మండలంలోని సూర్యా రావుపాలెం హైస్కూలుకు గతంలో యూపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన అవనిగడ్డ వెంకట రమణారావు వారి తల్లిదండ్రులు జ్ఞాపకార్థం పాఠశాలలో డిజిటల్ తరగతి ఏర్పాటు చేసేందుకు రూ.50 వేలు విరాళం బుధవారం అందజేశారు. పదవ తరగతిలో గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థులకు నిమ్మగడ్డ రాఘవేంద్రబాబు మోమోరియల్ అవార్డుగా రూ.5 వేలు నగదు బహుమతులను, షీల్డ్‌లను శశి విద్యాసంస్థల తణుకు క్యాంపస్ ఇన్‌చార్జి నిమ్మగడ్డ రాజేంద్రప్రసాద్ అందజేశారు. 2001వ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు రూ.5వేలు నగదు బహుమతులను బహూకరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఐ.రాజగోపాల్,సర్పంచ్ నందిన సత్యనిర్మల, ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు, నిమ్మగడ్డ సత్య నారాయణ, నందిన శ్రీనివాస్, ఆచంట సాయిరామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించిన సీడీపీవో

పెరవలి: బుధవారం ఐసీడీఎస్ సీడీపీవో బోళ్ల సుజాతరాణి ముక్కామల గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ కేంద్రాల వద్ద చిన్నారుల హాజరు, గర్భిణీలు, బాలింతల వివరాలతోపాటు వారి పౌష్టికాహారం తీసుకుంటున్న విధానాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆమెను సగంలో ఆగిపోయిన అంగన్‌వాడీకేంద్రాల నిర్మాణల విషయమై 'ఆంధ్రజ్యోతి' విలేకరి అడగ్గా కేంద్రాల నిర్మాణం కోసం డబ్బులు కొరత లేదని చిన్న చిన్న సమస్యలు వల్ల పనుల్లో జాప్యం జరుగుతుందని పనులు పూర్తిఅయ్యేలా చర్యలు చేపడతామని అన్నారు.

మంత్రి ఆదినారాయణ వాఖ్యలు దారుణం

ఉండ్రాజవరం: దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మంత్రి ఆదినారాయణ వాఖ్యలు చేయడం దారుణమని మాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు తిర్రే రవిదేవ పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహ సాక్షిగా ఎస్సీ,ఎస్టీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

పెరవలి: మంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్సీ కులస్థులపై చేసిన అనుచిత వాఖ్యలను బీఎస్పీ నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం పెరవలి బీఎస్పీ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. సమావేశంలో బీఎస్పీ నాయకులు సీహెచ్ సత్యనారాయణ, టి.చిత్రసేను, టి. జాన్, ఎస్.రాజు, సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎన్.శ్రీను, పి. రాజు, పి.వెంకటేశ్వర్లు, రాఘవులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది తీరుపై ఆర్డీవో ఆగ్రహం

తాళ్ళపూడి : అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు విధులు సక్రమంగా నిర్వర్తించకపోతే చర్యలు తప్పవని కొవ్వూరు ఆర్డీవో బీ.శ్రీనివాసరావు హెచ్చరించారు. భవిత పాఠశాల ఏర్పాటు చేయడానికి భవనం పరిశీలించడానికి విచ్చేసిన ఆయన అదే ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో ఎవ్వరూ లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులతోపాటు అక్కడ పరిసరాలను పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. గుడ్లును పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గుడ్లు వాసన వస్తున్నాయన్నారు. పాడయిన గుడ్లను పరిశీలించి వినియోగించాలని సూచించారు. వ్యక్తిగత అవసరాల కోసం కేంద్రాన్ని విడిచిపెట్టి వెళ్ళకూడదని హెచ్చరించారు. తమ కేంద్రంలో ఆయా లేకపోవడంతో ఉదయమే పౌష్టికాహారం అందించి వెళ్ళానని నిర్వాహకురాలు తెలిపింది. దీంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారులకు ఇబ్బందులు రాకుండా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.



ప్రక్కిలంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆర్డీవో శ్రీనివాసరావు

మండల సమాఖ్య భవనాన్ని పరిశీలించిన ఆర్డీవో

ప్రక్కిలంక(తాళ్ళపూడి) : ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ఆదుకోవడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని కొవ్వూరు ఆర్డీవో బీ.శ్రీనివాసరావు అన్నారు. భవిత పాఠశాల ఏర్పాటు చేయడానికి భవనం పరిశీలించడానికి బుధవారం ఆయన ప్రక్కిలంక విచ్చేశారు. ప్రక్కిలంక పంచాయతీలో ఆవరణలో నిరుపయోగంగా ఉన్న మండల సమాఖ్య భవనాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. భవనం వివరాలను ఎంపీడీవో జీ.జ్యోతిర్మయిని అడిగి తెలుసుకున్నారు. అన్నదేవరపేటలో నిర్వహిస్తున్న భవిత పాఠశాలను ఈ భవనంలోకి మార్చడానికి పరిశీలిస్తున్నామన్నారు. విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు, ర్యాంపు, చుట్టుపక్కల ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఎంపీడీవోకి ఆర్డీవో సూచించారు. ప్రత్యేక అవసరాల గల పిల్లలకు ప్రస్తుతం మండల పరిషత్ కార్యాలయంలో ఫిజియోథెరపీని నిర్వహిస్తున్నారన్నారు. భవనం ప్రారంభించడానికి ఎస్ఎస్ఏ అధికారులతో సంప్రదించి నివేదికలను జిల్లా కలెక్టరు పంపాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైద్యులు అడపా స్వాతి ఐఈఆర్‌టీ క్రాంతి, విఆర్వో యర్రంకి శ్రీనివాస్, ముళ్ళ మల్లిబాబు, రవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీఒక్కరూ మొక్కలు నాటాలి : ఎమ్మెల్యే శేషారావు

ఉండ్రాజవరం: వాతావరణ సమతుల్యతకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. వనం-మనంలోభాగంగా బుధవారం మండలంలోని సత్యవాడ,తణుకు వెళ్లే రహదారి పక్కన మొక్కలు నాటారు. భావితరాల కోసం భవిష్యత్తు ఆహ్లాదక రంగా ఉండటానికి మొక్కలు నాటాలన్నారు. డ్వాక్రా మహిళలకు ఐదు రూపాయలు విలువ గల కూరగాయల మొక్కల ప్యాకెట్‌లను పంపిణీ చేశారు. జడ్పీటీసీ కొమట్లపల్లి వెంకట సుబ్బారావు, ఎంపీపీ తొర్లపాటి సర్వేశ్వరరావు, సర్పంచ్ పెన్మత్స శ్రీదేవి, తహసీల్దార్ జాన్‌రాజు, ఎంపీడీవో బి.వీరాస్వామి, మండల టీడీపీ అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, ఐకేపీ ఏపీఎం ఏసురత్నం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సూర్యనారాయణరాజు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే శేషారావు

సీపీవోలుగా ముందుకు రావాలి

తాళ్ళపూడి : పోలీసులతో పాటు సమాజానికి మెరుగైన సేవలందించడానికి యువత ముందుకు రావాలని ఎస్ఐ కే.అశోక్‌కుమార్ అన్నారు. ఆసక్తి గల యువకులు ఉన్నతాధికారులతో పని చేసి అనుభవాలను నేర్చుకోవాలన్నారు. బుధవారం ప్రక్కిలంక ఏటిగట్టుపై కమ్యూనిటీ పోలీసులుగా చేరిన వారితో వాహనాలను తనిఖీలు చేయించారు. రికార్డులను పరిశీలించే విధానాన్ని వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తాళ్ళపూడి స్టేషన్‌లో సీపీఓలుగా విధులు నిర్వహించడానికి ఐదుగురు వ్యక్తులు చేరారన్నారు. పోలీసులతో పని చేసి మన్నలను పొందిన వారికి భవిష్యత్తులో పోలీసు శాఖలో ఉద్యోగ అవకాశాలు కలిసివస్తాయన్నారు.

రైతులకు సబ్సిడీపై మొక్కలు

పెరవలి: ఉపాధి హామీ పథకం ద్వారా పూర్తి సబ్సిడీపై రైతులకు మొక్కలు పెంపకం కోసం ప్రభుత్వం అందిస్తున్నట్లు తణుకు డ్వామా ఏపీడీ ఎంవీవీ సత్యనారాయణ బాబు అన్నారు. బుధవారం మండలంలో గల ముక్కామల గ్రామంలో రైతు ఎం.సత్యనారాయణ పొలంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా అందించిన 300 జామ మొక్కలు నాటారు. మామిడి, జీడిమామిడి, బొప్పాయి, కొబ్బరి మొక్కలను కూడా రైతులు పెంచుకోవచ్చునన్నారు. సత్యనారాయణ పొలంలో జామమొక్కలు ఎకరానికి 160 మొక్కలు నాటి మూడు సంవత్సరాలు పాటు వాటిని పెంచడం కోసం ప్రభుత్వం నుంచి 3 లక్షల 60 వేల రూపాయలు అందిస్తామన్నారు. గ్రామసర్పంచ్ అరిగెల అరుణకుమారి,ఎంపీటీసీ గంగాధరరావు, సీపీ రాజేష్, స్థానికులు పాల్గొన్నారు.

సామూహిక ఎలుకలు నివారణపై రైతులకు అవగాహన

పెరవలి: సామూహిక ఎలుకలు నివారణపై వ్యవసాయాధికారులు బుధవారం మండలంలోగల రైతులకు వ్యవసాయాదికారి చంద్రశేఖర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏరువాక శాస్త్రవేత్త ఎంఎస్‌వీ చరణ్ మాట్లాడుతూ పొలాల్లో ఎలుకల కన్నాలను గుర్తించి వాటిలో ఎలుకల మందును పెట్టాలన్నారు.ఒక కేజీ మందు తయారు చేసుకోవాలంటే 960 గ్రాములు నూకలు, 20గ్రాములు మంచినూనె, 20గ్రాములు ఎలకల మందు తీసుకుని బాగా కలిపి పొట్లాలుగా కట్టి ఎలుకల బొరియలలో ఉంచాలన్నారు. వ్యవసాయశాఖ బీడీఏ వరలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 18,19 తేదీలలో మండలంలో గల అన్నిగ్రామాల్లో ఎలుకల మందును రైతులకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో తణుకు, ఉండ్రాజవరం, నిడదవోలు, మండలాలకు చెందిన వ్యవసాయాధికారులు, ముక్కామల ఎంపీటీసీ గంగాధరరావు, రైతులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఎలుకల నిర్మూలన

చాగల్లు : జిల్లా వ్యాప్తంగా శుక్ర, శనివారం సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహిస్తామని రైతులందరు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏరువాక కేంద్రం (ఏలూరు) శాస్త్రవేత్త ఎంఎస్‌వీ.చలం కోరారు. బుధవారం పంచాయతీ కార్యాల యంలో నియోజకవర్గ స్థాయిలో రైతులకు ఎలుకల నిర్మూ లనపై అవగా హన కల్పించారు. వ్యవసాయ శాఖ డీడీఏ పిఎల్. వరలక్ష్మి, ఏడీ ఎస్‌జేవీ. రామ్మోహనరావు, టీడీపీ నాయకులు కోడూరి ప్రసాద్, వ్యవసాయ అధి కారులు కే.ఏసుబాబు, రత్నప్రభ, వేణుగోపాలకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

వీఆర్‌వోలతో సమీక్ష

ఉండ్రాజవరం: ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలను త్వరితగతిన పూర్తిచేయాలని తహసీల్దార్ జాన్‌రాజు తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌వోల సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఓటర్లుకు సంబంధించిన ఆధార్‌కార్డులు వివరాలు నమోదు చేయాలని తెలిపారు.

మిలియన్ మార్చ్‌ను జయప్రదం చేయాలి

తాళ్ళపూడి : రాష్ట్ర సీపీఎస్‌ఈఏ అధ్యక్షుడు పిలుపు మేరకు సెప్టెంబరు 1న జరగనున్న మిలియన్ మార్చ్‌లో ఉద్యోగులంతా పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర అదనపు సెక్రటరీ జోడాల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ముప్పిడి ప్రకాష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మిలియన్ మార్చ్ పోస్టర్‌ను గౌరవ అధ్యక్షుడు జీ.జ్యోతిర్మయి ఆవిష్కరించారు.

సూర్యనారాయణకు అభినందనలు

తాళ్ళపూడి : విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను ప్రభుత్వం గుర్తిస్తుందని ఎంపీడీఓ జీ జ్యోతిర్మయి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ వీ.సూర్యనారాయణ సేవలకు గుర్తింపుగా స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి కేఎస్.జవహర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందజేశారన్నారు. బుధవారం ఎంపీడీఓతో పాటు సిబ్బంది ఆయనను మండల పరిషత్ కార్యాలయంలో అభినందించారు.

వసతి గృహాల్లో వసతులు కల్పించాలి

పెరవలి: ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి టి.అప్పలస్వామి డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం సమీపంలో జరిగిన సమావే శంలో నూతన కమిటీ ఎంపిక చేశారు.



ఉద్యోగి స్వరం



విద్యావ్యవస్థను పటిష్ఠం చేయాలి

బి. వెంకటరమణ, పెరవలి మండల యూటీఫ్ ప్రధాన కార్యదర్శి

విద్యావ్యవస్థను మరింత పటిష్ఠం చేయడానికి ప్రభుత్వం మరింత బడ్జెట్‌ను కేటాయించాలి. 5,8 తరగతులకు డిటెన్షన్ విధానం ప్రవేశపెట్టాలనే కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయం వల్ల ప్రాథమిక విద్యకు తీరని నష్టం కలుగుతుంది. డ్రాపౌట్స్ పెరిగే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం స్వయం పోషక స్వతంత్ర్య పాఠశాలలు తప్ప 2017 జీవో ద్వారా కార్పోరేట్ విద్య బలోపేతానికి దోహదపడేందుకు అవకాశం ఉంది. అందువల్ల ఆ చట్టాన్ని రద్దు చేయాలి. పది నెలల పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలి. ఏకీకృతం అమలు చేసి ప్రమోషన్‌లు ఇవ్వాలి.

● పెరవలి

ధాన్యం చోరీ కేసులో ఆరునెలలు జైలుశిక్ష

నిడదవోలు : నిడదవోలు మండలం కోరుపల్లి గ్రామానికి చెందిన కాసగాని రామకృష్ణ గతంలో మండలంలోని అట్లపాడు గ్రామంలో ధాన్యం బస్తాల చోరీ కేసులో నిడదవోలు జూనియర్ సివిల్ జడ్జ్ వై.శ్రీలక్ష్మి ఆరునెలలు జైలు శిక్ష విధించారు. ఈ కేసును ఎస్సై డి.ఈశ్వరరావు దర్యాప్తు చేయగా ఏపీపీ గంగాధర్ వాదించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నిడదవోలు	: 83410 21222
నిడదవోలు రూరల్	: 9491713669
పెరవలి	: 9493448995
ఉండ్రాజవరం	: 98664 24817

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	లై
గణపతి	నేనేరాజు నేనే మంత్రి
రాధాకృష్ణ	జయజానకీ నాయక



అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టి బొమ్మ దహనం చేస్తున్న కేవీపీఎస్ నాయకులు కార్యకర్తలు



ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించాలంటూ తహసీల్దార్ కార్యాలయం వద్ద దళిత జేఏసీ అర్ధనగ్న ప్రదర్శన

మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలపై ఆగ్రహజ్వాలలు

దిష్టిబొమ్మ దహనం చేసిన దళిత సంఘాలు | తహసీల్దార్ కార్యాలయం వద్ద అర్ధనగ్న ప్రదర్శన

నిడదవోలు : స్వాతంత్ర దినోత్సవం రోజున దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం నిడదవోలు పట్టణంలోని పలు దళిత, ప్రజా సంఘాలు పలు నిరసన ప్రదర్శనలు చేశారు.మంత్రి దిష్టిబొమ్మ దహనం చేశారు. దళితులపై అనుచిత వ్యాఖ్యలు అవమానకరంగా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని చంద్రబాబు తక్షణం బర్తరఫ్ చేయాలని కేవీపీఎస్ చర్చిపేట యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ బొమ్మ వద్ద మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. దళితులకు చదువురాదని, వారికి శుభ్రత తెలియదని, స్నానం చేయరని అందుకే వారు వెనుకబడ్డారని నోరు పారేసుకున్న మంత్రిని పదవి నుంచి తొలగించాలని జువ్వల రాంబాబు మాట్లాడుతూ డిమాండ్ చేశారు.మోర్త సునీల్, టి.ఫ్రాన్సిస్ రాజు, జి.భీమారావు, ఎమ్.చినపండు, తలారి శ్రీను, దాకే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

దళిత మహాసభ ఆధ్వర్యంలో

రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ అత్యవసర సమావేశం నిర్వహించింది. మహాసభ రాష్ట్ర కన్వీనర్ పిల్లి డేవిడ్‌కుమార్ మాట్లాడుతూ గతంలో ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని చంద్రబాబు నాయుడు అన్నారని ఇప్పుడు మరలా జమ్మలమడుగులో మంత్రి ఆది నారాయణరెడ్డి వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత సమాజానికి మంత్రి ఆదినారాయణరెడ్డి తక్షణం క్షమాపణ చెప్పి మంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు. తూరుగోపు నవీన్‌కుమార్, పిల్లి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

దళిత ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో

మంత్రి ఆదినారాయణరెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని కోరుతూ నిడదవోలు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద దళిత ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత దళితులను చిన్నచూపు చూస్తున్నారని, అవమానిస్తున్నారని రాబోయే కాలంలో చంద్రబాబు ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. మోర్త సునీల్, గుమ్మడి భీమారావు, తూరుగోపు చిన వెంకట్రావు, తలారి శ్రీను, యు.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో

మండలం సమిశ్రగూడెం గ్రామంలోని ఓవర్‌బ్రిడ్జి వద్ద మంత్రి నారాయణరెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసే కార్యక్రమం తలపెట్టగా పోలీసులు ఈ కార్యక్రమం జరుగకుండా నిలువరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు ఎమ్.సురేష్, పెనుమాక డేవిడ్, సువర్ణరాజు, ప్రభాకరరావు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. స్థానిక చర్చి పేట యూత్ ఆధ్వర్యంలోను, రాష్ట్ర దళితసేన ఆధ్వర్యంలోను నిర్వహించిన కార్యక్రమాలలో మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.



తిమ్మరాజుపాలెం పాఠశాలలో రోటరీక్లబ్ అందించిన బెంచీలను పాఠశాలకు అందజేసిన సీఐ బాలకృష్ణ

పాఠశాలలు దేవాలయాలతో సమానం

తిమ్మరాజుపాలెం పాఠశాలకు బెంచీల అందజేత

నిడదవోలు : ప్రభుత్వ పాఠశాలలు ఉన్నత విద్యావంతుల ఉత్పత్తి కర్మాగారాలని ఇవి దేవాలయాలతో సమానమని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారు ఎందరో నేడు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో ఉన్నత ఉద్యోగాలలో ఉన్నారని సీఐ బాలకృష్ణ అన్నారు. బుధవారం నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలోని శాంతి నగర్‌లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సుమారు 50 వేల రూపాయలు విలువైన బెంచీలను పాఠశాలకు అందజేశారు. బాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రోటరీక్లబ్ ముందుకురావడం అభినందనీయమన్నారు. ఎంతపెద్ద సమస్యనైనా నలుగురూ కలిస్తే పరిష్కరించడం కష్టం కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. అయినీడి పల్లారావు, వాసా వెంకటసురేష్, నీలం నాగేంద్రప్రసాద్, కారింకి సాయిబాబాలు ఆర్థిక సహకారంతో పాఠశాలకు బెంచీలను అందజేసి ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో పృథ్వీరాజ్, గోపిరెడ్డి శ్రీనివాస్, అయినీడి వెంకట కృష్ణ, గిద్దా వేణుబాబు, మండల విద్యాశాఖాధికారి పీవీ పాపారావు, యాళ్ళ రామారావు తదితరులు పాల్గొన్నారు.



శింగవరంలో మొక్కలు నాటుతున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

మొక్కలు నాటిన లయన్స్‌క్లబ్ సభ్యులు

నిడదవోలు : నిడదవోలు మండలం శింగవరం గ్రామంలో ఆంజనేయపురంలో బుధవారం నరసింహరాజు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ సభ్యులు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పెన్మెత్స ప్రవీణ్‌వర్మ ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మట్టపర్తి రాజేంద్రప్రసాద్, సెక్రటరీ ముజీబ్ (మున్నా), పీఎస్ఎన్ రాజు, జిల్లా సేవా కో-ఆర్డినేటర్ రంగా వెంకటేశ్వరరావు, రాము, మధు, రమేష్, పాల్గొన్నారు.

చురుగ్గా రాజగోపురం పనులు

నిడదవోలు : నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలోని కోటసత్తెమ్మ దేవాలయంలో భక్తుల సహకారంతో నిర్మిస్తున్న 9 అంతస్తుల రాజగోపుర నిర్మాణ పనులలో భాగంగా బుధవారం 3వ అంతస్తుకు స్లాబ్ వేశారు. ఈ సందర్భంగా ధర్మకర్తలు మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి జిల్లా నుంచే కాకుండా కృష్ణా, తూర్పు, విశాఖ జిల్లాలతో పాటుగా తెలంగాణా రాష్ట్రం నుంచి పెద్దఎత్తున భక్తులు వస్తున్నారన్నారు. ఆలయంలో భక్తులకు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. దాతల సహకారంతో తలపెట్టిన రాజగోపురం పనులను వేగవంతం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆనందం వెంకటేశ్వర్లు, దొమ్మేటి విశ్వేశ్వరరావు, వెలగన సూర్యారావు,కాంట్రాక్టర్ కొమ్మిన వెంకటేశ్వరరావు, ఆలయ సిబ్బంది ఉన్నారు.



రోటరీసెంట్రల్ ఆధ్వర్యంలో అవయవదానంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న క్లబ్ అధ్యక్షుడు రామారావు

అవయవదానంపై అవగాహన ర్యాలీ

నిడదవోలు : విద్యార్థులందరూ విద్యార్థి దశ నుండే సేవా భావం పెంపొందించుకుని సమాజానికి సేవలు అందించాలని రోటరీ సెంట్రల్ అధ్యక్షులు కూచిపూడి వీరవెంకట రామారావు అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో రోటరీ సెంట్రల్ ఆధ్వర్యంలో అవయవదానంపై అవగాహన ర్యాలీ ప్రారంభించారు. రోటరీ సెంట్రల్ అధ్యక్షులు కూచిపూడి రామారావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అనేక రకాల కాలుష్యాలతో మనుషులు రోగాల బారిన పడి అవయవాలు పాడై ఆరోగ్యపరంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అవయవాలు పాడైన వారికి అవయవదానంతో మాత్రమే పునర్జన్మను ప్రసాదించగలుగుతారన్నారు. అవయవదానంపై సమాజంలో అవగాహన కలిగించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. క్లబ్ కార్యదర్శి గంగాగాధరరావు, అసిస్టెంట్ గవర్నర్ ముళ్ళపూడి వెంకట్రావు, గాలి రామవయ్య, కిషోర్ పాఠశాల హెచ్ఎం డేవిడ్‌రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



కాటకోటేశ్వరంలో అగ్నిప్రమాద బాధితులకు దుస్తులు అందిస్తున్న గమిని వీరన్నబాబు

అగ్నిప్రమాద బాధితులు దుస్తులు అందజేత

నిడదవోలు : నిడదవోలు మండలం కాటకోటేశ్వరం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులకు బుధవారం నిడదవోలు పట్టణంలోని గమిని లక్ష్మణరావు అండ్ సన్స్ అధినేత గమిని వీరన్నబాబు బాధితులకు దుస్తులను అందజేశారు. గమిని వీరన్నబాబు, లింగంపల్లి వెంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.




వినాయకచవితి నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ

ప్రశాంత వాతావరణంలో చవితి వేడుకలు నిర్వహించాలి

ఉత్సవాల నిర్వాహకులతో సీఐ సమావేశం

నిడదవోలు : శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలంతా సంతోషంగా పండుగ జరుపుకోవాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎమ్.బాలకృష్ణ అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని ఒక ప్రయివేటు కళ్యాణ మండపంలో వినాయకచవితి ఉత్సవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎమ్.బాలకృష్ణ మాట్లాడుతూ వినాయకచవితి ఉత్సవ పందిళ్ళలో విగ్రహాలను ఏర్పాటు చేసుకునే వారు ముందుగా పోలీసు అనుమతి పొందాలని, చవితి పందిళ్ళలో ఆధ్యాత్మికతకు, సంప్రదాయాలకు పెద్దపీట వేయాలన్నారు. వినాయకచవితి పండుగను పురస్కరించుకుని నిర్వాహకులు సంప్రదాయబద్దంగా పండుగ నిర్వహించాలన్నారు. చందాల పేరుతో రోడ్లపై డబ్బులను వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో పట్టణ ఎస్సై జి.సతీష్, సమిశ్రగూడెం ఎస్సై కె.నరేంద్ర,నిర్వాహకులు పాల్గొన్నారు.







నరసాపురంలో విద్యుత్ సబ్‌స్టేషన్

నరసాపురం : పట్టణంలో విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా మారింది. చినుకుపడినా.. ఈదురు గాలి వీసినా.. విద్యుత్ నిలిచిపోతోంది. రాత్రి సమయాల్లో అయితే గంటల తరబడి చీకటిలో ఉండాల్సిందే. ఇక లో-ఓల్టేజ్ సమస్య చాలా వార్డుల్లో నెలకొంది. చలవపేట, పొన్నపల్లి, నందమూరి కాలని, రుస్తుంబాద, గ్రేస్ నగర్, చినమామిడిపల్లి ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. పుష్కరాలకు సుమారు రూ.10 కోట్లతో విద్యుత్ మార్పులు, కొత్త ట్రాన్స్‌ఫాంల వంటి పనులు చేపట్టారు. వీటితో పాటు అదనంగా సబ్‌స్టేషన్ కూడా నిర్మించారు. దీంతో సబ్ స్టేషన్ల సంఖ్య మూడుకు చేరింది. ఇక విద్యుత్ కనెక్షన్ల విషయాన్ని వస్తే 22,998 మంది వినియోగదారులున్నారు. 31 వార్డుల్లో 235 ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉన్నాయి. అయినా లో-ఒల్టేజ్ సమస్య తీరడం లేదు. రాత్రి 10 దాటితేగాని కొన్ని వార్డుల్లో బల్బులు, ఫ్యాన్స్‌లు స్పీడ్‌గా తిరగని పరిస్థితి నెలకొంది. కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నప్పటికీ సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. మరోవైపు సిబ్బంది కొరత కూడా వేధిస్తోంది.


అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలి



పొన్నాల నాగబాబు
పొన్నపల్లి

పట్టణంలో అత్యధిక జనాభా ఉన్న ప్రాంతం పొన్నపల్లి, చలవపేట ప్రాంతాలు. ఈ రెండు ప్రాంతాల్లో లో-ఓల్టేజ్ సమస్య ఎక్కువగా ఉంది. దీనిపై ఎన్నోసార్లు అధికారులకు విన్నవించాం. అదనంగా రెండు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తేగాని సమస్య పరిష్కారం కాదు.

కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నాం



హేమంత్‌కుమార్
ఏడీఈ

లో-ఓల్టేజ్ ఉన్న ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే చినమామిడిపల్లి ప్రాంతాల్లో రెండు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశాం. చలవపేట, పొన్నపల్లి ప్రాంతాల్లో కూడా ఏర్పాటుకు స్థలం సేకరించాల్సి ఉంది. ఏసీల వల్ల విద్యుత్ వాడకం బాగా పెరిగింది.

ఉద్యోగి స్వరం



కనీస వేతనాల సాధనకు
నిరంతర పోరు

కొత్త విజయ్ కుమార్
సీఐటీయూ అధ్యక్షుడు. మొగల్తూరు.

‘ అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలకు, ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లకు కనీస వేతనాలు ఇవ్వాలని నిరంతర పోరాటాలు చేస్తున్నాం. ఇప్పటికే పలు ఆందోళనలు చేశాం. వీరికి కనీస వేతనం నెలకు రూ.12 వేలు ప్రభుత్వం ప్రకటించే విధంగా దశల వారీగా మరిన్ని పోరాటాలు చేయడానికి ప్రణాళికలు రూపొందించాం. ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు చేపట్టి వారికి కనీస వేతనాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలి. ’

● మొగల్తూరు

స్కూళ్ల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి



విద్యార్థులకు యూనిఫాం అందిస్తున్న కౌన్సిలర్ శ్రీను

నరసాపురం టౌన్ : ప్రభుత్వ స్కూళ్ల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కౌన్సిలర్ వన్నెంరెడ్డి శ్రీనివాసు అన్నారు. బుధవారం పట్టణంలోని గ్రేస్ ఎలిమెంటరీ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. స్కూల్ హెచ్‌ఎం ఎంవీ శ్రీనివాసరావు దాతల వద్ద సొమ్ముతో కొనుగోలు చేసిన యూనిఫాంను విద్యార్థులకు అందించారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. అప్పుడే స్కూళ్లు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ. శ్యాంసన్, ఉమామహేశ్వరావు, బుజ్జి, గ్రామ పెద్దలు జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యతకు వర్క్‌షాపులు దోహదం





సదస్సుకు హాజరైన ప్రిన్సిపాల్, అధ్యాపకులు (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న ప్రొఫెసర్ గోపీచంద్

స్వర్ణాంధ్ర కాలేజి కరస్పాండెంట్ రమేష్‌బాబు

నరసాపురం రూరల్ : విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికితీసేందుకు వర్క్‌షాపులు దోహదపడతాయని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. రమేష్‌బాబు అన్నారు. బుధవారం స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో లినిక్స్ అడ్మినిస్ట్రేషన్‌పై నిర్వహించిన వర్క్‌షాపును ఆయన ప్రారంభించారు. అనంతరం డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ రెండు రోజుల పాటు ఈ వర్క్‌షాపు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు ఇటువంటి సదస్సులను సద్వినియోగపర్చుకోవాలన్నారు. ప్రొఫెసర్ గోపీచంద్ మాట్లాడుతూ హైద్రాబాద్‌కు చెందిన స్వేచ్ఛ ఆర్గనైజేషన్ సహకారంతో డిపార్ట్‌మెంట్ అఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఈ వర్క్‌షాపు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసకుమార్, అధ్యాపకులు డాక్టర్ వై. వంశీధర్, ఏఎన్ఎల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు.. చిరంజీవిని ఆదర్శంగా తీసుకోవాలి

రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి



విద్యార్థులు, చిరు ఫ్యాన్స్‌తో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి

వైఎస్‌పాలెం (నరసాపురం అర్బన్) : విద్యార్థులు మెగాస్టార్ చిరంజీవిని ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి అన్నారు. చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం వైఎస్ పాలెంలో కార్యక్రమం నిర్వహించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ సందర్భంగా చిరు పుట్టిన రోజు కేక్‌ను ఆమె కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. మిగిలిన విద్యార్థులకు పెద్దబాల శిక్ష, జిప్ ఫైల్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూనపరెడ్డి విజయ రంగారావు, హెచ్‌ఎం అంజూరి సత్యనారాయణ, చిరు ఫ్యాన్స్ రాష్ట్ర కార్యదర్శి కోపల్లి శ్రీనివాస్, నేతలు చెన్నంశెట్టి నాగు, దివి సత్యన్, కొండేటి నాగశ్రీను, బోయిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.



నరసాపురం నుంచి రైళ్ల వివరాలు

నెంబర్	రైలు పేరు	సమయం
77265	నిడదవోలు	ఉ. 4.20
57382	గుంటూరు (ఫాస్ట్ ప్యాసింజర్)	ఉ. 6.05
77203	గుడివాడ	ఉ. 7.45
17241	విశాఖ (సింహాద్రి ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.00
17213	నాగర్‌సోల్ (ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.25
57316	గుంటూరు ప్యాసింజర్	మ. 12.40
77025	భీమవరం	మ. 3.55
17404	తిరుపతి ఎక్స్‌ప్రెస్	సా. 5.15
17255	హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్	రా. 6.55
77241	రాజమండ్రి	రా. 7.45
57264	విశాఖ పాస్ట్‌ప్యాసింజర్	రా. 11.05

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం	: 99854 08990
„ రూరల్	: 80087 07494
నరసాపురం అర్బన్	: 9491018919
మొగల్తూరు	: 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	నేనే రాజు నేనే మంత్రి
రాజరాజేశ్వరి	జయ జానకీ నాయక
కనకదుర్గ	లై

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	జయ జానకీ నాయక
శ్రీదేవి జానకి మినీ	లై

సంక్షిప్త సమాచారం..

నేడు అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా

నరసాపురం టౌన్ : మంత్రి ఆదినారాయణరెడ్డి దళితుల పట్ల వివక్షపూరిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహిస్తున్నట్టు సంఘం నాయకుడు నక్కా ఆనందబాబు తెలిపారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న ధర్నాకు పార్టీలకు అతీతంగా దళితులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

రేపు టీడీపీ పట్టణ కమిటీ సమావేశం

నరసాపురం టౌన్ : టీడీపీ పట్టణ కమిటీ సమావేశాన్ని శుక్రవారం ఇరిగేషన్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్టు బుధవారం ఓ ప్రకటనలో పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పాడ రవి, గుగ్గిలపు ధర్మా పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు హాజరుకావాలని వారు తెలిపారు.

రేపు 600 మందికి రుణాలు

నరసాపురం టౌన్ : నియోజకవర్గంలోని సుమారు 600 మంది ఎస్సీ, బీసీ, మైనార్టీ, కాపు లబ్ధిదారులకు రుణాలను శుక్రవారం అందిస్తామని టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పాడ రవి, గుగ్గిలపు ధర్మా తెలిపారు. వీటిలో 200 చొప్పున బీసీ, కాపు, ఎస్సీ రుణాలు అందజేస్తామన్నారు. ఇరిగేషన్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే మాధవనాయుడు చేతుల మీదుగా కార్యక్రమం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు విధిగా హాజరుకావాలని వారు కోరారు.

అన్నసమారాధన

నరసాపురం టౌన్ : పట్టణంలోని మేదర్ల వంతెన సమీపంలో పాండురంగస్వామి, షిర్డీ ఆలయం వద్ద బుధవారం అన్నసమారాధన నిర్వహించారు. శ్రీవివేకానంద వృద్ధాశ్రమంలో యాళ్ళ వీరబాబు ఆర్థిక సహకారంతో ఈ సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెమ్మాడి నర్సింహరావు, కృపారావు, రుష్యేంద్రరావు, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉపాధి ఇంటర్వ్యూలు

నరసాపురం అర్బన్ : ఉపాధి హామీ పథకంలో దరఖాస్తు చేసుకున్న వారికి గురువారం నుంచి పలు బ్యాంకుల అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఎంపీడీవో కె. కన్నమనాయుడు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. 17న బ్యాంకు ఆఫ్ బరోడా, 19న విజయా బ్యాంకు, 21న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, 22న కోవెల స్ట్రీట్ ఎస్‌బీఐ, ధర్భరేవు ఆంధ్రాబ్యాంకు, ఎల్‌బీచర్ల ఎస్‌బీఐ, 23న రాయపేట ఆంధ్రాబ్యాంకు, నరసాపురం బ్యాంకు ఆఫ్ ఇండియా, 24న నరసాపురం ఆంధ్రాబ్యాంకు, మళ్లే 29న ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంకు, 31న సీతారాంపురం ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంకు తుందుర్రు, సెప్టెంబర్ ఒకటో తేదీన కొప్పర్రు ఆంధ్రాబ్యాంకు, రాయపేట డీసీసీబీ 28, 29 తేదీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయని తెలిపారు. దరఖాస్తు చేసకున్న లబ్ధిదారులు ఆయా తేదీల్లో హాజరు కావాలని ఆయన తెలిపారు.


టూరిజం రిసార్ట్స్ నిర్మాణప్రాంతాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు

పర్యాటక అభివృద్ధికి స్థానికులు సహకరించాలి

మంత్రి మాణిక్యాలరావు, ఎంపీ గంగరాజు

మొగల్తూరు : పేరుపాలెం తీరంలో చేపట్టిన పర్యాటక రంగ అభివృద్ధి పనులకు స్థానికులు సహకారం అందించాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, ఎంపీ గోకరాజు గంగరాజు కోరారు. బుధవారం మోళ్ళపర్రులో ఒక కోటి 30 లక్షల రూపాయలతో చేపట్టిన టూరిజం అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవనాయుడు మాట్లాడుతూ సూర్యోదయం, సూర్యాస్తమయం ఈ బీచ్‌లో ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తుందన్నారు. ప్రకృతి రమణీయమైన సముద్ర అందాలు, అలల తాకిడిని వీక్షించేందుకు నిత్యం వేలాదిగా సందర్శకులు ఈ ప్రాంతానికి వస్తున్నారన్నారు. వీరి కోసం కనీస సౌకర్యాలు కల్పించేందుకు, అంతర్జాతీయస్థాయిలో టూరిజం అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మోళ్ళపర్రు తీరంలో టూరిజం శాఖ నుంచి ఎకో టాయ్‌లెట్స్, రెయిన్ షెల్టర్స్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణాలను చేపట్టినట్టు ఆయన వివరించారు.




సామూహిక ఎలుకల నిర్మూల వాల్‌పోస్టర్‌ను విడుదలచేస్తున్న ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, సామూహిక ఎలుకల నిర్మూలన సమావేశంలో మాట్లాడుతున్న ఎఒ ఇ సుజాత

ఎలుకల నిర్మూలనతో రైతుకు లాభం

పాలకొల్లు రూరల్: ఎలుకల వల్ల రైతులకు అపార నష్టం కలుగుతుందని ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అన్నారు. బుధవారం సామూహిక ఎలుకల నిర్మూలన పోస్టరును విడుదల చేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ ఎలుకలను రైతులంతా ఒకేసారి సామూహికంగా నిర్మూలిస్తే వాటి బెడద తగ్గుతుందన్నారు. వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు మేరకు రైతులందరూ ఒక్కసారిగా ఎలుకలను నిర్మూలించేందుకు విషపు ఎరను వాడటం ద్వారా అధిక శాతం ఎలుకలను నిర్మూలించవచ్చునన్నారు. రైతులకు ప్రయోజనకరంగా ఉండే విధంగా ప్రభుత్వమే బ్రోమోడయోలిన్ మందును నూకల్లో కలిపి రైతులకు అందజేయడం

ఎమ్మెల్సీ అంగర

జరుగుతుందన్నారు. దీనిని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

18, 19 తేదీల్లో విషపు ఎర పంపిణీ: ఏవో సుజాత

ఎలుకల నిర్మూలన వల్ల రైతులు అధిక దిగుబడి సాధించవచ్చునని అందువల్ల ప్రతి ఒక్కరూ ఎలుకల నివారణకు బ్రోమోడయోలిన్ మందును వాడాలని ఎఒ ఇ సుజాత రైతులను కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సామూహిక ఎలుకల నివారణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 18, 19 తేదీల్లో ఎలుకల నివారణకు బ్రోమోడయోలిన్ మందును సరఫరా చేస్తుందన్నారు. రైతులు ఒక రోజు ముందు ఎలుక బొరియలను మట్టితో పూడ్చివేయాలని, రెండో రోజు బొరియలు తెరుచుకుంటే బ్రోమోడయోలిన్ కలిపిన నూకల మందును పొట్లాలుగా కట్టి ఆ బొరియలలో వేయాలన్నారు. ఈ మందును 18, 19 తేదీల్లో ప్రతి పంచాయతీ కార్యాలయం వద్ద అందజేస్తామని రైతులు తీసుకోవాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ దాసి రాజు, ఎడిఎ ఎల్‌బివి సత్యనారాయణ, ఈవోపీఆర్డీ జి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకుడు కొత్త విజయ్‌కుమార్

భీమవరం బస్ సర్వీసు ఏర్పాటు చేయాలి

మొగల్తూరు : మొగల్తూరు నుంచి భీమవరానికి ఆర్టీసీ బస్ సర్వీసులు ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ నిత్యం భీమవరం ఆసుపత్రులు, విద్యాసంస్థలు, మార్కెట్ పనులకు మండల ప్రజలు మొగల్తూరు నుంచి భీమవరం వెళుతున్నారన్నారు. ప్రజల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని నరసాపురం నుంచి మొగల్తూరు మీదుగా భీమవరానికి ప్రతి రోజూ మూడు ట్రిప్పులు బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు కొత్త విజయ్ కుమార్, సీపీఎం నాయకులు పొదిల కృష్ణమూర్తి, గుడాల శ్రీరామ్మూర్తి, వీరా పాండురంగారావు, బేతు మాణిక్యాలరావు, చిలకలపూడి నాగేశ్వరరావు, అడ్డాల ఏడుకొండలు, వెలిది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ సిద్ధాంతాలే ఆచరణీయం

మొగల్తూరు: జాతిపిత మహాత్మాగాంధీ సిద్ధాంతాలే ఆచరణీయని మాజీ సర్పంచ్, విశ్రాంత పశువైద్యాధికారి నిప్పులేటి మాణిక్యాలరావు అన్నారు. శేరేపాలెం పంచాయతీ కార్యాలయ ఆవరణలో దూసనపూడి నాగేశ్వరరావు కుటుంబసభ్యులు ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. స్వాతంత్ర్య సాధనకు గాంధీ అనుసరించిన విధానాలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం యువత, చిన్నారులకు గుర్తుండేలా గాంధీ విగ్రహాన్ని నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో దాత నాగేశ్వరరావు, రామలింగేశ్వరరావు, సత్యనారాయణ (చిన్ని) చంద్రసాయి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేస్తున్న నిప్పులేటి మాణిక్యాలరావు

దాతల సహకారంతో మధ్యాహ్న భోజనం

భీమవరం రూరల్ : విద్యార్థులు ప్రభుత్వం, దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యలో ప్రతిభ కనబరచాలని చినఅమిరం గ్రామఇన్‌చార్జి సర్పంచ్ బుద్దరాజు శ్రీనివాసరాజు అన్నారు. బుధవారం చినఅమిరం హైస్కూల్‌లో గోదావరి విద్యవికాస చైతన్య సొసైటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు,యూనిఫాంతో పాటు మధ్యాహ్న భోజనం కూడా అందుబాటులో ఉండటం అభినందించే విషయమని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు జాన్‌బాబు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహిస్తూ వచ్చిందని, దాతల సహకారంతో కూడా నిర్వహించవచ్చునని సూచనలు రావడంతో చైతన్య సొసైటీ వారు మధ్యాహ్న భోజనం నిర్వహించేందుకు ముందుకు వచ్చారన్నారు.


ఇంటర్వ్యూలు చేస్తున్న అధికారులు

ఇంటర్వ్యూలకు 102 మంది హాజరు

మొగల్తూరు : కాళీపట్నం గోదావరి గ్రామీణ బ్యాంక్ పరిధిలో రుణాలకు దరఖాస్తు చేసుకున్న ఇంటర్వ్యూలకు 102 మంది హాజరయ్యారని ఎంపీడీవో పి. రమాదేవి తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్వయం సోపానం ఉపాధి పథకంలో ఓసీ 45, ఎస్సీ 16, బీసీ 20 మందికి రుణాలందిస్తామని తెలిపారు. బ్యాంక్ మేనేజర్ కె. రాజు, జూనియర్ అసిస్టెంట్ ఆనంద్ ఇంటర్వ్యూలు నిర్వహించారని ఆమె తెలిపారు.

ఎంపీడీవో కన్నమనాయుడుకు అభినందనలు

థామస్ బ్రిడ్జి (నరసాపురం అర్బన్) : ఎంపీడీవో కె. కన్నమనాయుడుకు అభినందనల వెల్లువ కొనసాగింది. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా అభివృద్ధి అంశంలో కలెక్టర్ కాటంనేని భాస్కర్ చేతుల మీదుగా అందుకున్న అరుదైన అవార్డు నిమిత్తం ఆయనను పలువురు అభినందనలతో ముంచెత్తారు. పంచాయతీ కార్యదర్శులు శ్రీను, ఈవోపీఆర్డీ వీర్ల వెంకన్న, సూపరింటెండెంట్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ పద్మజ, టైపిస్ట్ శ్రీను, సుదర్శన్, రంగనాయకులు, శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.


కన్నమనాయుడుని అభినందిస్తున్న కార్యాలయ సిబ్బంది

కొవ్వాడలో క్విట్ ఇండియా వజ్రోత్సవ ర్యాలీ

భీమవరం రూరల్ : ఆనాటి స్వాతంత్ర్యోద్యమంలో గ్రామగ్రామాన దేశభక్తులు స్వాతంత్ర్యం మా జన్మహక్కు అంటూ ఉద్యమంలో ఉవ్వెత్తున పాల్గొన్నారని ఎమ్మెల్సీ కంతేటి సత్యనారాయణరాజు అన్నారు. కొవ్వాడ జిల్లా పరిషత్ పాఠశాలలో క్విట్‌ఇండియా వజ్రోత్సవాల్లో భాగంగా చెరుకువాడ రంగసాయి ఆధ్వర్యంలో క్విట్ ఇండియా అమరవీరుల జోహార్లు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కంతేటి సత్యనారాయణరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో ఎంతోమంది దేశభక్తులు ఉద్యమాలు సాగించారని, వారి త్యాగాల మరిచిపోలేమన్నారు. అలాంటి త్యాగధనులను యువకులు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.

గృహ లబ్ధిదారుల వివరాలు సేకరిస్తున్నాం

నరసాపురం రూరల్ : మండలంలో గృహ లబ్ధిదారుల ఎంపిక వివరాలు సేకరిస్తున్నామని ఎంపీడీవో కన్నమనాయుడు తెలిపారు. బుధవారం లక్ష్మణేశ్వరం, పెదలంక, సారవ, సీతారాంపురం సౌత్ గ్రామాల్లో గృహ లబ్ధిదారుల ఎంపికపై గ్రామ సభలు నిర్వహించారు. గతంలో ప్రభుత్వం నుంచి ఎటువంటి గృహం పొందని లబ్ధిదారుల వివరాలను గ్రామ సభల ద్వారా సేకరిస్తున్నామన్నారు. స్మార్ట్ పల్స్ సర్వే ద్వారా సమాచారాన్ని సేకరించి లబ్ధిదారుల పక్కా జాబితాను సిద్ధం చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

రూ. 17 లక్షలు పరిహారం విడుదల

బుట్టాయగూడెం: విద్యుదాఘాతంతో మరణించిన వారికి పరిహారం విడుదలైంది. కోటరామచంద్రపురం ఐటీడీఏ సమీపంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాల వద్ద 3 నెలలు క్రితం విద్యుదాఘాతంతో ప్రిన్సిపాల్ మారుమూడి రవికుమార్, విద్యార్థులు బక్కా సందీప్, సోయం రామ్మూర్తి మరణించగా తామా వీర్రాజు తీవ్రంగా గాయపడ్డాడు. మరణించిన ముగ్గురికి ప్రభుత్వం పరిహారం కింద ఒక్కొక్కరికి రూ. ఐదు లక్షలు, తీవ్రంగా గాయపడిన వీర్రాజుకు రూ. 2 లక్షలు విడుదల చేసింది. మొత్తం డబ్బులను కళాశాల ప్రస్తుత ప్రిన్సిపాల్ ఖాతాలో జమచేస్తు ప్రభుత్వం ఆదేశాలను చేసింది. త్వరలో సొమ్మును అందజేయనున్నట్టు సమాచారం.

ఉద్యోగి స్వరం



బాధిత ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలి

కె. సత్యనారాయణ దొర, ఉపాధ్యాయుడు
ఎంపీపీ పాఠశాల, మధ్య బర్రింకలపాడు

గిరిజన ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ప్రమాదం జరిగితే ప్రభుత్వం వారి కుటుంబీకులను ఆదుకోవాలి. కొండరెడ్డి, ఇతర గిరిజన తెగల విద్యార్థులు ఉన్నత చదువులు గ్రూప్-1, గ్రూప్-2లకు అవసరమైన శిక్షణ సదుపాయాలు కల్పించాలి. ఐటీడీఏ పరిధిలో గిరిజన ఉపాధ్యాయులకు ప్రత్యేక హౌసింగ్ బోర్డు ఏర్పాటు చేయ్యాలి. తద్వారా ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులు మైదాన ప్రాంతాలకు వెళ్లేందుకు అక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకునేందుకు మొగ్గుచూపకుండా ఉంటారు.

● జీలుగుమిల్లి

పోలవరం మండలం అధికారుల ఫోన్ నంబర్లు

తహసీల్దార్	9491041483
ఎంపీడీవో	9493742454
సీఐ	9440479663
ఎస్ఐ	9440479664
ఐకెపి ఏపీఎం	9177004278
వ్యవసాయాధికారి	9885610494
ఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో	9704600534
ఎంఈవో	9515159440
ఎక్సైజ్ సీఐ	9440902432
ఖజానా అధికారి	9951602138
గణాంక అధికారి	8008356493
టూరిజం బోర్డు సూపరింటెండెంట్,	9491581984
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9440124291
ఆర్అండ్ బి ఏఈ	9440818717
ఎజిఆర్‌బీ ఏఈ	9652128286
మండల అటవీ శాఖాదికారి ,	9440815343
ఈవో ఆర్‌డి	7382632627
ఐసీడీఎస్ పీవో	949151572

సినిమా గైడ్

పోలవరం :

గంగాభవాని	శమంతకమణి

కొయ్యలగూడెం :

మహాలక్ష్మి	డీజే
రామదుర్గ	మన్యం సూర్యుడు

సొమ్ము ఇప్పించరూ...

ఏపీవోకు గర్భిణుల మొర / గ్రీవెన్స్ సెల్‌కు పలు వినతులు



ఏపీవోకు వినతిపత్రాన్ని అందజేస్తున్న గర్భిణులు

బుట్టాయగూడెం: కార్యాలయాల చుట్టూ సంవత్సరాలుగా తిరుగుతున్నా అధికారులు కనికరం చూపడం లేదంటూ పలువురు గిరిజన గర్భిణులు వాపోతున్నారు. బుధవారం కేఆర్ పురం ఐటీడీఏలో ఏపీవో శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన గిరిజన దర్బార్‌లో మర్రిగూడెంకు చెందిన మడకం దుర్గాదేవి, కుంజా స్రవంతికుమారి, కుంజ రత్నకుమారి, పొట్టా కమల, గోరం శారద, గోరం శ్రావణి అనే గిరిజన గర్భిణులు డబ్బులను ఇప్పించాలని ఏపీవోకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ ఐజీఎంఎస్‌వైలో లబ్ధి కోసం దరఖాస్తు చేసుకున్నామని, రెండో బిడ్డకు జన్మనిచ్చేందుకు సిద్ధంగా ఉన్న తమకు తొలిసారి గర్భవతులకు ఇచ్చే సొమ్మే అందలేదని ఆరోపించారు. ఐటీడీఏకు, ఐసీడీఎస్ కార్యాలయాలకు క్రమం తప్పకుండా తిరుగుతూనే ఉన్నామన్నారు. గతంలో పీవో ఎస్.షణ్మోహన్‌ను కలిసి వినతిపత్రాన్ని ఇచ్చామని, ఆయన సీడీపీవోతో మాట్లాడారన్నారు.

అధికారి ఏమన్నారు..?

ఈ విషయమై సీడీపీవో విజయఫ్లారెన్స్‌ను అడగ్గా 2010లో ఐజీఎంఎస్‌వై పథకంలో ప్రారంభమయ్యిందని, 2013 జూన్ వరకు గర్భిణికి ఏడాదికి పౌష్టికాహారం కోసం నాలుగు వేల రూపాయలను ప్రభుత్వం ఇచ్చేదని, 2013 జూలై నుంచి పథకాన్ని ఆరు వేల రూపాయలకు పెంచార న్నారు. అప్పటి నుంచి 2014 మార్చి వరకు సుమారు 90 లక్షల రూపాయలను బుట్టాయగూడెం ప్రాజెక్టు ద్వారా గర్భిణులకు చెల్లించామన్నారు. తర్వాత నుంచి ప్రభుత్వం ఐసీడీఎస్‌కు నిధుల విడుదలను నిలిపివేసినట్టు తెలిపారు. ఏపీవో శ్రీనివాసరావు డబ్బుల విషయాన్ని ఫోన్‌లో అధికా రిని సంప్రదించగా నిధుల నిలుపుదలను వివరించారు. అసలు విషయం తెలియని గర్భిణులు మాత్రం డబ్బులు కోసం కార్యాలయాలు చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

● ఆర్థికసాయం అందించాలని కోరుతూ కెఆర్ పురం గిరిజన గురుకుల బాలుర కళాశాలలో విద్యుత్ షాక్‌కు గురై తీవ్రగాయాల పాలైన విద్యార్థి తామా వీర్రాజు తండ్రి తామా వెంకటేశ్వరావు ఏపీవోను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. విద్యుదాఘాతానికి గురైన వీర్రాజు ప్రస్తుతం వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నాడు.

● 2008 డీఎస్సీలో తనకు అన్యాయం జరిగిందని, న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించగా కోర్టు తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చినందున తనకు ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ సరియం పద్మజ ఏపీవోకు వినతిపత్రాన్ని అందజేసింది. అప్పటి డీఎస్సీని నిర్వహించింది జిల్లా విద్యాశాఖాధికారి అయినందున కోర్టు కాపీలను ఆయనకు అందజేయాలని ఏపీవో సూచించారు.

●మరుగుదొడ్ల పెండింగ్ బిల్లులు ఇప్పించమని కొందరు, ముంపు మండలాలకు చెందిన పలువురు గిరిజనులు నష్టపరిహారం, ఇతర సమస్యలపై వినతులను అందజేశారు. పీవో అందుబాటులో లేకపోవడంతో ఏపీవోనే గ్రీవెన్స్‌ను నిర్వహించారు.



టి.నర్సాపురంలో బీఎస్పీ ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం



కొయ్యలగూడెంలో దిష్టిబొమ్మ దహనం...

మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలపై నిరసన

టి.నర్సాపురం: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని పదవి నుంచి తొలగించాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బెజ్జం కిరణ్ డిమాండ్ చేశారు. టి.నర్సాపురం అంబేద్కర్ సెంటర్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేసి మంత్రి ఆదినారాయణరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని విమర్శించే స్థాయి ఆదినారాయణ రెడ్డికి లేదన్నారు. మంత్రి దళితులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేదని, ఇటువంటి సంఘటనలు పునరావృతం అయితే రానున్న కాలంలో దళితులంతా ఏకమై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్పీ ఉభయ గోదావరి జిల్లాల కో-ఆర్డినేటర్ కలపాల రాజ్‌కుమార్, జిల్లా ఇన్‌చార్జి బర్రే వెంకటేశ్వరరావు, చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్. సుందరరావు, దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు చిన్నం బుజ్జి, అంబేద్కర్ సొసైటీ నాయకులు దూబా విల్సన్, నార్లపాటి దుర్గారావు, కాపుదాసి జాన్, బూసిరాజు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో...

కొయ్యలగూడెం: రాష్ట్ర మార్కెటింగ్ శాఖామంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను బుధవారం ప్రధాన సెంటర్‌లో దళిత నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా కొయ్యలగూడెం సర్పంచ్ గంజిమాల దేవి మాట్లాడుతూ మంత్రి స్థానంలో ఉండి దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ప్రభుత్వం మంత్రిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముప్పిడి వెంకట్రావు, గంజిమాల రామారావు, సాయి, ఎ రమేష్, సూరిబాబు, పిల్లి సుబ్బారావు, కె. శివ పాల్గొన్నారు.

మాల మహానాడు కమిటీ ఖండన

మంత్రి ఆదినారాయణ వ్యాఖ్యలను మాలమహానాడు మండల కమిటీ ఖండించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితులకు చదువు రాదు, శుభ్రం తెలియదు అని మంత్రి వ్యాఖ్యానించడం అగ్రకులాల దురహంకారమేనన్నారు. మంత్రిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రొక్కాల నాగరాజు, బాపూజీ, కరుటూరి కిషోర్, తదితరులు ఉన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న రోటరీ సభ్యులు

అవయవాలు దానం చేయండి

రోటరీ క్లబ్ అధ్యక్షుడు దుర్గబాబు

కొయ్యలగూడెం: అవయవాలు దానం చేసి మరొకరికి ప్రాణదాతలు కావాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు బొమ్మ దుర్గబాబు కోరారు. బుధవారం కొయ్యలగూడెం పట్టణంలో అంతర్జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషులు చనిపోయిన తరువాత వారి అవయవాలను మరొకరికి దానం ఇవ్వచ్చన్నారు. దీనిపై అవగాహన కోసం రోటరీ క్లబ్ అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక అపోలో పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రధాన సెంటర్‌లో ఈ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు తిరువూరి శ్రీను, తోట వెంకటేశ్వరరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

'సోపానం' ఇంటర్వ్యూలు

టి.నర్సాపురం: మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో ఈ నెల 21 నుంచి 31వ తేదీ వరకు స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వేణుగోపాలరెడ్డి తెలిపారు. ఈ నెల 21న మక్కినవారిగూడెం చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్, 22, 23 తేదీల్లో సిండికేట్ బ్యాంక్ బొర్రంపాలెం, 24న ఆంధ్రాబ్యాంక్ ప్రగడవరం, చింతలపూడి డీసీసీబీ, 28, 29 తేదీల్లో ఆంధ్రాబ్యాంక్ టి.నర్సాపురం, 30, 31 తేదీల్లో డీసీసీబీ కామవరపుకోటలో దరఖాస్తు చేసుకున్న వారు ఆయా తేదీల్లో ఉదయం 9 గంటలకే మండల పరిషత్ కార్యాలయానికి ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సి ఉందని తెలిపారు.

రేపటి నుంచి జీలుగుమిల్లి మండలంలో...

జీలుగుమిల్లి: 2017-18 సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు సంబంధించి మండలంలో పలు బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎ.కొండలరావు తెలిపారు. ఈ నెల 18, 19 తేదీల్లో కామయ్యపాలెం ఆంధ్రా బ్యాంకు, 21, 22న జీలుగుమిల్లి విజయ బ్యాంకు, 23, 24 తేదీల్లో దర్భగూడెం బ్యాంకు ఆఫ్ ఇండియా ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం 1300 దరఖాస్తులు వచ్చాయన్నారు.



పోలవరం ప్రాజెక్టు ప్రాంతం వద్ద సిద్ధమైన విద్యుత్ సబ్ స్టేషన్

ప్రాజెక్టు వద్ద ప్రత్యేక సబ్‌స్టేషన్

ప్రారంభానికి ఏర్పాట్లు

పోలవరం: పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతం వద్ద ప్రత్యేకంగా నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయింది. ప్రాజెక్టు పనుల వద్దకు కావల్సిన విద్యుత్ సరఫరా నేరుగా అందించడానికి 10 ఎంవీ సామర్థ్యం గల ప్రత్యేక సబ్ స్టేషన్ రూ. కోటితో నిర్మించారు. దానికి పోలవరం విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అందించే విధంగా ఏర్పాట్లు సిద్ధం చేశారు.

ప్రాజెక్టు పనులు మరింత వేగవంతం అవుతున్న నేపథ్యంలో ఆ పనులకు కావల్సిన విద్యుత్ సరఫరాను అందించే విధంగా 5 ఎంవీ ట్రాన్స్‌ఫార్మర్లు రెండింటిని అమర్చారు. సబ్ స్టేషన్ ప్రారంభానికి ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి.



ఉద్యోగి స్వరం



ఉద్యోగ భద్రత కల్పించాలి

ఏడుకొండలు, కంప్యూటర్ ఫ్యాకల్టీ, అత్తిలి

పాఠశాలలో పనిచేసే కంప్యూటర్ టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. పనికి తగ్గ వేతనం చెల్లించాలి. అతి తక్కువ వేతనంతో పని చేయడం వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉంటుంది. మమ్మల్ని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తిస్తే మరింతగా సేవలందించ డానికి దోహదపడుతుంది. ప్రభుత్వం రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చినప్పటికి చేయడం లేదు. ఎంతో నమ్మకంతో విధులు నిర్వహి స్తున్నాం. ప్రభుత్వం స్పందించి రెగ్యులరైజేషన్ చేయాలి. లేకపోతే ఎదుగూబొదుగూ లేకుండా పోతాం.

● అత్తిలి

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 10,11 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 17న డెలివరీ ఇస్తారు.. ఫోన్: 222144, 222534

■ దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 11,12 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 17న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 11,12 తేదీల్లో గ్యాస్ నమోదు చేసు కున్న వారికి ఈ నెల 17న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776. - తణుకు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9652889592
తణుకు అర్బన్	:	9966228918
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	జయ జానకి నాయక
మినీ లక్ష్మి	లై
నరేంద్ర	మరకతమణి
మినీ నరేంద్ర	నేనే రాజు..నేనే మంత్రి
శ్రీచిత్ర	గౌతమ్ నంద
వెంకటేశ్వర	జయ జానకి నాయక
ప్రత్యూష	దర్శకుడు
ప్రత్యూష మినీ	ఫిదా

అత్తిలి :

వెంకట్రామ	శమంతకమణి
కనకదుర్గ	నిన్ను కోరి



ఎనీ సెంటర్ వాళ్లే.. పట్టణంలో అడుగు పెట్టామా కాళ్లకు అడ్డంపడిపోతారు.. రెండు రూపాయలో.. ఐదు రూపాయలో ఇచ్చే వరకూ వదలరు.. అయ్యా.. అన్నయ్యా అంటూ వెంటబడతారు.. ఇంతకీ ఎవరు వీళ్లు.. నయా భిచ్చగాళ్లు!! పట్టణంలో సెంటర్‌కు ఒక్కరో ఇద్దరో కాదు.. పదుల సంఖ్యలో ఉంటున్నారు.. చిన్నారుల నుంచి పెద్దల వరకూ ఇదే పని.. అయినా ఎవ్వరూ పట్టించుకోరు.. వీళ్ళంతా ఎక్కడ నుంచి వస్తున్నారు.. ఎక్కడ ఉంటారు.. ప్రభుత్వం ఒక పక్కన పథకాల పేరుతో కోట్లు ఖర్చుపెడుతున్నా..భిచ్చగాళ్లు పెరుగుతూనే ఉన్నారు..అయ్యా వీళ్లపై దృష్టి పెట్టి పుణ్యం కట్టుకోండయ్యా. - తణుకు

అయ్యా.. పుణ్యం కట్టుకోండయ్యా!!

- పట్టణంలో పెరుగుతున్న యాచకులు
- భిచ్చగాళ్లగా మారుతున్న చిన్నారులు
- కన్నెత్తి చూడని అధికారులు

పట్టణంలో కాస్త రద్దీగా ఉన్న ప్రదేశంలో ఆగామా.. వెంటనే అటూ ఇటూ ఒక పిలుపు వినిపిస్తోంది. ఒక పక్కన్న అన్నయ్యా అంటే మరొక పక్క అయ్యా అంటూ వాలిపోతారు.. రెండు రూపాయలో.. ఐదు రూపాయలో ఇస్తేనే కానీ వదలరు.. పోనీలే మాతో వస్తారా హాస్టల్‌లో జాయిన్ చేస్తాం అంటే కదలరు.. ముక్కుపచ్చ లారని పసి పిల్లలు బిచ్చగాళ్ళగా మారిపోతున్నారు. రద్దీ ప్రదేశాల్లో యాచకవృత్తి చేసుకుంటూ జీవితం వెళ్లదీస్తున్నారు. ప్రభుత్వం బాలల సంక్షేమానికి ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా వీరి దరి చేరడం లేదు. తణుకు పట్టణంలో రోజు రోజుకి వీరి సంఖ్య పెరిగిపోతోంది.అయినా కనీసం కన్నెత్తి చూసిన అధికారులు లేరు.. పట్టించుకున్న పాలకులు లేరు.



రద్దీ ప్రాంతాలే అడ్డా...

పట్టణంలో రద్దీగా ఉన్న ప్రాంతాలనే ఎంచుకుంటున్నారు. అడుగు మోపితే చాలు ఈ ప్రదేశం మాది అన్నట్టు అయ్యా అంటూ వాలిపోతారు. ప్రతీ రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు యాచక వృత్తి కొనసాగిస్తారు. ప్రతీ గంటకు పెద్దల వద్దకు వెళ్లి వచ్చిన డబ్బులిచ్చి వస్తారు. అన్నీ సక్రమంగా ఉన్న పెద్దలైతే డబ్బులివ్వరనే ఉద్దేశంతో పిల్లలను భిక్షాటనకు పంపి తల్లులు పక్కన ఉంటున్నారు. కొంత మంది తల్లులైతే చంటి బిడ్డలను చంకలో వేసుకుని యాచకవృత్తి చేసుకుంటారు. పిల్లలకు ఇంజక్షన్ చేయించడం వల్ల కదలకుండా ఉంటాడని చెబుతున్నారు. చంకలో బిడ్డ, చేతిలో సంచి కట్టుకుని కాఫీ తాగడాని కని, మందులు కోసమని ఇలా రకరకాలుగా పలువురు వద్దకు వెళ్లి డబ్బులు యాచిస్తుంటారు.ఒకసారి మందులు చీటి తీసుకుని మందులు కొనిస్తామంటే కాదు డబ్బులే కావాలని అడగడం చూస్తే ఆశ్చర్యం కలగకమానదు. అన్నీ సక్రమంగా ఉన్నా యాచకవృత్తికి పాల్పడుతున్నారు. మధ్యాహ్న సమయంలో బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్, కోర్టు వద్ద చెట్టు కింద కూర్చుని వ్యవహారాలు చేస్తుంటారు. ఉదయం నుంచి వచ్చిన డబ్బులు లెక్కపెట్టుకుంటూ కనిపిస్తుం టారు. వీళ్ల ఖరీదైన వాటర్ బాటిల్స్‌తోనే భోజనాలు చేస్తారు.

అధికారులే చేస్తున్నారు..

అధికారుల కళ్ళ దుటే ఇంత జరుగుతున్నా కనీసం పట్టించుకోవడంలేదు.. ఎందుకంటే నిత్యం వీళ్ల అధికారులకు తారసపడుతూనే ఉంటారు. అయినా ఇంతే.. రోడ్డే ఆవాసం.. బిచ్చమే జీవనం

వృద్ధుల రక్షణకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

తణుకు : వయోవృద్ధుల రక్షణకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ను ఏర్పాటు చేయాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ సజ్జాపురం శాఖ అధ్యక్షుడు ఎస్.రమణ భాస్కర రావు అన్నారు.అంతర్జాతీయ వయోవృద్ధుల కోర్కెల దినోత్స వం సందర్భంగా బుధవారం సంఘ కార్యాలయంలో నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ జనాభాలో 10 శాతం ఉన్న వయోవృద్ధులు 15 శాతం ఓటర్లుగా కూడా ఉన్నారన్నారు.వీరి సంరక్షణ భారాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలన్నారు.వృద్ధుల కోర్కెలను సీఎం చంద్రబాబు, నర సాపురం ఎంపీ గోకరాజు గంగరాజు,ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధా కృష్ణలకు ఇ మెయిల్ ద్వారా డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు పంపించినట్టు సీనియర్ సిటిజన్స్ సంఘాధ్యక్షుడు గడిగట్ల కేశేశ్వరరావు అన్నారు.అనంతరం ప్లకా ర్డులతో తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోటగిరి చిట్టి వెంకయ్య,ఉపాధ్యక్షుడు కాయల నాగేశ్వరరావు,

ఘనంగా వృద్ధుల కోర్కెల దినోత్సవం



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీనియర్ సిటిజన్స్

ప్రధాన కార్య దర్శి ఈదర ప్రసాదరావు,గౌరవాధ్యక్షుడు ఎం ఎస్‌కె చైతన్య, పూర్వాధ్యక్షుడు ఎం.బాబూజీరావు, సహాయ కార్యదర్శులు గాంధీ, వైజ రాంబాబు, బోస్‌బాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

తణుకు : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రగాయాల పాలయ్యారు.వేల్పూరు గ్రామానికి చెందిన పోతాబత్తుల మురళీకృష్ణ, లక్కోజు బాలకృష్ణ బుధవారం రాత్రి తమ ద్విచక్రవాహనంపై తణుకు వచ్చారు. పట్టణం లో పనిముగించుకుని తిరిగి వెళ తుండగా వేల్పూరు నుంచి తణుకు వైపు వస్తున్న ఆటో మండపాక వద్ద ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. దీంతో ఇద్దరూ తీవ్రగాయాలపాలయ్యారు. స్థానికులు వెంటనే స్పందించి 108కు సమా చారం అందిం చారు.ఇద్దరిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలిం చారు.అయితే ఏ ఆసుపత్రికి తరలించినది సమాచా రం లేదు.ఈ సంఘటనపై కేసు నమోదు కాలేదు.

అటూ ఇటూ

◆ దళితులకు న్యాయం చేయాలి

ఏలూరు రూరల్: పాలకోడేరు మండలం గరగపర్రు దళితులంద రికీ న్యాయం చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద గురువారం ధర్నా నిర్వహిస్తున్నట్టు సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభా కర్ తెలిపారు. స్ఫూర్తి భవన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో దళితులను పనుల్లోకి పిలవకుండా సంఘ బహిష్కరణను కొనసాగిస్తున్నారన్నారు. బండి వెంకటేశ్వరరావు,నెక్కంటి జగదాంబ, శారద,పెంటయ్య పాల్గొన్నారు.

◆ 22న చలో విజయవాడ

మునిసిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 22న జరిగే చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని మునిసిపల్ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. జీవో 279 రద్దు చేయాలని, టెండర్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం గోడ పత్రికను విడుదల చేశారు.

వ్యాసరచన పోటీల్లో సాహితి ప్రతిభ

తణుకు : జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో ఇండియన్ పబ్లిక్ స్కూలు విద్యార్థి బొద్దాని సాహితి ప్రతిభ సాధిం చిందని స్కూలు డైరెక్టర్ డాక్టర్ హుస్సేన్ అహ్మద్ తెలి పారు.స్కూలు ఆవరణలో బుధవారం నిర్వహించిన అభినం దన సభలో ఆయన మాట్లాడారు.స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా చాగల్లు సర్వోదయ జిల్లా కమిటీ నిర్వహించిన "మార్గదర్శి మహాత్మగాంధీ" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో తణుకు ఇండియన్ స్కూలు విద్యార్థి సాహితీ జిల్లా స్థాయిలో 3వ బహుమతి సాధించిందన్నారు. విద్యార్థిని స్కూలు డైరెక్టర్ హుస్సేన్ అహ్మద్, కరస్పాండెంట్ షాహేదాబేగం,ప్రిన్సిపాల్ సుల్తానా అభినందించారు.

నేడు మంత్రి వ్యాఖ్యలపై నిరసన

తణుకు : "ఎస్సీలు చదువుకోరు.. శుభ్రంగా ఉండరు" అని మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు సామాజిక న్యాయపోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొల్లపల్లి అంబేద్కర్ అన్నారు. సంఘ కార్యా లయంలో బుధవారం ఆయన మాట్లాడారు. మంత్రి వ్యా ఖ్యలకు నిరసనగా గురువారం తణుకులో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. మంత్రిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని గెడ్డం చంద్రరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాలింకి గంగరాజు, మెరిపో శ్యాంసన్, యార్లగడ్డ సంజీవరావు,వెంకన్న, సూర్యారావు పాల్గొన్నారు.

'అర్చకుల వేతనాల్లో కోత తగదు'

తణుకు అర్బన్ : అర్చకుల వేతనాల్లో కోత విధిస్తూ సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం సమంజసం కాదని తణుకు బ్రాహ్మణ సంఘం నాయకులు పేర్కొన్నారు. బ్రాహ్మణ సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అర్చకుల వేతనాలను రూ. 10 నుంచి 5 వేలకు తగ్గించడం సరికాదన్నారు. వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో రవిశంకర్, వంగల రంగాచారి, విస్సకోట బాబు, పెమ్మరాజు కిరణ్, వి.సీతారాం పాల్గొన్నారు.

గ్రామీణ పోస్టాఫీస్ సిబ్బంది నిరవధిక సమ్మె

అత్తిలి : గ్రామీణ పోస్టాఫీస్ సిబ్బంది బుధవారం నుంచి నిరవధిక సమ్మెకు దిగారు.న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకూ ఆందోళన విరమించేది లేదన్నారు.అత్తిలి ఎండీజీ పరిధిలో ఉన్న పది గ్రామీణ బ్రాంచి పోస్టాపీసుల సిబ్బంది నిరవధిక సమ్మెకు మద్దతుగా నిఇచారు.జీడీఎఫ్‌లకు సివిల్ సర్వెంట్ ,8 పనిగంటలు నిర్ణయించాలని, చంద్ర కమిటీ సానుకూల సిఫారసు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె కార్యక్రమంలో గ్రామీణ డాక్ సేవక్ డి. వెంకటేశ్వరరావు, గండి సత్యనారాయణ, డి.అప్పలకొండ, పి.వెంకటరమణ, ముత్యాల సుబ్బారావు పాల్గొన్నారు.

ఆలయ దర్శిని

- **కపర్థీశ్వర స్వామి ఆలయం :** మునిసిపల్ కార్యాలయం పక్కన ఉంది. ప్రతీ సోమవారం శివపార్వతులకు అభిషేకాలు, పూజలు చేస్తారు.
- **కేశవస్వామి దేవస్థానం :** శ్రీ మహాలక్ష్మి సమేత కేశవ స్వామికి నిత్యపూజలు జరుగుతాయి.
- **సిద్ధేశ్వర స్వామి ఆలయం :** సంత మార్కెట్ సమీపంలో శివాలయం. ప్రతీ సోమవారం అభిషేకాలు, పూజలు చేస్తారు.
- **వెంకటేశ్వర స్వామి ఆలయం :** ప్రతీ శనివారం ప్రత్యేక పూజలు , నిత్యం నిత్య పూజలు, భజనలు జరుగుతాయి.
- **శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయం :** ప్రతీ మంగళవారం ఆంజనేయ స్వామికి తమలపాకు, గంగసింధూర పూజలు, భజనలు జరుగుతాయి.
- **సూర్యదేవాలయం :** ప్రతీ ఆదివారం స్వామికి అభిషేకాలు ప్రతీ నిత్యం పూజలు జరుగుతాయి.
- **సాయిబాబా ఆలయం :** ప్రతీ గురు వారం ప్రత్యేక అభిషేకాలు, సాయంత్రం భజనలు,నిత్యపూజలు జరుగుతాయి
- **వినాయకుడి ఆలయం :** నిత్యం పూజలు ప్రతీ నెల పూర్ణిమ తదుపరి చవితికి సంకస్ట హర చతుర్ధి పూజలు, ప్రతీ సోమవారం సాయంత్రం భజనలు, జరుగుతాయి. ప్రతీ ఏకాదశి రోజున గరికపూజలు జరుగుతాయి.
- **కన్యకా పరమేశ్వరి ఆలయం :** ప్రతీ శుక్రవారం ప్రత్యేక పూజలు , ప్రతీ నిత్యం కుంకుమ పూజలు జరుగుతాయి.
- **శ్రీరామసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం :** శ్రీసీతారామచంద్రస్వామి, శ్రీ సుబ్రహ్మ ణ్య స్వామి ఆలయంలో ప్రతీ మంగళవారం ప్రత్యేక అభిషేకాలు జరుగుతాయి.
- **ముత్యాలమ్మ ఆలయం :** నిత్య పూజలు జరుగుతాయి.ప్రతీ శుక్రవారం కుంకుమపూజలు చేస్తారు.
- **నటరాజ స్వామి ఆలయం :** ప్రతీ సోమవారం శివుడికి ప్రత్యేక అభిషేకాలు, నిత్యపూజలు జరుగుతాయి.


జనరిస్కు షాపు!

ఖాళీగా జనరిక్ మెడికల్ షాపు
అందుబాటులో లేని మందులు
ప్రజలకు తప్పని ఇక్కట్లు



ఇరగవరం : పేరుకే జనరిక్ మెడికల్ షాపు ఉంది.. అధికారుల రికార్డుల్లోనూ కనిపిస్తుంది.. అయితే ఆ షాపులో మాత్రం మందులు అందుబాటులో ఉండవు. దీంతో ఇరగవరం మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో మహిళా మండలి నాయకులు ఏర్పాటు చేసిన అన్న సంజీవిని జనరిల్ మెడికల్ షాపు గత కొన్ని నెలలగా మూసివేశారు. తరువాత మూడు, నాలుగు నెలల కిందట పునఃప్రారంభించారు. అయితే నాటి నుంచి జనరిక్ మందుల షాపులో సరైన మందులు లేకపోవడంతో రోగులకు ఇక్కట్లు తప్పడం లేదు. మండలంలో సుమారు 50 వేల మంది వరకు జనాభా ఉంటారు. వారందరికి కూడా ప్రభుత్వాసుపత్రి, పీఎంపీలు మాత్రమే వైద్య సేవలందిస్తుంటారు. మండలంలో ప్రైవేటు ఆసుపత్రులు కూడా లేకపోవడంతో పీఎంపీలపైనే ఆధారపడతారు. గతంలో వీరిచ్చిన మందులను మెడికల్ షాపులోనే అధిక ధరలకు కొనుగోలు చేసేవారు.. జనరిక్ మందుల షాపు రావడంతో ప్రజలపై భారం తగ్గింది. తక్కువ ధరలకు లభించడంతో ఇబ్బందులు తీరాయి. అయితే ఇటీవల ఏమైందో కానీ కేవలం గ్యాస్, సుగర్, జ్వరం బిల్లలతోనే సరిపెడుతున్నారు. తక్కువ మందులు ఉండడంతో మళ్లీ ప్రైవేటు మెడికల్ షాపులపైనే ఆధారపడాల్సి వస్తున్నది. ముఖ్యంగా టీబీ,కేన్సర్, డెంగీ, మలేరియా, ఫైలేరియా తదితర వ్యాధులకు సంబందించిన మందులు లేకపోవడం గమనార్హం. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. ఇప్పటికైనా జనరల్ మెడికల్ షాపుల్లో అన్ని వ్యాధులకు సంబందించిన మందులను అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

మందులు సరఫరా చేస్తాం : సత్యనారాయణ, ఏపీఎం



జనరిక్ మెడికల్ షాపు బాగానే పని చేసేది. కొన్ని నెలలు పాటు షాపు తీయకపోవడంతో కొన్ని రకాలు మందులను తీసుకు రాలేదు. మందులు ఎక్కువ రోజులు నిల్వ ఉంటే పాడైపోతాయి. ఇటీవల రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిసింది. ప్రజలకు కావాల్సిన మందుల సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటాం.

మంత్రి ఆదినారాయణ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



అత్తిలిలో మంత్రి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న వైసీపీ నాయకులు

అత్తిలి : దళితుల పట్ల వివక్షపూరిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని తక్షణమే భర్తరఫ్ చేయాలని వైసీపీ ఎస్సీ సెల్ గౌరవాధ్యక్షుడు రాయుడు ధర్మారావు డిమాండ్ చేశారు. వైసీపీ ఆధ్వర్యంలో అత్తిలి బస్టాండ్ సెంటర్‌లో ధర్నా చేశారు.అనంతరం మంత్రి ఆదినారాయణ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్య క్షుడు పైబోయిన సత్యనారాయణ, కోరుకొల్లు వెంకట్రావు, కంకిపాటి రత్నరాజు, యాళ్ల రాజేష్, బుంగా పద్మారావు, బుంగా సంజీవరావు, గారపాటి నాగరాజు పాల్గొన్నారు.

మంత్రిని తక్షణమే బర్తరఫ్ చేయాలి..

తణుకు అర్బన్ : మంత్రి ఆదినారాయణరెడ్డిని తక్షణమే బర్తరఫ్ చేయాలని వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల రామ సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తణుకు వైసీపీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. కడపలో మంత్రి దళితులను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలను ఖండించారు.బాధ్యతాయుతమైన పదవిలో ఉండి రాజ్యాంగం పై ప్రమాణం చేసిన మంత్రి అనుచితంగా మాట్లాడడం తగదన్నారు.ఈ కార్యక్రమంలో దాయం ప్రకాష్, డీజే అమూల్యరావు,అజ్జరపు రామారావు, రాజారత్నం పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి

రేపు, ఎల్లుండి ఎలుకల నిర్మూలన

ఇరగవరం : సామూహిక ఎలుకల నిర్మూలన ఈ నెల 18, 19 తేదీల్లో చేపడతామని వ్యవసాయాధికారి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఏలేటిపాడులో బుధవారం నిర్వహించిన "పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎలుకల నిర్మూలనకు 58 కేజీల బ్రోమోడయోలిన్ మందు వచ్చిందన్నారు.ఈ మందును గ్రామ పంచాయతీ సహకారంతో నూనె, నూకలతో విషపు ఎర తయారు చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఒక రోజు ముందుగానే ఎలుక కన్నాలను గుర్తించి తరువాత రోజు ఎలుకల మందు పొట్లాలను సామూహికంగా పంట పొలాల గట్లపై పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలగల సత్యనారాయణరెడ్డి, వెలగల శ్రీరామారెడ్డి,సత్తి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

22న కంటి వైద్య శిబిరం

అత్తిలి : రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వ హిస్తున్నట్టు సంఘాధ్యక్షుడు పి.గోపాలకృష్ణ తెలిపారు. అత్తిలి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూని యన్ భవనంలో నిర్వహించనున్న శిబిరానికి ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులతో పాటు తెల్లరేషన్ కార్డుదారులు అర్హులన్నారు. ప్రతీ ఒక్కరూ హాజరై పరీక్షలు చేయించుకోవాలన్నారు.

వృద్ధుల కోర్కెలు తీర్చాలని వినతి

ఇరగవరం : వయోవృద్ధుల సంరక్షణకు ప్రభుత్వం జాతీ య విధానం అమలు చేయాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇరగవరం శాఖ అధ్యక్షుడు మంగెన సూర్య చంద్రరావు అన్నారు. ప్రపంచ వయో వృద్ధుల కోర్కెల దినంలో భాగంగా బుధవారం ఇరగవరం యూనిట్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల కోర్కెలు పరిష్కరించాలని డిప్యూటీ తహసీల్దార్ కోట శ్రీరామ శాస్త్రికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోటికలపూడి చిట్టి వెంకయ్య, మంగెన గంగాధరరావు, వంకా సోమచంద్రరావు, చెన్నంశెట్టి సూర్యనారాయణ, గాలింకి డేవిడ్ పాల్గొన్నారు.



కొబ్బరి మొక్కను నాటుతున్న సర్పంచ్ ఆకేటి నర్శింహరావు

తూర్పువిప్పర్రులో 'ఎవెన్యూ ప్లాంటేషన్'

ఇరగవరం :భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని సర్పంచ్ ఆకేటి నర్శింహరావు అన్నారు. తూర్పువిప్పర్రులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ ద్వారా ఎవెన్యూ ప్లాంటేషన్ బుధవారం ప్రారంభించారు.దీనిలో భాగంగా కొబ్బరిమొక్కలు 300, మామిడి 200,అల్లనేరేడు 100, సీమబాదం 100, వేప 50, రెల్లమద్ది 50 మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపీ టీసీ గొర్తి లక్ష్మి, గొర్తి కొండలరావు,హెచ్ఎం వి.భారతి, కార్య దర్శి ఎస్.రత్నమాలిక,వెలుగు సీసీఎస్ పార్వతి, వీవోఏ ఆర్.నాగమణి, ఫీల్డ్ అసిస్టెంట్ సత్య తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబస్సంటే.. ఎరుగరు!

30 ఏళ్లగా బస్సు సర్వీసు లేని దంతిపల్లి



అత్తిలి : పల్లె పల్లెకు పల్లె బస్సు.. ఇదీ ఆర్‌టీసీ నినాదం.. అయితే ఆ పల్లె బస్సు చాలా పల్లెలకు పోవడం లేదు.. ఈ సమస్య ఈనాటిది కాదు.. చాలా ఏళ్లగా ఉన్నదే. అటువంటిదే అత్తిలి మండలంలో ఒక గ్రామం ఉంది. అదే దంతిపల్లి.. గ్రామ పంచాయతీ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు 30 ఏళ్లకు పైగా పల్లె వెలుగు బస్సుకు గ్రామస్థులు నోచుకోలేదు. ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికి బస్సు సౌకర్యం లేదు. గ్రామ జనాభా సుమారు 1500 పైచిలుకు ఉన్నా ఇప్పటి ఈ ఊసేలేదు. పల్లెవెలుగు బస్సు ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదు. దీంతో ఈ గ్రామం నుంచి ఇతర గ్రామాలకు వెళ్లాలంటే కాలినడక రెండు కిలోమీటర్లు ప్రయాణించి సమీప గ్రామమైన ఆరవల్లి వచ్చి ఆటో ఎక్కాల్సి వస్తుంది. దీంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సు సౌకర్యానికి అనువుగా రహదారి ఉన్నప్పటికి సర్వీసు కల్పించకపోవడం పట్ల గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రయాణం బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.



ఉద్యోగి స్వరం



ఏకీకృత సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలి

నారాయణ, ఏపీటీఎఫ్ నాయకుడు

"మునిసిపల్ ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను వర్తింపజేయాలి. పండిట్, పీఈటీ టీచర్లకు అప్‌గ్రేడేషన్ కల్పించేలా ప్రభుత్వం తక్షణమే జీవో విడుదల చేయాలి. అలాగే ఎన్నో ఏళ్ళుగా పట్టణ మునిసిపాలిటీల్లో ఉపాధ్యాయుల బదిలీలు స్కూల్ యూనిట్‌గా చేపట్టలేదు. ప్రస్తుతం స్కూల్ యూనిట్‌గా తీసుకుని అత్యధిక కాలం ఉండే ఉపాధ్యాయులను వేరే పాఠశాలలకు బదిలీ అయ్యేలా తక్షణమే చర్యలు తీసుకోవాలి."

● తాడేపల్లిగూడెం

చైనా వస్తువులను నిషేధిద్దాం

చైనా వస్తువులను కాల్చి విద్యార్థుల నిరసన

తాడేపల్లిగూడెం అర్బన్ : చైనా వస్తువులను పూర్తిగా నిషేధించే దిశగా విద్యార్థులు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో విద్యార్థులు చైనా వస్తువులను దహనం చేశారు. ఎన్‌సీసీ ఉపాధ్యాయుడు కేవీ.గణపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులను ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఏవీ.రామరాజు అభినందించారు. 75 ఏళ్ల కిందట క్విట్ ఇండియా ఉద్యమంలో ఇలాంటి ఘటనలతోనే బ్రిటీష్ ప్రభుత్వానికి అప్పటి ప్రజలు కళ్లు తెరిపించారన్నారు. చైనా వస్తువులు కొనుగోలు చేసి వినియోగించడం ద్వారా ఆ దేశానికి ఆర్థికంగా నిలబడినట్టు అవుతోందని రామరాజు పేర్కొన్నారు. దేశ భద్రతకు విఘాతం కలిగించే విధంగా చైనా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రానున్న రోజుల్లో కూడా చైనా వస్తువులను పూర్తిగా నిషేధించే దిశగా విద్యార్థులు తొలి అడుగు వేయడం అందరికి స్ఫూర్తినివ్వాలని పిలుపునిచ్చారు. రాబోవు దీపావళికి కూడా చైనా టపాస్‌లను వాడకూడదని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దత్తు, విఘ్నేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



చైనా వస్తువులను తగలబెడుతున్న గూడెం హైస్కూల్ విద్యార్థులు

గల్ఫ్ బాధితుల కష్టాలు తీర్చాలన్నదే మా సంకల్పం

ప్రవాసాంధ్రుల సేవా కేంద్రం అధ్యక్షుడు గట్టిం మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం టౌన్ : జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారి కష్టాలను తీర్చాలనేదే మా సంకల్పమని ప్రవాసాంధ్రుల సేవా కేంద్రం అధ్యక్షుడు గట్టిం మాణిక్యాలరావు అన్నారు. స్థానిక కైండ్‌నెస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గల్ఫ్ హెల్ప్ కార్యక్రమంలో పలువురు గల్ఫ్ బాధిత కుటుంబ సభ్యుల నుంచి వినతిపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా గట్టిం మాట్లాడుతూ గల్ఫ్ దేశాలకు వెళ్లి, అక్కడ బాధలు ఎదుర్కొంటున్న తెలుగు వారి సంఖ్య అధికంగా ఉంటోందని, ఇది ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. తమ కైండ్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో అనేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, దళారుల చేతిలో మోసపోతున్నవారి సంఖ్య ఎక్కువగానే ఉంటోందని వెల్లడించారు. ఈ సందర్భంగా గల్ఫ్ బాధిత కుటుంబాలు పలు వినతి పత్రాలను గట్టింకు అందజేశారు. వీటిలో ప్రధానంగా పాలకొల్లు పట్టణానికి చెందిన లొట్టి లక్ష్మి మూడు నెలల కిందట మస్కట్‌కు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలిపి, తిరిగి ఆమెను ఇక్కడికి రప్పించాలని కోరుతూ ఆమె కుమార్తె సాయిలక్ష్మి గట్టింకు వినతిపత్రం అందించారు. గూడెం మండలం కృష్ణాయపాలెంకు చెందిన డెక్కల సునీత 18 నెలల కిందట మస్కట్ వెళ్లి తీవ్ర అనారోగ్యానికి గురైనట్టు, ఆమెను తిరిగి భారత్‌కు రప్పించాలంటే రూ.లక్ష ఇవ్వాలని ఎజంట్లు చెబుతున్నారని ఆమె భర్త రాంబాబు వాపోయాడు. దీనిపై గట్టింకు వినతిపత్రం అందజేశాడు. తూర్పు గోదావరి జిల్లా పల్ల కడియంకు చెందిన వనల సూర్యకుమారి రెండేళ్ల కిందట సౌదీ వెళ్లిందన్నారు. వెళ్లినప్పటి నుంచీ చిత్రహింసలకు గురవుతున్న విషయాన్ని ఆమె భర్త రాజు తెలియజేసి, తన భార్యను భారత్‌కు రప్పించాలని కోరారు. గూడెం పట్టణానికి చెందిన గిద్దాశివరాజు తాపీ పని కోసం వెళ్లగా అక్కడ అతనిని వేరే పని చేయాలంటూ కర్రలతో కొడుతున్నారని, బిడ్డను ఇక్కడికి తీసుకురావాలంటూ తండ్రి ఏసుబాబు కోరాడు. పెంటపాడు మండలం జట్లపాలెంకు చెందిన లక్ష్మి కుటుంబ పోషణ కోసం మస్కట్ వెళ్లిందన్నారు. అయితే అక్కడ నుంచి ఆమె సమాచారం గత కొద్దికాలంగా తెలియకపోవడంతో ఆమెను రక్షించి ఇక్కడకు తీసుకురావాలంటూ భర్త రాజు గట్టింకు వినతిపత్రం అందజేశారు.



చీపురుతో ఊడ్చి నిరసన తెలుపుతున్న ఏఎంసీ చైర్మన్

ఫిషరీస్ కాంప్లెక్స్‌ను పరిరక్షించాలి

తాడేపల్లిగూడెం రూరల్ : లక్షలాది రూపాయలు వెచ్చించి ఏఎంసీ ఆవరణలో 2004లో నిర్మించిన ఫిషరీస్ కాంప్లెక్స్‌ను పరిరక్షించేందుకు కలెక్టర్ చొరవ తీసుకోవాలని ఏఎంసీచైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి కోరారు. కలెక్టర్‌కు వివిధ దశల్లో కాంప్లెక్స్ పునరుద్ధరించాలని నివేదించినా స్పందించలేదని దీనిపై నిరసనగా ఆ ప్రాంతంలో బుధవారం చీపురుతో ఊడ్చి నిరసన వ్యక్తం చేశారు. కలెక్టర్ నుంచి స్పందన వచ్చేవరకూ దీనిపై నిరసన తెలుపుతూనే ఉంటానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ సభ్యులు అచ్చుత సత్యనారాయణ, కొండపల్లి చినశ్రీను పాల్గొన్నారు.

బొలిశెట్టి జన్మదిన వేడుకలు

తాడేపల్లిగూడెం అర్బన్ : పట్టణాభివృద్ధిలో మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ నిర్వహించిన పాత్ర అద్వితీయమని జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు పేర్కొన్నారు. బొలిశెట్టి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు స్థానిక మారిశెట్టి ఫంక్షన్ ప్లాజాలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, జడ్పీ చైర్మన్ సమక్షంలో బొలిశెట్టి శ్రీనివాస్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ బాపిరాజు మాట్లాడుతూ మునిసిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. రానున్నరోజుల్లో చైర్మన్ ఆధ్వర్యంలో పట్టణం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు కౌన్సిల్ అందిస్తున్న సహకారాన్ని కొనియాడారు. ప్రధాన సమస్యగా ఉన్న రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఏర్పాటు చేసి ప్రజలకు అంకితం చేస్తానని చైర్మన్ పేర్కొన్నారు.కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ కిలాడి ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, మునిసిపల్ కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తొలుత 1వ వార్డు కౌన్సిలర్ సింగం సుబ్బారావు ఆధ్వర్యంలో గజమాలతో చైర్మన్‌ను సత్కరించారు.



పుట్టిన రోజు కేకును కట్ చేస్తున్న బొలిశెట్టి, చిత్రంలో బాపిరాజు



సమావేశంలో మాట్లాడుతున్న మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మంగరాజు

మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలి

తాడేపల్లిగూడెం అర్బన్ : మంత్రి ఆదినారాయణరెడ్డిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనిపోంలో దళితులంతా టీడీపీకి దూరమవుతారని మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు హెచ్చరించారు. స్థానిక అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో మాలమహానాడు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంగరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జమ్మలమడుగులో జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులను కించపరుస్తూ వ్యాఖ్యలు చేయడాన్ని మంగరాజు ఖండించారు. ఇలాంటి వ్యక్తిని చంద్రబాబునాయుడు క్యాబినెట్‌లో ఉంచడం తగదని, వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఆదినారాయణపై చర్యలు తీసుకోకపోతే దళితులంతా తెలుగుదేశానికి దూరం అవుతారన్నారు. సమావేశంలో మిద్దే రత్నరాజు, ఆరుగొలను సర్పంచ్ వెంకట్రావు, అడ్డాలసత్యనారాయణ పాల్గొన్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం తగదని మాలమహానాడు నియోజకవర్గ కన్వీనర్ గారపాటి నానాజీ అన్నారు. మంత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రామీణ తపాలా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

తాడేపల్లిగూడెం అర్బన్ : దేశ వ్యాప్తంగా గ్రామీణ తపాలా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆ సంఘం గూడెం డివిజన్ కార్యదర్శి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా స్థానిక డివిజన్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పే కమిటీ సిఫార్సు మేరకు జీతాలు చెల్లించాలని, ఫించన్‌లు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రసాద్‌రాజు, రవీంద్ర పాల్గొన్నారు.

గౌతు లచ్చన్నను ఆదర్శంగా తీసుకోవాలి

తాడేపల్లిగూడెం అర్బన్ : సర్దార్ గౌతు లచ్చన్నను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం స్థానిక గాంధీ మండపం వద్ద పశ్చిమ గోదావరి జిల్లా సర్దార్ గౌతు లచ్చన్న సామాజిక ప్రచార ట్రస్టు ఆధ్వర్యంలో లచ్చన్న 109వ జయంతి వేడుకలు అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న గూడూరి వెంకటేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకుడు వలవల సూరిబాబు మాట్లాడుతూ గౌతు లచ్చన్న విగ్రహాన్ని రాజకీయాలకు అతీతంగా గూడెంలో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో గొర్రెల శ్రీనివాస్, దుర్గా రామచంద్రరావు, దాసరి ఆనందస్వామి, కేఎస్‌డీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా కోర్టుల బాధ్యత హెచ్‌ఎంలదే

తాడేపల్లిగూడెం టౌన్ : జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని క్రీడా మైదానాల్లోని క్రీడా కోర్టులు, వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటు బాధ్యత ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులదేనని గూడెం డివిజన్ డీవైఈవో కామర్సు నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డివిజన్‌లోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం బుధవారం నిర్వహించారు. డీవైఈవో మాట్లాడుతూ క్రీడా మైదానాలున్న ఉన్నత పాఠశాలలకు క్రీడా కోర్టులు నిర్మించడానికి జిల్లా కలెక్టర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిధులు మంజూరు చేస్తున్నట్టు వివరించారు. ప్రజా ప్రతినిధుల సహహకారంతో ప్రధానోపాధ్యాయులు పూర్తి చేయాలని, ఫలితం ఈనెల 22 నాటికి కనిపించాలని స్పష్టం చేశారు. లేని పక్షంలో తగు కారణాలతో లిఖితపూర్వకంగా అందజేయాల్సి ఉంటుందన్నారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు రెమిడియల్ తరగతులు విధిగా నిర్వహించాలని అన్నారు. పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక పుస్తకాలు ఇచ్చామని, యాక్షన్ ప్లాన్‌ను అనుసరించి ప్రతిరోజూ ప్రత్యేక తరగతులు నిర్వహించాలని పేర్కొన్నారు. సమావేశంలో ఉంగుటూరు, నిడమర్రు, గణపవరం, చాగల్లు మండలాల ఎంఈవోలు హాజరయ్యారు.

కర్ణభక్తుల రాష్ట్రస్థాయి కోర్ కమిటీ సమావేశం

తాడేపల్లిగూడెం టౌన్ : కర్ణభక్తులు సామాజిక పరంగా, ఆర్థికంగా, రాజకీయంగా వృద్ధి సాధించాలంటే ఆ సామాజిక వర్గానికి రాష్ట్రస్థాయి కమిటీ ఆవశ్యకత ఉందని సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు అందే మల్లిఖార్జునరావు అన్నారు. బుధవారం కర్ణభక్తుల రాష్ట్రస్థాయి కోర్ కమిటీ సమావేశం స్థానిక గీతా మందిరం ఎదుటనున్న పరమేశ్వర నిట్టింగ్స్ ఆవరణలో మల్లిఖార్జునరావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ కర్ణభక్తుల సంక్షేమ సంఘ కోర్ కమిటీ ఆధ్వర్యంలో సంఘం మరింత బలోపేతం కాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘ ప్రముఖుడు, పెంటపాడు మండల అభివృద్ధి అధికారి జీవీకే మల్లిఖార్జునరావును సంఘ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ సమతం రమణమహేష్, చల్లా కోటేశ్వరరావు, వాసా పల్లపురాజు, చల్లా శివసుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పుస్తకాలు పంపిణీ

తాడేపల్లిగూడెం టౌన్ : దివ్యాంగులకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్టు బహుజన సమాజ్‌వాదీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మాతం అప్పారావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక సుబ్బారావుపేట మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలోని దివ్యాంగుల పాఠశాలలో దివ్యాంగులకు బీఎస్పీ ఆధ్వర్యంలో పుస్తకాలు, పలకలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అప్పారావు మాట్లాడుతూ దివ్యాంగుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. మరో అతిథి కె.లక్ష్మణరావు మాట్లాడుతూ దివ్యాంగులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, ఐఇఆర్టీలు బాల ఈశ్వరయ్య, ఎస్‌కె మస్తాన్‌బీ, తదితరులు పాల్గొన్నారు.

నేడు సబ్సిడీ రుణాలపై అవగాహన సదస్సు

తాడేపల్లిగూడెం అర్బన్ : 2017-18 సంవత్సరానికి సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు సబ్సిడీ రుణాల లబ్ధిదారులకు స్థానిక మెప్మా భవనంలో బుధవారం మధ్యాహ్నం 12గంటలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీ బుధవారం తెలిపారు. బ్యాంకు ఇంటర్వ్యూలు జరిగే సమయంలో దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ కమ్ సెలక్షన్ కమిటీ సభ్యులు, బ్యాంకు సిబ్బంది వారికి యాప్ ద్వారా ఆధార్ నిమిత్తం బయోమెట్రిక్ హాజరు తీసుకుంటారన్నారు. సదరు యాప్ ఉపయోగించే విధానం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయు విధానం విషయాలపై ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తారని, లబ్ధిదారులు హాజరుకావాలని ఆమె సూచించారు.

ఆరు బయటే సైకిళ్లు

పెంటపాడు : సర్కారు పాఠశాలలో సదుపాయాల కొరత విద్యార్థులను పట్టి పీడిస్తోంది. ప్రభుత్వం ఎన్ని సదుపాయాలను అందిస్తున్నప్పటికి ఇంకా కొరత కనపడుతూనే ఉంది. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు సైకిళ్ళు పెట్టుకునేందుకు చాలా పాఠశాలల్లో సైకిల్ స్టాండ్‌లు లేవు. దీంతో ఎండకు ఎండి, వానకు తడిచి సైకిళ్ళు పాడైపోతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెంటపాడు ప్రభుత్వ ఉన్నత పోస్టు బేసిక్, కె.పెంటపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. దీంతో వీరందరూ కూడా సైకిళ్ళపైనే పాఠశాలకు వస్తుంటారు. సైకిల్ స్టాండ్‌లు లేక సైకిళ్ళు బయటే వదిలేయడంతో సైకిళ్ళకు ప్రతీసారి పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, దాతలు స్పందించి తమ పాఠశాలలో సైకిల్ స్టాండ్‌లు ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.



స్టాండ్ లేక బయటే ఉన్న విద్యార్థుల సైకిళ్లు

● హలో..హలో..

తాడేపల్లిగూడెం మండల అధికారుల ఫోన్ నెంబర్‌లు

ఎంపీడీవో - రామాంజనేయశర్మ	9493742457
తహసీల్దార్-పాశం నాగమణి	9491041447
ఎంఈవో : పాపారావు	9515159442
హౌసింగ్ ఏఈ: కె.రాంబాబు	7093930626
ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ : శ్రీనివాస్‌బాబు	9100121230
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ : ఎన్ పార్వతి	9100946362
పీఆర్ డీఈ :శ్రీనివాసరావు	9989382861
ఏవో : కె.వేణుగోపాలకృష్ణ	8886612962
హెచ్‌వో :సుధీర్‌కుమార్	8374449137
ఏపీఎం : రత్నకుమారి	9949778268
ఎస్సై : వి.చంద్రశేఖర్	9440796612
ఇరిగేషన్ ఏఈ: వెంకటేశ్వరరావు	9701375829
ఐసీడీఎస్ సూపర్ వైజర్: దుర్గాభవాని	9912565666
ఐసీడీఎస్ సూపర్‌వైజర్ : అమ్మాజీ	9908684236

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	ఫిదా
లక్ష్మీనారాయణ-1	నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీనారాయణ-2	జయజానకి నాయక
శేషమహల్	జయజానకి నాయక
చలపతి	నేనే రాజు నేనే మంత్రి
వెంకట్రామా	లై
శ్రీపద్మజ	దండుపాళ్యం-2

ఇళ్లు లేని పేదలందరికీ ఎన్టీఆర్ గృహాలు

ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి



జగన్నాథపురం సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగమణి

పెంటపాడు : ఇళ్ళు లేని పేదలందరూ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి అన్నారు. మండలంలో నిర్వహిస్తున్న ప్రజాసాధికారిత సర్వే గ్రామసభలు బుధవారంతో ముగిశాయి. ముగింపు రోజు మండలంలో పెంటపాడు, మౌంజీపాడు, పరిమెళ్ళ, యానాలపల్లి, అలంపురం గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు. మౌంజీపాడులో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాతూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. తహసీల్దార్ మధుసూదనరావు, ఎంపీడీవో మల్లికార్జునరావు, ఏవో మోహన్‌రావులు టీం లీడర్లుగా వ్యవహరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గజ్జల రామకృష్ణ, హౌసింగ్ ఏఈ నాగేంద్రప్రసాద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం రూరల్‌లో.. అర్హులందరికీ ఇళ్లు కట్టించేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ పాశం నాగమణి పేర్కొన్నారు. మండలంలోని మారంపల్లి, జగన్నాథపురం, దండగర్ర, పట్టింపాలెం, కొమ్ముగూడెం, నీలాద్రిపురం, పుల్లాయిగూడెం, అప్పారావుపేట, వెంకట్రావుపాలెం గ్రామాల్లో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల వారి పల్స్ సర్వే ఆధారంగా వచ్చిన జాబితాను పరిశీలించి గ్రామసభల్లో చదివి అర్హులను గుర్తించి వారికి ఇళ్లు కేటాయిస్తామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వివి.రామాంజనేయశర్మ, ఏవో బి.రాజారావు, హౌసింగ్ ఏఈ వి.రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



మౌంజీపాడులో నియమావళిని చదువుతున్న హౌసింగ్ వర్క్స్ ఇన్‌స్పెక్టర్

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

టీడీపీ మండల అధ్యక్షుడు మట్టా సత్యనారాయణ



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మట్టా సత్యనారాయణ

పెంటపాడు : విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని టీడీపీ మండల అధ్యక్షుడు మట్టా సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని బోడపాడు యూపీ పాఠశాలలో మాజీ సర్పంచ్ మట్టా చక్రమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి హెచ్‌ఎం నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మట్టా సత్యనారాయణ మాట్లాడుతూ తన భార్య జ్ఞాపకార్థం 8 సంవత్సరాలుగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంబరికిల బాల మురళీకృష్ణ, ఎంపీటీసీ పడాల ఉమాశంకర్, ఏఎంసీ డైరెక్టర్ కొండపల్లి చిన శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

మధురాన్నం పరిశీలించిన తహసీల్దార్

తాడేపల్లిగూడెం రూరల్ : జగన్నాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించే మధురాన్నంను తహసీల్దార్ పాశం నాగమణి బుధవారం పరిశీలించారు. ఇటీవల మంత్రి మాణిక్యాలరావుకు మధురాన్నం సరిగా ఉండడంలేదని ఫిర్యాదు రావడంతో ఆయన ఆదేశాల మేరకు పాఠశాల సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలకు అందిస్తున్న భోజన వివరాలు అడిగి తెలుసుకున్నారు. భోజనాన్ని కూడా ఆమె రుచి చూశారు. భోజనం బాగానే ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎ.ప్రసాద్, కార్యదర్శి చంద్రరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



భగత్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

భగత్‌సింగ్ మార్గంలో నడవాలి

తాడేపల్లిగూడెం రూరల్ : తాను నమ్మిన సిద్ధాంతాల కోసం ప్రాణ త్యాగానికైనా వెనకాడని భగత్‌సింగ్‌ను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని టీడీపీ జిల్లా సెక్రటరి వట్టూరి రాంబాబు పేర్కొన్నారు. మండలంలోని ఆరుగొలనులో భగత్‌సింగ్, చేగువేరా యూత్ ఆధ్వర్యంలో బుధవారం భగత్‌సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. వట్టూరి రాంబాబు సహకారంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్టు భగత్‌సింగ్, చేగువేరా యూత్ నాయకుడు గరపాక మూర్తి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మలకా వెంకట్రావు, సొసైటీ అధ్యక్షుడు నూకల బుల్లియ్య, ఎంపీటీసీ బొబ్బల సహదేవుడు, కో-ఆప్షన్ సభ్యుడు షేక్ ఖాదర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

అధునాతన వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు

ఏఎంసీ వైస్ చైర్మన్ శనగన

తాడేపల్లిగూడెం రూరల్ : అధునాతన వ్యవసాయ పద్ధతులు అవలంభించి రైతులు అధిక లాభాలు సాధించాలని ఏఎంసీ వైస్ చైర్మన్ శనగన శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలో బుధవారం నందమూరు, ఆరుళ్ల గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏవో బి.రాజారావు మాట్లాడుతూ వరి పంటలో కాండం తొలుచు పురుగును గుర్తించామని దీన్ని నివారించేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాండం తొలుచు పురుగు నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 ఎంఎల్ లేదా ప్రొఫెనోపాస్ 2ఎంఎల్ లేదా కార్టొప్ హైడ్రాక్లోరైడ్ 2 గ్రాములు, లీటరు నీటికి కలిపి ఎకరాకు 200లీటర్‌ల మందు ద్రావణంతో కలిపి పిచికారి చేయాలని సూచించారు. వీటితోపాటు వరిలో అగ్గి తెగులు, పొడ తెగులు లక్షణాలు గుర్తించామన్నారు. కార్యక్రమంలో ఏఈవో సత్యనారాయణ, ఎంపీఈవో సన్ని, రైతులు వద్ది లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంటికి రక్షణ కవచం 'ఎల్‌హెచ్‌ఎంఎస్'

తాడేపల్లిగూడెం రూరల్ : తాళం వేసి బయటకు వెళ్లిన ఇంటికి రక్షణ కవచంలా ఎల్‌హెచ్‌ఎంఎస్ వ్యవస్థ పని చేస్తుందని ఎస్‌ఐలు ఎం. సూర్యభగవాన్, సీహెచ్.ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని పలు కళాశాలల విద్యార్థులకు ఈ వ్యవస్థపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐలు మాట్లాడుతూ ప్రతీ స్మార్ట్‌ఫోన్ ఉన్న వారు తమ ఫోన్‌లో ఈ ఎల్‌హెచ్‌ఎంఎస్ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. దీని కోసం ప్లేస్టోర్‌లో ఎలా డౌన్‌లోడ్ చేయాలో చేసి చూపించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణంలోని పలు వ్యాపార కేంద్రాల వద్ద సిబ్బంది ఎల్‌హెచ్‌ఎంఎస్ సిస్టంపై కరపత్రాలను పంపిణీ చేశారు. అందరూ దీనిపై అవగాహన కల్గిఉండాలన్నారు.



ఉద్యోగి స్వరం



పీఆర్సీ కమిషన్ కమిటీని నియమించాలి

ప్రసాద్‌రాజు, ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు, ఆకివీడు

పీఆర్సీ కమిషన్ ద్వారా 2018 జూలై 1 నుంచి కొత్త జీతాలు ఇవ్వవలసి ఉన్నందున దీనికి సంబంధించి కమిటీని నియమించాలి. ఆకివీడు యూనిట్‌లో ఆకివీడు-ఉండి-కాళ్ళ మండలాలకు సంబంధించి ఎన్జీవో హోమ్ నిర్మించుకోవడానికి స్థలం కేటాయించాలి. హెల్త్‌కార్డులు వినియోగంలో ఉన్న వారికి అన్ని వైద్యసేవలు అందేలా చూడాలి. 2004 సంవత్సరం తరువాత ఉద్యోగాల్లో జాయిన్ అయిన వారికి పాత పద్ధతిలోనే పింఛను సౌకర్యం కల్పించాలి. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలి.

ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసి ఉద్యోగులపై పని వత్తిడి తగ్గించాలి. ఉద్యోగుల ఇబ్బందులను అర్థం చేసుకుని అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలి.

● ఆకివీడు

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	జయ జానకి నాయక
విజయ మినీ ఏసీ	ఫిదా
వెంకటలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సంగీత	లై
శ్రీవెంకట గంగారత్నం	-----



కాళ్ళలో రహదారిని ఆనుకుని వేస్తున్న చెత్త..



బొండాడలో డ్రెయినేజీలో చెత్త చెదారం



జువ్వలపాలెంలో రహదారి మార్జినే డంపింగ్ యార్డు

స్వచ్ఛభారత్ సాకారమయ్యేనా..?

కాళ్ళ : పల్లెలు అనగానే మనకు ముందుగా గుర్తొచ్చేది పచ్చని పంటపొలాలు.. ఆహ్లాదకరమైన వాతావరణం.. ఆప్యాయత, అనుబంధాలు. కాని ప్రస్తుతం పల్లెలు అందుకు భిన్నంగా మారుతున్నాయి. ఇప్పుడు పల్లెల్లో ఎటు చూసినా చెత్తచెదారాలతో నిండిన వీధులు, ప్రధాన రహదారుల పక్కనే పడవేసిన వ్యర్థ పదార్థాలతో దర్శనమిస్తున్నాయి. పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన పంచాయతీ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. గ్రామాల్లో అపారిశుధ్యం రాజ్యమేలుతోంది. కాళ్ళ, బొండాడ, సీసలి, దొడ్డనపూడి, బొండాడపేట గ్రామాల్లో రోడ్లకు ఆనుకుని యథేచ్ఛగా చెత్తచెదారాలు పడవేస్తున్నారు. దీనికి తోడు ప్రధాన రహదారుల నుంచి ప్రయాణించే వాహనదారులు చెత్త నుంచి వచ్చే దుర్వాసనను భరించలేకపోతున్నారు. కాళ్ళలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. వాటిని కట్టడి చేయడంలో కూడా పంచాయతీ అధికారులు మొద్దు నిద్రవహిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

స్వచ్ఛత పై దృష్టి ఏదీ..

ప్రతీ వీధిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం.. స్వచ్ఛ పంచాయతీగా చేస్తామంటూ అధికారులు ఊకదంపుడు ప్రసంగాలు చేయడం తప్ప క్షేత్రస్థాయిలో మాత్రం తీసుకున్న చర్యలు కానరావడం లేదు. పంచాయతీలో ఎక్కడ చూసినా అపారిశుధ్యం తాండవిస్తోంది. మండలంలో 21 గ్రామాలు ఉన్నాయి. వాటిలో పది గ్రామాలు పారిశుధ్య నిర్వహణలో పంచాయతీ యంత్రాంగం వెనుకబడి ఉందని చెప్పాలి. ప్రధాన రహదారులపై సైతం చెత్తచెదారం దర్శనమిస్తుంటే ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుధ్యం పై ప్రజల్లో అవగాహన కల్పించి స్వచ్ఛగ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.



సిద్ధాపురం పాఠశాలలో విద్యార్థులతో హాస్య నటుడు గెటప్ శ్రీను

చిన్నతనం నుంచే లక్ష్యం ఉండాలి

సిద్ధాపురం(ఆకివీడురూరల్) : చిన్ననాటి నుంచే లక్ష్యాన్ని ఎంచుకోవాలని హాస్యనటుడు గెటప్‌శ్రీను అన్నారు. బుధవారం ఆయన తన స్వగ్రామమైన సిద్ధాపురంలో ఎంపీపీ పాఠశాలలోని విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులందరినీ వారు పెద్దయ్యాక ఏం కావాలనుకుంటున్నారని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఒక లక్ష్యం పెట్టుకుని దానిని సాధించేందుకు శ్రమించాలన్నారు. పల్లెటూర్లోనే మట్టిలో మాణిక్యాలు ఉంటారని, వారిలో దాగి ఉన్న నైపుణ్యానికి బయటకు తీసేందుకు కష్టపడాలన్నారు. తాను ఎటువంటి గాడ్‌ఫాదర్ లేకుండా కేవలం కష్టంతోనే ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. ఈ పాఠశాలలోనే చదువుకున్న తాను ఈ స్థాయికి రావడానికి అనేక కష్టాలు పడ్డానని, అయినప్పటికి ఎప్పుడూ నిరాశగాని, అధైర్యం గాని దరి చేరనీయలేదన్నారు. సమస్యలను ధైర్యంగా అధిగమించాలన్నారు. దామోదరం సంజీవయ్య జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో ముచ్చటించి తాను చదువుకున్న పాఠశాలకు ఇన్వర్టర్, ఫ్యాన్లు అందజేస్తానని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు బి ప్రసన్నదుర్గ, ఎండి సహేదా తదితరులు ఉన్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

పాలకోడేరు : దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ జిల్లా నాయకులు కారుమంచి క్రాంతిబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. మంత్రి స్థాయిలో ఉండి కుల దురహంకారంతో ఆదినారాయణరెడ్డి మాట్లాడటంపై ఆయన మండిపడ్డారు. దళితుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందనడానికి ప్రజాప్రతినిధుల వ్యాఖ్యలే నిదర్శనమన్నారు. ఇన్ని వ్యాఖ్యలు చేసినా దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు కనీసం స్పందించకపోవడం సిగ్గు చేటన్నారు. దళితులను అవమానించేలా మాట్లాడిన ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు క్షమాపణ చెప్పకపోతే దళితులంతా ఉద్యమిస్తారని అన్నారు.



పాఠశాలలో సభావేదికను ప్రారంభించిన ఎమ్మెల్యే శివ

పూర్వ విద్యార్థుల సేవ అభినందనీయం

ఆకివీడు: కన్న తల్లిని..ఉన్న ఊరును..విజ్ఞానాన్ని అందించిన పాఠశాలను మరవకూడదని ఎమ్మెల్యే శివ అన్నారు. 1980-81 టెన్త్ పూర్వ విద్యార్థులు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో రూ.7లక్షలతో నిర్మించిన సభావేదికను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గతంలో విద్యార్థులు చదువుకోవడానికి చాల ఇబ్బందులు పడేవారని, నేడు ప్రభుత్వాలతో పాటు దాతలు ముందుకొచ్చి విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. విద్యార్థులకు ఇన్ని వసతులు కల్పిస్తున్నందుకు చక్కగా చదువుకుని ఉన్నత పదవులు అందుకోవాలన్నారు. పూర్వపు విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో ఆనంద్, ప్రధానోపాధ్యాయురాలు రాజరాజేశ్వరీ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



మైప గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మండల వ్యవసాయాధికారులు

అధికారుల సూచనలు పాటించాలి

పాలకోడేరు : అందుబాటులో అన్ని గ్రామాల్లో వ్యవసాయ సిబ్బంది ఉన్నారని, వారి సూచనలు, సలహాలు పాటిస్తూ సాగు చేస్తున్నట్లయితే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని సాధించుకోవచ్చునని మండల వ్యవసాయాధికారి జయవాసుకీ అన్నారు. మండలంలోని మైప గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రైతులు మొదటి దఫా కింద కాంప్లెక్స్ ఎరువులను మాత్రమే పంటపొలాల్లో వేసుకోవాలి. రెండో దఫా కింద యూరియా, పొటాష్ వేసుకోవడం ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ప్రతీ రైతు పంటపొలాల్లో ఎకరానికి వచ్చి ఒక లీటరు వేపనూనెను పిచికారి చేసుకున్నట్లయితే చీడపీడలు దరి చేరవన్నారు. ఇంకా రైతులకు ఎటువంటి అనుమానాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అర్హులను గుర్తించేందుకే గ్రామ సభలు

● **ఆకివీడు తహసీల్దార్ వి. నాగార్జునరెడ్డి**

ఆకివీడు: ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వి.నాగార్జునరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ప్రజాసాధికారిత సర్వేలో సేకరించిన వివరాలు వెల్లడించారు. నాగార్జునరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఠాగూర్, జడ్పీటీసీ లలితాదేవి, ఎంపీటీసీ బొల్లా వెంకట్రావు మాట్లాడుతూ సర్వేలో ప్రజలు తెలిపినట్టుగా నమోదు చేసుకున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగి, పింక్ కార్డు, రెండున్నర ఎకరాల వరి మాగాణి ఉంటే వారిని అనర్హులుగా గుర్తించి తొలగిస్తామన్నారు. అనంతరం గృహనిర్మాణాల నిమిత్తం రుణాలు మంజూరు చేస్తామన్నారు. ఆకివీడు-3,474, మాదివాడ-636, ధర్మాపురం-158 పేర్లు నమోదు అయ్యాయన్నారు. కార్యక్రమంలో దాసరి సోమరాజు, బోర్డు సభ్యులు అడపా అబ్బులు, రవి తదితరులు ఉన్నారు.



కలుపుతీత హడావిడిలో అన్నదాతలు

పిలకల దశలో వరిచేలు

కాళ్ళ : వరినాట్లు అనుకున్న విధంగానే పూర్తయ్యాయి. గత ఖరీఫ్‌తో పోలిస్తే కాస్త ముందుగానే నాట్లు పూర్తయ్యాయి. గత ఏడాది ఖరీఫ్, రబీ ఆశాజనకంగా ఉండటంతో ఈసారి కూడా మంచి దిగుబడులు వస్తాయన్న ఆశతో రైతులు సేద్యం పనుల్లో నిమగ్నమయ్యారు. మండలంలో మొత్తం 9,026 ఎకరాల్లో సార్వా సాగవుతోంది. ముందస్తు వరినాట్లు వేసిన పొలాలు ఇప్పటికే దుబ్బు కట్టే దశలో ఉన్నాయి.

కలుపుతీతల్లో రైతులు బిజీ...

ప్రస్తుతం వరిపంట పిలకలు తొడిగే దశలో ఉంది. రైతులు తమ పొలాల్లో కలుపుతీత తీసే పనిలో నిమగ్నమయ్యారు. కలుపుతీతకు ఇప్పటి వరకు రైతులు కలుపు నివారణ మందులు వాడుతున్నారు. అధికంగా కలుపు ఉన్న పంటచేలో రైతులు కూలీలతో కలుపు తీయిస్తున్నారు. కలుపు ఎక్కువగా ఉంటే వేసిన ఎరువులు కూడా అక్కరకు రావనే రైతులు చెపుతున్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ఉండి: వృద్ధులకు చేయూతనివ్వడంలో నిజమైన సంతృప్తి లభిస్తుందని ఉండి లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యద ర్శులు భూపతిరాజు హరినాథ్‌రాజు, మహంకాళిఅన్నారు. బుధవారం ఉండి మండలం రామచంద్రపాలెంలోని సుగుణ వృద్ధుల ఆశ్రమంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆశ్రమంలోని వృద్ధులకు దుప్ప ట్లను పంపిణీ చేశారు. ఆశ్రమం వ్యవస్థాపకుడు పెరు మాళ్ళ ఫణికుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు



నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళే
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు

		వనామి రొయ్య ధర కేజీలో	
కట్లా-బొచ్చె	రూ.104=00		
శీలావతి	రూ.102=00	30 కౌంట్	రూ.430=00
పండుగప్ప	రూ.350=00	40 కౌంట్	రూ.380=00
గడ్డిచేప	రూ. 90=00	50 కౌంట్	రూ.330=00
రూప్‌చంద్	రూ. 85=00	60 కౌంట్	రూ.300=00
బంగారుతీగ	రూ. 90=00	70 కౌంట్	రూ.280=00
వాలుగ	రూ.140=00	80 కౌంట్	రూ.270=00
కొరమీను	రూ.330=00	90 కౌంట్	రూ.240=00
పంగస్	రూ. 58-00	100 కౌంట్	రూ.230=00

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్‌ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్‌అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

సామూహిక ఎలుకల నిర్మూలన మేలు

● వ్యవసాయ శాఖ ఏడీ జగ్గారావు



సమావేశంలో వ్యవసాయశాఖ ఏడీ జగ్గారావు

ఆకివీడు: ఎలుకలు సకాలంలో నివారిస్తే వరిపం టను రక్షించుకుని అధిక దిగుబడులు సాధించవచ్చు నని వ్యవసాయశాఖ ఏడీ జగ్గారావు అన్నారు. సామూహిక ఎలుకల నివారణపై క్షేత్రస్థాయి సమా వేశం ప్రజా ప్రతినిధులు-రెవెన్యూ-రైతుల సమక్షంలో బుధవారం స్థానిక మోటుపల్లి నరసింహరావు పొలం లో వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనువాసు అధ్యక్షతన నిర్వహించారు. జగ్గారావు మాట్లాడుతూ పొలం గట్ల ను చిన్నవిగా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎలుక కన్నాలను పొగబారించాలన్నారు. ఎకరాకు ఇరవై బు ట్టలను ఉంచాలన్నారు. మరో విధంగా ముందుగా ఎలుక కన్నాలను గుర్తించి మట్టితో మూయలన్నారు. రెండోరోజు తెరచిఉన్న కన్నాలను లెక్కించి వాటిలో బ్రోమోడయోలిన్ విషపు ఎర పది గ్రాముల పొట్లా న్ని ఉంచాలన్నారు. పదవరోజు తెరువబడిన కన్నా లలో మరల విషపు ఎర ఉంచాలని, ఆ తరువాత తెరువబడిన కన్నాలను లెక్కించి ఫలితాలను విశ్లేషిం చుకోవాలన్నారు. ఎర తయారికి అవసరమైన నూక లు, నూనె రైతులు సేకరించుకున్న తరువాత వ్యవ సాయశాఖ అందించే బ్రోమోడయోలోన్ వాటిలో కలి పిన విషపు ఎరను పొట్లాలుగా తయారుచేసి పెట్టాల న్నారు. మందు వినియోగించే సమయంలో చేతులకు రబ్బరు తొడుగులు తప్పక ధరించాలన్నారు.

కార్యక్రమంలో జడ్పీటీసీ లలితాదేవి, ఎంపీపీ నౌకట్ల రామారావు, పంచాయతీ బోర్డు సభ్యుడు అడపా అబ్బులు, ఆర్‌ఐ నాగేశ్వర్రావు, వీఆర్వో సత్యనా రాయణ, రత్నరాజు, రైతులు గంధం మధు తదిత రులు ఉన్నారు.


పేద వృద్ధులకు దుప్పట్లు అందజేస్తున్న కార్పొరేషన్ బ్యాంకు

పెద్దలను గౌరవించుకోవాలి

ఆకివీడు: ఉమ్మడి కుటుంబాలు లేకపోవడం వలనే తల్లిదండ్రు లు ఇక్కట్ల పాలౌతున్నారని కార్పొరేషన్ బ్యాంకు జోనల్ చీఫ్ మేనే జర్ వారణాసి బాలాజీరావు అన్నారు. జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా కార్పొరేషన్ బ్యాంకు ఆధ్వర్యంలో స్థానిక అన్నదాత సర్ ఆర్థర్‌కాటన్ మండల సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సౌజన్యంతో వందమందికి దుప్పట్లు అందజేశారు. బాలాజీరావు మాట్లాడుతూ స్త్రీజాతి చైతన్యమే సమాజానికి ముఖ్య మన్నారు. సేవలో తమ బ్యాంకు ముందుందన్నారు. అవినీతి, ఆక్ర మాలు పెరిగాయన్నారు. పెద్దలను అందరూ గౌరవించాలన్నారు. కార్యక్రమంలో వారణాసి మాధవి, బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ ఫణి కుమార్-రాజ్యలక్ష్మి, జడ్పీటీసీ లలితాదేవి, ఎంపీపీ నౌకట్ల రామా రావు, అడవి సుబ్బారావు, నేరెళ్ళ ఆదినారాయణ, గొంట్లా కృష్ణ మూర్తి, పేర్ల ప్రసాద్, అడపా నాగేశ్వర్రావు తదితరులు ఉన్నారు.

అధికారుల సహకారంతోనే గ్రామాలభివృద్ధి


ఎంపీడీవో నాయిని శ్రీనాథ్‌ను సన్మానిస్తున్న ఏఎంసీ చైర్మన్ ప్రసాద్, తహసీల్దార్ నాగార్జునరెడ్డి తదితరులు

ఆకివీడు: అధికారుల సహకారంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి రామవరప్రసాద్ అన్నారు. స్వాతంత్ర్య వేడుకల్లో ఉత్త మ ఎంపీడీవో అవార్డు అందుకున్న ఎంపీడీవో నాయి ని శ్రీనాథ్‌ను బుధవారం మండల ప్రజా పరిషత్ కా ర్యాలయంలో ఆయన ఘనంగా సన్మానించి మాట్లా డారు. ఎంపీడీవో-నాయిని శ్రీనాథ్‌రెడ్డి, తహసీల్దా ర్-వి.నాగార్జునరెడ్డి, ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి విధులు సక్ర మంగా నిర్వహిస్తున్నారన్నారు. ఎంపీడీవో శ్రీనాథ్ పింఛ న్లు, రుణాలు, ఐఎస్‌ఎల్, నాగార్జునరెడ్డి రేషన్ కార్డులు, కౌలు రైతుల గుర్తింపు కార్డులు, భూ-పట్టాలు తదితర వాటిని సక్రమంగా అందజేస్తు న్నారన్నారు. అదే విధంగా ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి వచ్చి న తరువాత పేకాట-జూదం-కోడి పందాలు-గొడవలు తగ్గాయన్నారు. మిగిలిన శాఖల అధికారులు కూడా విధులు సక్రమంగా నిర్వహించి గ్రామాలభివృద్ధికి తో డ్పడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నౌకట్ల రామా రావు, జడ్పీటీసీ లలితాదేవి, ఎంపీటీసీ బొల్లా వెంక ట్రావు, మరియమ్మ, పంచాయతీ బోర్డు సభ్యుడు అడ పా అబ్బులు, ఈవోపీఆర్డీ నరసింహరాజు, ఉప తహ సీల్దార్ సునీల్‌కుమార్, ఆర్‌ఐ నాగేశ్వర్రావు, పొన మండ నరసింహరావు, అజ్మల్, పెద్దిరాజు ఉన్నారు.

ప్రజల మద్దతు టీడీపీకే: ఎమ్మెల్యే శివ


నంద్యాలలో మంత్రి సోమిరెడ్డితో ఎమ్మెల్యే శివరామరాజు

ఆకివీడురూరల్ : నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజల మద్దతు టీడీపీకే ఉందని ఎమ్మెల్యే శివరామ రాజు ఒక ప్రకటనలో తెలి పారు. నంద్యాలలో జరుగు తున్న ఉప ఎన్నికల్లో టీడీపీ పార్టీ తరపున ఆయన ప్రచారం నిర్వహించడానికి వెళ్ళారు. వ్యవసాయశాఖామంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డితో సమావేశమై పార్టీకి ప్రచారం నిమి త్తం చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నంద్యాలలో అనేక అభివృద్ధి పనులు చేశారని గుర్తుచేశారు. భూమా నాగిరెడ్డి కుటుం బం ప్రజలతో సన్నిహితంగా ఉండేదని, ప్రజల్లో వారికి ఆదరణ కనిపిస్తోందన్నారు. ఇక్కడి ప్రజలు టీడీపీకే పట్టం కట్టబోతున్నారని తెలిపారు. పార్టీకి తనవంతు సాయం చేయడానికే నంద్యాల వెళ్ళినట్లు ఆయన తెలిపారు. పార్టీ మైనారిటీ సెల్ నాయకులు ఎండి జాకీర్, ఎండీ సిరాజుద్దీన్, ఎండీ ఆరిఫ్, ఉండి ఏఎంసీ వైస్ చైర్మన్ జుత్తిగ నాగరాజు, బుద్దియరాజు తదితరులు ఉన్నారు.

స్వయం ఉపాధి రుణాలకు లబ్ధిదారుల ఎంపికలు


అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

ఆకివీడు: స్వయం ఉపాధి సోపానంలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో నాయిని శ్రీనాథ్, సిండికేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ వి.మోహ నరావు మాట్లాడుతూ ఈ బ్యాంకుకు 33 మంది దర ఖాస్తు చేసుకోగా బుధవారం 20 మంది అభ్యర్థులు హాజరయ్యారని, వారిలో 11 మంది ఎంపికయ్యార న్నారు. షెడ్యూల్ ప్రకారం ఇంటర్వ్యూలు జరుగు తాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నౌకట్ల రామారావు, జడ్పీటీసీ లలితాదేవి, ఈవోపీఆర్డీ నరసిం హరాజు, ఎంపీటీసీ బొల్లా వెంకట్రావు, మరియమ్మ, మద్దా నరేష్ తదితరులు ఉన్నారు.

వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడిగా చిట్టిబాబు


చిట్టిబాబు

ఉండి: ఉండి మండల వీఆర్‌ఏల సం ఘం అధ్యక్షుడుగా చిట్టిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూ తన కార్యవర్గం ఎంపిక జరిగింది. సంఘం గౌరవ అధ్యక్షుడిగా పిల్లి సుబ్బారావు, అధ్యక్షుడిగా గుర్రం చిట్టిబాబు, సహ అధ్య క్షుడిగా పున్నం రాంపండు, కార్యదర్శిగా వెంకటసత్యనారాయణ, ట్రెజరర్‌గా పత్తి వేణుగోపాలరావు, మహిళా రిప్రజెంటేటివ్‌గా వెలిగట్ల కుమారిలను ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా పలు వురు వీరిని అభినందించారు.

హైస్కూల్లో గ్రంథాలయం ఏర్పాటు

ఉండి: ఉండి మండలం ఎన్‌ఆర్‌పీ అగ్రహారంలోని జడ్పీ హైస్కూల్లో స్ఫూర్తి ఆర్గనైజేషన్‌వారు విద్యార్థుల కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. జడ్పీటీసీ సభ్యురాలు కరిమెరక వెంకట సత్యతులసి, సర్పంచ్ మేడిద ప్రియదర్శిని చేతుల మీదుగా బుధవారం దీనిని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ హెచ్‌ఎం ముక్కు వెంకట సత్యనారాయణ అధ్యక్షత వహించారు. అనంతరం జడ్పీటీసీ తులసి, సర్పంచ్ ప్రియదర్శిని మాట్లాడుతూ దాతల సహకారంతో గ్రంథాలయాన్నిమరింత అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు.

పాఠశాలల అభివృద్ధికి ఎమ్మెల్యే శివరామరాజు ప్రత్యేక నిధులు అందించి అభివృద్ధి చేస్తున్నారని, అలాగే తమవంతు పూర్తిసహకారం అందిస్తామన్నా రు. స్ఫూర్తి ఆరనైజేషన్‌కు చెందిన గోకల గోపి శ్రీనివా స్‌ను తదితరులను అభినందించారు.

రేపు సామూహిక కుంకుమ పూజలు


శ్రీపెద్దింట్లమ్మవారు

ఆకివీడు రూరల్ : కొల్లేరులోని శ్రీపెద్దింటి అమ్మవారి ఆలయంలో శ్రావణశుక్రవారం సందర్భంగా సా మూహిక కుంకుమ పూజలు నిర్వహి స్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. ఉద యం 6 గంటల నుంచి కుంకుమ పూజ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కుంకుమ పూజకు సంబంధించిన సామగ్రి మొత్తం దేవస్థానం అందజే స్తుందని తెలిపారు. 6 గంటల లోపు వచ్చి పూజలో పాల్గొనాలని ఆయన కోరారు.

కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలి


ఆకివీడులో చెవులో పువ్వులు పెట్టుకుని నిరసనలు తెలుపుతున్న కాపు నాయకులు

ఆకివీడు: కాపు కులస్తు కల్పిస్తానన్న బీసీ రిజర్వే షన్ వెంటనే అమలు చేయాలని రాధా-రంగ మిత్ర మండలి నిర్వాహకుడు నిమ్మల నాగు అన్నారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పాదయాత్ర జరగకుండా పో లీసులతో భంగం కలిగిస్తున్నందుకు నిరసనగా బుధ వారం స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలోని గాంధీజీ విగ్రహం దగ్గర చెవులో పువ్వులు పెట్టుకుని నల్లజెం డాలతో నిరసనలు తెలిపారు. నాగు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేర్చే వరకు ఇదే విధంగా రోజూ నిరసనలు తెలయజేస్తా మన్నారు. కార్యక్రమంలో మోటుపల్లి రాజు, బండారు వెంకట రత్నంనాయుడు తదితరులు ఉన్నారు.

18,19 తేదీల్లో సామూహిక ఎలుకల నిర్మూలన

ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో ఈనెల 18,19తేదీల్లో సామూహిక ఎలుకల నిర్మూనకు రైతులు సహకరించాలని మండల వ్యవసాయఅధికారి ఆర్ఎస్ ప్రసాద్ కోరారు. 18వ తేదీన ఆయా పొలాలతో పాటు ఖాళీ భూముల్లో ఎలుకల కన్నాలను మూసివేయాలన్నారు. 19న తెరిచి ఉన్న ఎలుక కన్నాలను గుర్తించి ప్రభుత్వం సరఫరా చేసే బ్రోమోడయోలిన్ మందును కలిపి కన్నాల్లో వేసి మూసివేయాలని ఆయన రైతులకు సూచించారు. మండలంలో రైతులకు 90కిలోల బ్రోమోడయోలిన్ మందును ఆయా గ్రామపంచాయతీల వద్ద పంపిణీ చేయనున్నట్లు ఆయన వివరించారు. ప్రతీ రైతు సామూహిక ఎలుకల నిర్మూలనకు కృషి చేయాలని కోరారు.

ఉద్యోగి స్వరం



బయోమెట్రిక్‌తో జీతాలు ముడిపెట్టడం సరికాదు

మోహన్, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

‘ప్రభుత్వం బయోమెట్రిక్ హాజరుతో జీతాలు ముడిపెట్టే విధానాన్ని తొలగించాలి. ప్రభుత్వం కంట్రిబ్యూటరీ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి. పది నెలల పీఆర్సీ బకాయిలు చెల్లించాలి. ప్రమోషన్లు స్కూలు అసిస్టెంట్లకు, హెచ్ఎంలకు ప్రకటించాలి. ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్‌లను కోరుకున్న చోటకు బదిలీ చేయాలి. ప్రస్తుతం ఉన్న ఎంఈఓలు, ఎఫ్ఏసిలను కాకుండా రెగ్యులర్ ఎంఈవోలను నియమించాలి.’

● భీమడోలు

నరకానికి ‘దారి’

మోకాలి లోతు గోతులు.. వాహనదారుల ఫీట్లు.. ప్రయాణికుల పాట్లు

గణపవరం - క్రొవ్విడి రహదారి దుస్థితి



పుంతలో ముసలమ్మ దేవాలయం వద్ద ఏర్పడిన గోతులు

నిడమర్రు: రెండు నియోజకవర్గాలు, ఆరు గ్రామాలకు చెందిన ప్రధాన రహదారి నరకానికి రహదారిగా తయారైంది. ఆరోడ్డు పేరు ఎత్తినా, ఊర్లు పేరు చెప్పినా బంధువులు కూడా ఇళ్ళకు రావడం మానేశారని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సుమారు 10వేల మంది జనాభాకు ఆధారప్రాయమైన గణపవరం - క్రొవ్విడి రహదారి రోడ్డు నిర్మించి ఐదు సంవత్సరాలు పూర్తి అవుతున్నా పాడై మూడు సంవత్సరాలు అయినా పాలకులు కన్నెత్తి కూడా చూడటం లేదు.

పాఠశాల పిల్లలకు నిత్యం నరకయాతన

క్రొవ్విడి, బావాయిపాలెం, చానమిల్లి, సిద్ధాపురం, పెద్దకాపవరం గ్రామాలకు చెందిన విద్యార్థులు ప్రతీనిత్యం సుమారు 20 స్కూల్ బస్సుల్లో గణపవరం, తాడేపల్లిగూడెం, భీమవరం ప్రాంతాలకు వెళ్ళి చదువుతున్నారు. ఉదయం పాఠశాలలకు స్కూల్‌బస్సుల్లో వెళ్ళిన విద్యార్థులు సాయంత్రం ఎలా ఇంటికి చేరుతారో అని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. స్కూల్‌బ్యాగ్‌లు మోసుకుంటూ స్కూల్‌బస్సుల్లో ప్రయాణించడం వల్ల పిల్లలకు మెడనొప్పి, నడుం నొప్పులు వస్తున్నాయని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

వ్యవసాయం,ఆక్వారంగంపై ప్రభావం

సుమారు 5కిలోమీటర్ల ఉన్న ఈ రహదారిపై ఆధారపడి ఆక్వారైతులు, వ్యవసాయ రైతులు తమకు కావలసిన వస్తువులను, ఎరువులను, చేపల మేతలను తెచ్చుకుంటున్నారు. ఈ రోడ్డు గోతుల మయం కావడం ఆక్వాకు సరుకులు రవాణా చేసే లారీలు కూడా ఆరోడ్డుకు రాలేమంటూ అధిక మొత్తంలో వసూలు చేస్తు న్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. తమ ఆక్వా, వ్యవసాయ పంటలను ఈ రోడ్డుపైనే ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయాల్సి వస్తోందని రోడ్డు సరిగా లేకపోవడం వల్ల తమ ఉత్పత్తులు గమ్యానికిచేరుతాయో లేదో అని ఆందోళన చెందుతున్నారు.

రాత్రి సమయంలో నరకం

వర్షాకాలంలో ఈ రహదారి పూర్తిగా గోతులమయం కావడం వల్ల రాత్రి సమయంలో పట్టణానికి వెళ్ళి, గ్రామాలకు చేరుకునే యువకులకు రాత్రి ప్రయాణం దుర్భరంగా మారుతున్నది. ఏది గొయ్యో, ఏది రోడ్డు తెలియని పరిస్థితి నెలకొంది. తమ మోటార్‌సైకిళ్ళు, వాహనాలు, కార్లు పూర్తిగా దెబ్బతింటున్నాయన్నారు.

వైసీపీ నాయకుల ఆందోళన

గణపవరం - క్రొవ్విడి రహదారికి మోక్షం కలిగించాలని ప్రతిపక్ష పార్టీనాయకులు పుప్పాలవాసుబాబు గతంలో పాదయాత్ర చేసి సమస్యను వెలుగులోకి తెచ్చారు. అయినప్పటికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో స్పందించకపోవడంతో సమస్య పరిష్కారం కావడం లేదు. ఈ నేపధ్యంలో క్రొవ్విడి రహదారికి తాత్కాలిక మరమ్మతుల కోసం రూ.10లక్షలు మంజూరు చేసింది. వర్షాలు తగ్గిన తర్వాత పనులు ప్రారంభించేలా చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

రెండేళ్లుగా సమస్య ఉన్నది
యర్రంశెట్టి వెంకటేశ్వరరావు - చానమిల్లి



రెండు సంవత్సరాలుగా ఈ రహదారిలో ప్రయాణించడం వల్ల వెన్నుపూస వ్యాధులు మా గ్రామస్థులకు వచ్చాయి. గోతులమయమైన రోడ్డును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలని కోరుతున్నాం.

పూర్తిస్థాయి నిర్మాణానికి ప్రతిపాదనలు
కె.ప్రసాద్‌రాజు - ఆర్‌అండ్‌బీ జేఈ గణపవరం



గణపవరం - క్రొవ్విడి రహదారికి తాత్కాలిక మరమ్మతుల కోసం ఇప్పటికే రూ.10లక్షలు మంజూరు చేశాం. గుత్తేదారుడు పనులు ప్రారంభించాలని ఒత్తిడి చేస్తున్నాం. ఈనెలాఖారులోగా పనులు ప్రారంభమవుతాయి. పూర్తిస్థాయి రోడ్డునిర్మాణానికి ప్రతిపాదనలు పంపాము.

శివాలయం భూముల వేలం రెట్టింపు

ఉంగుటూరు:ఉంగుటూరు మండలం కైకరంలోని ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ భూములు ఆరు ఎకరాల నాలుగు సెంట్లను ఆరు సంవత్సరాల కౌలుకుగాను బుధవారం వేలం వేశారు. గతంలో ఏడాదికి రూ.50,400 ఉండగా ఈ ఏడాది నుంచి ఏడాదికి రూ.లక్ష చొప్పున గత పాటదారుడే దక్కించుకున్నాడు. అయితే ఈ భూమికి వ్యవసాయ బోరు లేనందున కౌలుదారే బోరు వేసుకుని విద్యుత్‌కనక్షన్‌ను సొంత ఖర్చులతో వేసుకుని ఆరుసంవత్సరాల అనంతరం దేవస్థానానికి ఉచితంగా అందజేసే నిమిత్తం వేలం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శంకరరావు, ఇన్‌స్పెక్టర్ కె.అనురాధ, ట్రస్టీసభ్యులు శివ, పెనుమాక వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ చింతల శ్రీనివాస్, గ్రామ టీడీపీ అధ్యక్షులు దాపర్తి ప్రభాకరరావు, కొత్తపల్లి అప్పలనాయుడు పాల్గొన్నారు.

గల్ఫ్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి: సీఐ



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ ఎన్.దుర్గాప్రసాద్

గణపవరం: సమాజంలో శాంతి భద్రతలు, దోపిడి, దొంగతనాలు, గల్ఫ్ మోసాల నుంచి రక్షించుకునేందుకు ప్రతీఒక్కరూ జాగృతతో మెలగాలని గణపవరం సీఐ ఎన్.దుర్గాప్రసాద్ ఉద్బోధించారు. బుధవారం సరిపల్లె పంచాయతీకార్యాలయ ఆవరణలో జరిగిన విలేజ్‌విజిట్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై డి.హరికృష్ణ అధ్యక్షత వహించారు. గ్రామాల్లోని మహిళల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని గల్ఫ్‌మోసగాళ్ళు, మరికొంత మంది ఆఫ్రికాదేశాలకు ఉద్యోగం కోసమని నమ్మించి దోచుకుంటున్నారని సీఐ దుర్గాప్రసాద్ హెచ్చరించారు. ఉద్యోగం కోసమని చెప్పి తాత్కాలిక వీసా (విజిట్) పై పంపి అక్కడ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అక్కడ ఇంటి యజమానులు, ఏజెంట్ల దయాదక్షణ్యాలపై ఆధారపడి వీరు బ్రతకాల్సి వస్తోందన్నారు. ఆ నరకం అనుభవించలేక చాలామంది ఆత్మహత్యలకు పాల్పడున్నారు. పురుషులను ఒంటెలు, గొర్రెలు, ఫామ్‌హౌస్‌ల వద్ద కాపలాదారులుగా ఉంచుతున్నారన్నారు. మహిళలను శారీరక శ్రమతో పాటు లైంగికంగా వేధిస్తుంటారని అన్నారు. అందు వల్ల మహిళలు గల్ఫ్ మోజు తగ్గించి ఇక్కడ ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియెగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. దొంగతనాలు,దోపిడిలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరంగా ఏదైనా జరిగితే 100కు ఫోన్‌చేసి సలహా తీసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గేదెల పాండురంగారావు, టీడీపీ మండల అధికార ప్రతినిధి కూనసాని నాగేశ్వరరావు, జి.వాసు, గ్రామకార్యదర్శి డివివి శ్రీనివాస్, వీఆర్వో కె.ఫణి, పోలీసులు పాల్గొన్నారు.

22 నుంచి సోపానం ఇంటర్వ్యూలు

భీమడోలు : అర్హులైన ప్రతీ లబ్ధిదారునికి బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ సూచించారు. భీమడోలు పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో ప్రత్యేక అధికారి పాల్గొని ఈనెల 22 నుంచి 29వ తేదీ వరకు జరిగే కాపు, బీసీ, ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22వ తేదీన పోలసానిపల్లి, సూరప్పగూడెం, 23న ఆగడాలలలంక, చెట్టున్నపాడు, కోడూరుపాడు, 24న పూళ్ళ, దుద్దేపూడి, కురెళ్ళగూడెం, అంబరుపేట ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో 28, 29 తేదీల్లో భీమడోలు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకున్నవారు కుల ధ్రువీకరణ పత్రాలు, రవాణ, వాహనాల కొనుగోలుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు డ్రైవింగ్ లైసెన్స్‌ను తీసుకురావాలని ఎంపీడీవో విజయలక్ష్మి సూచించారు. ఇంటర్వ్యూలు బయోమెట్రిక్ విధానంలో కొనసాగుతాయని చెప్పారు.

పేదల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

గణపవరం: ప్రభుత్వం రాష్ట్రంలోని పేద,దళిత వర్గాల ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తూ స్వప్రయోజనాలకే పాల్పడుతుందని సీపీఎం డివిజన్ కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. గణపవరం బిటి రణదీవే భవన్‌లో బుధవారం ఆంజనేయులు మాట్లాడుతూ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వర్గాలకు ఇల్లు నిర్మించుకునేందుకు సెంటు భూమి కూడా ప్రభుత్వం మంజూరు చేయడం లేదన్నారు. మండలంలోని ఇళ్ళ స్థలాలు, తాగునీటి సమస్యను పరిష్కరించడంలో ఘోరవిఫలం అవుతుందన్నారు. గణపవరం, నిడమర్రు మండలాల్లో రోడ్లు,తాగునీరు, ఇళ్ళ స్థలాల సమస్యను ప్రజలను పట్టిపీడిస్తున్నాయన్నారు. పైసా ఖర్చులేకుండా పంపిణీకి సిద్ధంగా ఉన్న ఇళ్ళ స్థలాలను పంపిణీచేయడానికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. పింఛన్‌లు, రేషన్‌కార్డుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పి.నరసింహామూర్తి, కవల వెంకటేశ్వరరావు, ఎస్.చంద్రయ్య, దారాబత్తుల ప్రభాకరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

మూడేళ్ళ అభివృద్ధిని ప్రజలకు వివరిద్దాం

టీడీపీ మండలాధ్యక్షుడు రవిశంకర్

ఉంగుటూరు: తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాల్లో ప్రజలకు చేసిన అభివృద్ధిని వివరించాలని ఉంగుటూరు మండల టీడీపీ అధ్యక్షుడు కడియాల రవిశంకర్ కోరారు. బుధవారం కైకరంలో మండల టీడీపీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మండలంలో 900ఇళ్ళు మంజూరుచేయాలని, ఎన్‌టిఆర్ సృజల స్రవంతి పథకంలో విద్యుత్‌బిల్లుల్లో 60శాతం ప్రభుత్వమే భరించాలని కోరారు. ప్రతీ అభివృద్ధి కార్యక్రమాన్ని సెప్టెంబర్ 1 నుంచి జరిగే ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ప్రజలకు వివరించాలన్నారు. ఈసమావేశంలో మండలపరిషత్ ఉపాధ్యక్షులు మారిశెట్టి లోకనాధశివప్రసాద్, తెలుగుయువత మండలాధ్యక్షులు పసుపులేటి నరసింహారావు, బీసీసెల్ మండలాధ్యక్షులు వంగపండు సత్యనారాయణ, తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు ఆకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం తిమ్మాయిపాలెం గ్రామానికి చెందిన కల్లిబోయిన సుబ్బారావు (60) చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందినట్లు చేబ్రోలు ఎస్ఐ తాడి నాగ వెంకట్రాజు తెలిపారు. ఈనెల 14న తిమ్మాయిపాలెంలోని పొలం పనికి వెళ్ళిన సుబ్బారావు అక్కడే అపస్మారక స్థితిలో ఉండడంతో అతడిని తొలుత గూడెం ఏరియా ఆసుపత్రికి అనంతరం ఏలూరు.. ఆ తర్వాత మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాలుడి ఆచూకీ లభ్యం

భీమడోలు : ఈనెల 8వ తేదీన పూళ్ళ గ్రామంలో తప్పిపోయిన అంగడాల వాసు(14) ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్ళడంలేదని మందలించడంతో ఈనెల 8వ తేదీన పూళ్ళ రైల్వేస్టేషన్‌లో రైలు ఎక్కి తిరుపతి వెళ్ళాడు. ఆందోళనకు గురైన తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు బాలుడు తిరుపతిలో ఉన్నాడని గుర్తించి బాలుడిని తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

సినిమా గైడ్

గణపవరం :	
మహాలక్ష్మి	జయ జానకి నాయక
కుమారి	లై
భీమడోలు :	
శ్రీనివాస	నక్షత్రం